PUBLISHED FROM ONGOLE, GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 326, పేజీలు : 12 వెల : 6.50



## ప్రముఖ నటుడు చలపతి రావు కన్నుమూత

### టాలీవుడ్‌లో మరో విషాదం

### నివాళులర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు

### బుధవారం అంత్యక్రియలు

**హైదరబాద్,డిసెంబరు 25,ప్రభాతవార్త:** సినిమా ఇండస్ట్రీలో మరో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు తమ్మారెడ్డి చలపతిరావు (78) కన్నుమూశారు. ఆదివారంతెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. రెండు ≫2

## బిఎఫ్-7 తీవ్రత భారత్‌లో తక్కువే!

**హైదరాబాద్, డిసెంబరు 25:** చైనాతోపాటు ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ బిఎఫ్ 7 వేరియంట్ తీవ్రత భారత్‌లో ఉండకపోవచ్చని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులార్ బయోలజీ (సిసిఎంబి) డైరెక్టర్ వినయ్ కె నందికూరి తెలిపారు. భారత్‌లో ఇప్పటికే 'సామూహిక రోగ నిరోధకత (హెర్డ్ ≫2

## అమృత్ కాల్ మొదలైంది..

### 2022 ఎంతో అద్భుతం

### ప్రపంచంలో ఐదవ ఆర్థిక వ్యవస్థగా భారత్

### కరోనా జాగ్రత్తలు పాటించండి..

### 'మన్‌కి బాత్'లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** చైనా, జపాన్, దక్షిణకొరియా, థాయ్‌లాండ్, అమెరికాసహా పలు దేశాల్లో కరోనా వైరస్ కేసులు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ సూచించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకలను జరుపుకునేందుకు వెళ్తున్నవారు కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. మాస్కులు, ధరించడం, చేతులు కడుక్కోవడం, భౌతిక దూరంలాంటి ప్రొటోకాల్స్ పాటించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఈ ఏడాది చివరి మన్‌కీ బాత్‌లో ప్రధాని దేశ ప్రజలనుద్దేశిస్తూ ప్రసంగించారు.

దేశ ప్రజలకు 220 కోట్లకుపైగా వ్యాక్సినేషన్ డోసులు పంపిణీ చేయడం ద్వారా ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సాధించామని ప్రధాని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఐదోస్థానానికి చేరామని ప్రధాని తెలిపారు. ఎగుమతుల విషయంలోనూ 400 బిలియన్ డాలర్ల మేజిక్ ఫిగర్‌ను సాధించామన్నారు. 2022 ఎంతో అద్భుతమైన సంవత్సరమని, 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సావాలతో అమృత్‌కాల్ మొదలైందని, దేశం శీఘ్రగతిన పురోగమిస్తున్నదని, ప్రపంచం ≫2

# వైద్యవిద్యలో సంస్కరణలు

### ● ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజి ● రూ. 2050 కోట్లతో కొత్త వైద్య కళాశాలల నిర్మాణం ● విలేజి క్లినిక్‌లలో 24x 7 ప్రధాన వైద్య సర్వీసులు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్యవిద్యారంగంలో ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. దాదాపు ప్రతి జిల్లాకు (పార్లమెంటరీ నియోజకవర్గం) ఒక్కటి చొప్పున వైద్య కళాశాలలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టింది. ఆధునిక వైద్య ఆరోగ్య సేవలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకునివచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నూతన వైద్యకళాశాలు,నర్సింగ్ కళాశాల నిర్మాణానికి సంబంధించి సిఎం జగన్ అధికారులకు కీలక మార్గదర్శనం చేస్తున్నారు.స్థల సేకరణతో పాటు ఇతర సాంకేతిక అంశాలను పూర్తి చేసుకుని నిర్మాణ దశకు చేరుకున్న మెడికల్ కాలేజీలను వచ్చే వైద్యవిద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఈ క్రమంలో వైద్య విద్యా బోధనాస్పత్రులను రాష్ట్రం మొత్తమ్మీద ఇప్పుడున్న మెడికల్ కాలేజీలతో కలిపి 27వరకు నిర్మిస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో నూతన వైద్యకళాశాలల నిర్మాణానికి రూ.2050 కోట్లుకు పరిపాలనా అనుమతులను ప్రభుత్వం ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ మెడికల్‌ఎడ్యుకేషన్, రీసెర్చ్ కార్పోరేషన్ (ఏపీఎంఈఆర్‌సీ) ఏర్పాటుపై ఆర్డినెన్స్ జారీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తదనుగుణ కార్యచరణను చేపట్టింది. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు, నర్సింగ్ కాలేజీలను బలోపేతం చేసే చర్యలను ఈ కార్పోరేషన్ చేపడుతుంది. కొత్తవైద్యకళాశాలు, ఆస్పత్రులు, నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని ఈ కార్పోరేషన్ చేపడుతుంది. ఈ తాజా కార్యచరణపై నిత్య పర్యవేక్షణ చర్యల్లో భాగంగా సిఎం జగన్ ఆదివారం అధికారులను సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా మెడికల్ కళాశాలలు, ఆస్పత్రుల ఆధునీకరణ పనుల్లో వేగం పెరగాలన్నారు. మనం నిర్దేశించుకున్న కాలవ్యవధిలో అవి పూర్తి కావాల్సి వుందన్నారు.రూ.16000కోట్ల వ్యయం చేసి, "నాడు,నేడు" కార్యక్రమం ద్వారా ≫2

# నేటి నుంచి టీచర్ల ఆందోళన

### వేతనాలు, పెన్షన్లలో జాప్యంపై ఆవేదన

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనాలు,పెన్షన్లు చెల్లింపులో జాప్యం. సిపిఎ రద్దు హామీ అమలులో విఫలం అంశాలతో పాటు పలు ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఉపాధ్యాయులు ఎపిలో ఈ నెల 26 నుంచి శాంతియుత ఆందోళన చేపట్టానున్నారు.గతంలో ఎన్నడు లేని రీతిలో ఉద్యోగులకు వేతనాలు, పెన్షనులు ఇవ్వడంలో ఆర్థిక కారణాలు చూపి జాప్యం చేయడాన్ని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ (ఏపీటీఎఫ్) తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడిని పెంచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే ఏపీటీఎఫ్ నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చింది.

ఈ ఆందోళనను శాంతియుతంగా జరపాలని, ఆయా జిల్లా కలెక్టర్లుకు వినతి పత్రాలు ఇవ్వాలని వెల్లడించింది.ఈ ఆందోళన దశలవారిగా ఏపీటీఎఫ్ కొనసాగిస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలకు ముగింపు చెప్పాలని ఏపీటీఎఫ్ విజ్ఞప్తి చేస్తుంది.ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు కనీసంగా ప్రతి నెల వేతనాలు, పెన్షన్‌లు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతన్నారు. తాము శాంతియుతంగా ఆందోళన చేసే ఆలోచనలో ముందుకు అడుగులు వేస్తున్న తమపై పోలీసులు బెదిరింపు వైఖరిని అవలంభిస్తున్నారని ఎపీటీఎఫ్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన చేస్తామన్నారు.

# అమెరికాను కుదిపేస్తున్న మంచు తుఫాను

### 60శాతం మంది ప్రజలు అతలాకుతలం

**వాషింగ్టన్, డిసెంబరు 25:** అమెరికాను కుదిపేస్తున్న మంచుతుపాను సుమారు 60శాతం జనాభాకు తీరనికష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకూ సుమారు 18 మంది చనిపోయారు. విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. వేలాదిమంది ఇళ్లకు, వ్యాపారసంస్థలు కూడా విద్యుత్‌లేక తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు. కెనడాకు సమీపంలోని గ్రేట్‌లేక్స్ నుంచి రియోగ్రాండీ వరకూ మెక్సికో సరిహద్దు వెంబడి మరింత ఉధృతంగా ఉంది. అమెరికాలోని సుమారు 60శాతం జనాభా ఈ మంచుతుఫాను హెచ్చరికలతో సతమతం అవుతున్నారు. ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టస్థాయికి పడిపోయాయి. సుమారు 2360 దేశీయ అంతర్జాతీయ విమాన సర్వీసులు ఒక్కరోజే రద్దుచేసారు. మంచుతుపానుకు అక్కడి వాతావరణ శాస్త్రవేత్తలు బాంబ్‌సైక్లోన్‌గా పేరుపెట్టారు. వెనువెంటనే తీవ్రస్థాయి తుపానుగామారుతుందని, పెద్దపెద్ద సరస్సులువెంబడి ఏర్పడుతుందని, రానురాను విపరీతమైన మంచుతోకూడిన గాలులు వీస్తాయని హెచ్చరించింది. 29 గంటలపాటు అమెరికాలోఈ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. దీనితో కార్లను స్టార్ట్‌చేసి ఫోన్లను ఛార్జింగ్ చేసుకుంటున్నట్లు నివాసితులు పేర్కొంటున్నారు. నార్త్ కరోలినాలో 1.60 లక్షలమంది కష్టమర్లు విద్యుత్ లేకుండానే గడిపారు. ఇదేపరిస్థితి కొనసాగితే ఇక దైనందిన జీవితం కూడా కష్టమేనని పేర్కొంటున్నారు.





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on Select models/ variants. ^Gold coin offer is valid on selected variants of Alto 800, S-Presso, WagonR, Celerio and Alto K10 value of coin may vary depending on variant. Gold coin offer is valid on booking and Invoicing done before 31st December 2022. *Up to 100% funding is provided by select financiers only. *^#Terms & Conditions apply. Creative visualization. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Price applicable on the date of invoice shall be applicable. Above offers are valid till 31st December 2022.



వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

## శాంతి, ప్రేమల అంతరార్థం
# తెలిపిన మహనీయుడు
### క్రీస్తును ప్రస్తుతించిన గవర్నర్ హరిచందన్

విజయవాడ.డిసెంబరు25,(ప్రభాతవార్తప్రతినిధి: శాంతి, సమాధానం,ప్రేమ, కరుణల్లోని అంతర్యాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీస్తు అని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదరులకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాజభవన్‌నుంచి క్రిస్మస్ పర్వదిన సందర్భంగా ప్రత్యేకంగా వేడుకలను చేసారు.క్రిస్మస్ ఉత్సవాల్లో భాగంగా భారీ కేక్‌ను కోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి,కరుణ,సహనం, ప్రేమలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఏసు క్రీస్తు ప్రభువన్నారు.విశ్వమానవళికి ఆయన మంచి శాంతి సందేశం అందించారన్నారు. ప్రజలందరు సంఘటితంగా ఉండాలని ఆకాంక్షించారు.క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయమన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ యేసు బోధనలు ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూరితమైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికి ప్రేరణనిస్తుందన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రపంచంలో శాంతి, సామరస్యం కోసం ప్రార్థిస్తున్నాన్నట్లు తెలిపారు. కరోనా ముప్పు ఇప్పటికి పొంచి వుందన్నారు. సాంఘీక దూరాన్ని పాటించడం, మాస్కు ధరించి పండుగ జరుపుకోవాలని సూచించారు."అందరికి హ్యాపీ మెరి క్రిస్మస్ శుభాకాంక్షలు" గవర్నర్ గౌరవ బిశ్వభూషణ్ హరిచందన్ సందేశంలో వివరిగా పేర్కొన్నారు.జానీవేన్స్ క్రీస్మస్ గీతాన్ని ఆలపించగా బిషప్ రాజారావు సువర్తమానం తెలిపారు.

## అమృత్ కాల్ మొదలైంది..

≫లోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి రోజున ప్రజలతో మాట్లాడటం తనకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. వచ్చే ఏడాది జి 20 సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడంతోపాటు,యోగా, ఆయుర్వేదం, తదితర అంశాలను ప్రధాని ప్రస్తావించారు. వచ్చే ఏడాది జి 20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇవ్వడాన్ని ఎంతో గొప్పగా భావిస్తున్నా మన్నారు. సత్యానికి సాక్ష్యం అక్కరలేదన్న నానుడిని ప్రస్తావిస్తూ..ప్రత్యక్షంగా చూసినదానికి ఎలాంటి ఆధారం అవసరంలేదన్నారు. కానీ, ఆధునిక వైద్యశాస్త్రంలో మాత్రం ఆధారాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముంబయిలోని టాటా మెమోరియల్ కేంద్రాన్ని ప్రధాని ప్రశంసించారు. ఆ పరిశోధనా కేంద్రం చేసిన అధ్యయనంలో రొమ్ము క్యాన్సర్ నివారణలో యోగా మంచి ఫలితం ఇచ్చిందని..అయితే, దానికి శాస్త్రీయ ఆధారం లేదని ప్రధాని అన్నారు. ఇటీవల గోవాలో నిర్వహించిన ఆయుర్వేద కాంగ్రెస్‌లో తాను ఎవిడెన్స్ బేస్డ్ రీసెర్చ్ గురించి ప్రస్తావించానని ప్రధాని గుర్తు చేశారు.

# వైద్యవిద్యలో సంస్కరణలు

≫ఆస్పత్రుల రూపురేఖల్లో మార్పులు తీసుకుని వస్తామని ప్రకటించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలనుంచి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులు జీజీహెచ్‌లను ఆధునీకరిస్తామని తెలిపారు. ఇదే సందర్భంలో ఇప్పటికే అందుబాటులో వున్న ప్రభుత్వ వైద్యకళాశాలల రూపురేఖల్లో మార్పులతో పాటు, ఆధునిక వసతులు అందుబాటులోకి తీసుకుని వస్తామని వెల్లడించారు. నర్సింగ్ కళాశాలలను అభివృద్ధి పరుస్తామన్నారు. వైద్యవిద్యను మరింత నాణ్యతగా అందించేందుకు వీలుగా రాష్ట్రంలో మూడు వైద్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలిపారు.మూడు వైద్య విశ్వవిద్యాలయాలు ఉండటం వలన ఆయా ప్రాంతాల్లో వైద్యకళాశాల మానిటరింగ్‌తో పాటు,పలు ఆరోగ్య, వైద్యపరమైన ప్రయోజనాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేసారు.ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్టాండర్డ్స్‌తో 500 రకాలకుపై మందులు అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు వైద్యవిద్య,సేవల అందించేందుకు వీలుగా పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక వైద్యకళాశాలను,అనుసంధానంగా బోధనాస్పత్రిని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికే ప్రకటించారు. 24గంటలు అందుబాటులో ఉండేవిధంగా విలేజీ క్లినిక్‌లు నిర్మిస్తున్నామని,ఇందుకు రూ.4000 కోట్లకుపైగా అవుతుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. గ్రామ స్థాయిలో మందులు అందించేందుకు థర్మల్ బాక్సులతో కూడిన మోటార్ బైకులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఇవి ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోకి అందుబాటులోకి వచ్చాయి. బోదకాలు, పక్షవాతం, ప్రమాదాల కారణంగా వీల్‌చైర్,మంచానికే పరిమితమైన వారికి రూ.5000లు ఆర్థిక సహాయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా అందిస్తున్నారు. కాన్సర్‌కు సంబంధించిన అన్ని రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది.ఈ క్రమంలోనే లెప్రసీ రోగులకు రూ.3000లు నెలకు వారికి అందిస్తోంది,డాక్టర్ టెలిమెడిసిన్ కార్యక్రమాన్ని ప్రారంభించి,14410 టోల్‌ఫ్రీ నెంబరుకు మిస్డ్‌కాల్ ఇస్తే ఫోన్‌లోనే వైద్యసేవలు, ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తున్నాయి. వీటన్నింటితో పాటుగా ఉద్దానంప్రాంతంలో రూ.50కోట్లుతో కిడ్ని వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేక వైద్యశాలను నిర్మించడంతో పాటుగా,ప్రతి జిల్లా ఆస్పత్రి.ఏరియా,కమ్యూనిటీ హెల్త్ సెంటరుల్లో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పలు పర్యాయాలు స్పష్టం చేసారు. వైద్యఆరోగ్య రంగానికి సంబంధించి భారీగా నిధులు కేటాయించి విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఇందులో భాగానే అన్ని ప్రాంతాలకు వైద్యవిద్యతో పాటుగా బోధనాస్పత్రుల ద్వారా వైద్యసేవలకు అందిస్తామని చెప్పారు.ఆయా వైద్యకళాశాల నిర్మాణాన్ని ఈ ఏడాదే ప్రారంభించిన నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలోనే నూతనంగా నిర్మించే మెడికల్ కాలెజీల కోసం ప్రభుత్వం రూ.2050కోట్లుకు సంబంధించి పరిపాలనామోదం తెలిపిం విశాఖ జిల్లా గిరిజన ప్రాంతంలోని పాడేరులో మెడికల్ కాలేజీకి ఏర్పాటుకు రూ.500కోట్లు, కడప జిల్లాలోని పులివెందులలోని మెడికల్ కాలేజీకి రూ.500కోట్లు, గుంటూరు జిల్లా పిడుగురాళ్ళలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ.500కోట్లు, కృష్ణా జిల్లా మచిలీపట్టణంలోని మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ.550కోట్లు కోట్లు కేటాయించారు. పాడేరు, పిడుగురాళ్ల, పులివెందుల వైద్యకళాశాలలకు ఒక్కొక్క దానికి ఎంబీబీఎస్ 100 సీట్లు,మచిలీపట్టణం వైద్యకళాశాలకు 150 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించారు.అమలాపురం,ఏలూరు,పిడుగురాళ్ళ,మదనపల్లి,ఆదోని,పులివెందుల వైద్యకళాశాలలకు స్థలాల కొనుగోలుకు రూ.104.17కోట్లు కేటాయింపుకు పరిపాలనా అనుమతులు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి చొప్పున వైద్యకళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించారు.

ఇందుకు సంబంధించి మం త్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది.ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో వైద్యకళాశాల ఉండటం. బోధనాస్పత్రులు అందు బాటులోకి రావడం వలన ప్రజలకు కీలకమైన వైద్యసేవలు అందుతాయనే అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి జగన్ వ్యక్తం చేసారు.ప్రతి వైద్యకళాశాలకు అనుసంధానంగా బోధానప్పత్రులకు అనుబంధంగా ఆధునీక సాంకేతిక ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఆయన వెల్లడించారు.దీనివలన క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చినప్పుడు ఇచ్చే కీమాథేరపీ,రేడియేషన్ తదితర సదుపాయాలతో పాటు పలు ఆధునీక పరీక్షా విధానాలు అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఆ వైద్యసదుపాయం అందుబాటులో లేక రోగికి ఇబ్బంది అయ్యిందనే పరిస్థితి ఉండకూడదనేదే ప్రభుత్వ ఆలోచనా విధానంగా సిఎం జగన్ స్పష్టం చేసారు.వైద్యకళాశాలలతో పాటు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో అత్యాంత ఆధునీక విధానాలతో బీఎస్సీ నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని సిఎం జగన్ ఇప్పటికే వెల్లడించారు.సీహెచ్‌సీల్లోను,ఏరియా ఆస్పత్రుల్లో డయాలసిస్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తుందన్నారు.



ఆదివారం పులివెందులలో క్రిస్మస్ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేకు కోస్తున్న సిఎం జగన్

## క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న సిఎం జగన్

**పులివెందుల, డిసెంబరు 25, ప్రభాతవార్త :** పులివెందులలోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ ప్రార్థనల్లో రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. చర్చికి విచ్చేసిన సిఎం జగన్‌కు ఉపాధ్యాయులు జీఐసి ఖేల్‌కర్, త్యాగరాజు, తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సీఎం జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనా కూటముల్లో పాల్గొన్నారు. కేకు కత్తిరించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులకు ఆయన కేకు తినిపించారు. క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీలు సమర్పించారు. చిన్నారులను సిఎం జగన్ ఆప్యాయంగా పలకరించారు.

## శాంతి సమాధానం కలిగి ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా శాంతిసమాధానం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు.కిస్మస్ పర్వదినం సందర్భగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలన్నారు. క్రీస్తుబోధనలు ఎప్పటికి మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తాయి అని సిఎం జగన్ పేర్కొన్నారు. ప్రజంతా ఐక్యంగా ఉండటం ఎంతో మంచిదన్నారు.సహోదరులంతా ఐక్యంగా ఉండటం ఎంతో సుందరమన్నారు. రాష్ట్ర ప్రజలందరికి మంచి జరిగేలా ఎల్లప్పుడు దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

## భారత్‌లో తక్కువే!

≫ ఇమ్యూనిటీ) వచ్చేసిందని ఆయన పేర్కొన్నారు. 'మనం ఇప్పటికే అతిపెద్ద డెల్టా వేవ్‌ను చూశాం. వ్యాక్సిన్లు కూడా తీసుకున్నాం. ఆ తర్వాత ఒమిక్రాన్ వచ్చింది. వెంటనే బూస్టర్ డోసులు తీసుకున్నాం. అందువల్ల అక్కడి పరిస్థితి ఇక్కడ తలెత్తకపోవచ్చు అని నందికూరి వివరించారు. అయితే, కొవిడ్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

### వారం - వర్జ్యం

**26-12-2022 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి మూల
తదియ ఉ.09-19; శ్రవణం రా.09-53
వర్జ్యం రా.01-37 ల 03-06
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:25/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 723241
2nd Prize Rs.7000/- 85736
3rd Prize Rs.3500/-
37774 37814 38203 44648 53562
61997 69780 84561 88125 93646
4th Prize Rs.200/-
0555 3467 3924 4128 4210 5110 5633
5674 9144 9746
5th Prize Rs.100/-
1400 1647 1976 3606 3866 5062 7153
7185 7761 8224
6th Prize Rs.50/-
0050 1579 3665 5262 6449 7703 9138
0062 1616 4053 5268 6629 7715 9272
0628 1632 4159 5288 6635 8090 9298
0651 1645 4239 5321 6666 8192 9326
0665 1830 4298 5374 6684 8223 9470
0705 2071 4448 5410 6959 8256 9520
0732 2146 4485 5471 7251 8272 9665
0888 2449 4520 5551 7255 8341 9690
1077 2499 4576 5675 7271 8407 9893
1148 2655 4830 5917 7313 8524 9950
1235 2659 4895 5925 7397 8604
1435 3131 4924 6200 7421 8665
1457 3465 5074 6271 7613 8765
1458 3587 5079 6365 7668 8843
1489 3604 5217 6440 7678 9030

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 292765
2nd Prize Rs.7000/- 85936
3rd Prize Rs.3500/-
09580 15592 17195 31851 45654
63311 68286 69655 70579 78405
4th Prize Rs.200/-
0687 0963 1728 4786 6121 6473 7199
8841 8859 9822
5th Prize Rs.100/-
0400 0502 1058 3876 5184 6116 7251
7306 8690 9988
6th Prize Rs.50/-
0011 0937 2521 4176 6393 7799 9190
0043 1044 2630 4285 6432 7825 9301
0169 1142 2866 4397 6567 8248 9309
0262 1179 2972 4527 6645 8407 9589
0267 1248 3011 4657 6676 8419 9622
0353 1260 3027 4666 6798 8433 9649
0433 1311 3038 4890 6916 8447 9746
0524 1549 3064 5074 6982 8512 9767
0541 1676 3404 5173 7123 8561 9811
0674 1707 3423 5634 7161 8632 9920
0719 1777 3499 5867 7228 8919
0742 2082 3597 5930 7275 8921
0782 2092 3981 6114 7288 9072
0852 2158 4066 6175 7292 9153
0933 2298 4093 6352 7361 9187

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:25/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 837872
2nd Prize Rs.7000/- 15292
3rd Prize Rs.3500/-
01407 20426 28101 36786 43654
53161 57884 66365 76855 85077
4th Prize Rs.200/-
0721 1802 4605 4760 6527 6553 7711
8284 8537 8743
5th Prize Rs.100/-
0057 1084 1689 1827 2097 2696 2834
4564 5245 6470
6th Prize Rs.50/-
0037 1316 2844 4921 6467 7695 9006
0135 1357 2960 4937 6567 7813 9030
0345 1422 3182 4991 6700 7975 9356
0389 1518 3233 5047 6871 8024 9419
0481 1580 3270 5098 7091 8059 9451
0766 1885 3315 5504 7114 8119 9655
0782 2000 3523 5615 7282 8278 9762
0804 2015 3811 5696 7292 8316 9846
0826 2020 3972 5805 7330 8398 9905
0907 2029 4117 5809 7443 8578 9969
0949 2192 4320 5857 7503 8581
0967 2321 4407 5897 7531 8700
1010 2649 4582 6112 7545 8714
1155 2665 4818 6352 7560 8870
1176 2765 4861 6385 7687 8919

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 489753
2nd Prize Rs.7000/- 37786
3rd Prize Rs.3500/-
01805 07786 10516 13681 15750
36887 45187 49874 60863 76088
4th Prize Rs.200/-
0526 0942 1058 1784 2243 2768 3107
4982 6680 9812
5th Prize Rs.100/-
0209 0819 1568 2824 3331 4132 4726
8768 9224 9311
6th Prize Rs.50/-
0024 1478 2649 4456 6067 7697 9378
0244 1572 2776 4459 6081 7764 9389
0286 1811 2933 4516 6152 7838 9450
0345 1853 2980 4582 6319 7937 9595
0390 1944 3162 4672 6384 7963 9675
0488 2041 3285 4783 6476 8186 9833
0562 2260 3418 5044 6715 8382 9904
0590 2425 3534 5142 6749 8578 9921
0767 2436 3598 5245 6824 8722 9928
0930 2442 3837 5326 6828 8806 9933
0974 2458 4008 5578 6893 8816
1014 2511 4181 5629 7152 8995
1095 2595 4187 5697 7154 9046
1193 2604 4404 5860 7332 9145
1471 2630 4419 6049 7649 9266

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:25/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 717246
2nd Prize Rs.7000/- 45306
3rd Prize Rs.3500/-
02913 10923 21049 23997 32534
43711 50869 62738 77696 79284
4th Prize Rs.200/-
0443 0776 2399 3306 4445 5423 7313
7995 8861 9580
5th Prize Rs.100/-
1334 2470 3387 3600 4977 6412 7366
7999 9425 9918
6th Prize Rs.50/-
0114 2143 4294 4990 6476 8030 9387
0233 2249 4307 5001 6488 8035 9587
0323 2467 4336 5067 6594 8237 9680
0544 2511 4345 5409 6687 8343 9696
0550 2567 4362 5422 6870 8377 9786
0554 2629 4439 5623 6889 8575 9838
0572 2646 4476 5789 6896 8722 9844
1422 2916 4503 5881 7154 8736 9910
1509 2928 4561 5928 7179 8779 9944
1554 3128 4640 5969 7409 8864 9978
1622 3223 4644 5980 7531 9017
1876 3678 4678 6064 7677 9038
1895 3729 4697 6068 7710 9057
1899 4116 4805 6235 7721 9253
2091 4132 4966 6338 7752 9297

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 457398
2nd Prize Rs.7000/- 98464
3rd Prize Rs.3500/-
03179 04159 09984 41624 46360
64222 78191 81142 92749 99794
4th Prize Rs.200/-
0495 2966 3067 3288 4624 6443 6475
6540 7192 8003
5th Prize Rs.100/-
0179 1401 1652 3871 4082 4450 5088
5672 6629 7614
6th Prize Rs.50/-
0030 0940 2382 3709 6026 7618 9272
0089 0969 2428 3866 6181 7883 9296
0112 1017 2630 3881 6219 8044 9336
0175 1058 2674 3897 6289 8109 9513
0386 1268 2725 4341 6352 8197 9619
0400 1286 2751 4368 6569 8205 9626
0470 1341 3115 4477 6590 8229 9656
0481 1426 3168 4523 6808 8257 9693
0486 1493 3273 4750 6832 8278 9931
0534 1554 3338 4998 7006 8412 9951
0550 1560 3340 5282 7013 8948
0632 1658 3459 5481 7067 9145
0782 1898 3524 5522 7092 9177
0886 2165 3626 5632 7113 9195
0913 2342 3647 5976 7258 9222

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:25/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 719605
2nd Prize Rs.7000/- 38367
3rd Prize Rs.3500/-
02398 12153 22068 45673 54615
64890 74359 83461 86938 98607
4th Prize Rs.200/-
3523 3535 4216 4330 5965 6218 6560
7098 7296 8006
5th Prize Rs.100/-
0662 1426 1822 2250 6348 6755 7377
8295 9262 9461
6th Prize Rs.50/-
0043 1504 3082 4080 5405 7316 8983
0133 1513 3161 4181 5511 7441 9093
0262 1641 3288 4225 5832 7474 9130
0283 1648 3347 4299 6093 7576 9167
0319 1909 3359 4373 6196 7611 9356
0399 2050 3361 4432 6197 7634 9483
0432 2287 3382 4511 6456 7678 9619
0440 2372 3473 4598 6665 8154 9729
0520 2414 3634 4855 6668 8306 9936
0993 2637 3709 4902 6968 8337 9984
1034 2727 3788 5046 6997 8571
1036 2837 3866 5234 7001 8573
1063 2872 3905 5240 7051 8578
1400 2928 3994 5252 7141 8768
1475 2967 4043 5278 7290 8897

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 925212
2nd Prize Rs.7000/- 27478
3rd Prize Rs.3500/-
13398 18231 25223 25535 33347
53344 56728 76126 77538 84560
4th Prize Rs.200/-
0734 2069 2764 3136 4456 4735 7240
7555 8397 9163
5th Prize Rs.100/-
0910 0937 1481 2600 3974 4468 5198
5329 5656 7517
6th Prize Rs.50/-
0088 1731 2985 4590 6021 8092 9220
0245 1754 3170 4700 6034 8161 9307
0260 1767 3206 4719 6042 8251 9338
0408 1839 3305 4762 6086 8257 9514
0415 2161 3307 5191 6099 8411 9569
0488 2252 3316 5420 6495 8510 9708
0493 2481 3483 5477 6574 8630 9798
0962 2541 3489 5523 6718 8671 9810
0971 2544 3499 5537 6828 8745 9848
0983 2686 3555 5555 7495 8775 9883
1140 2712 3648 5702 7505 8785
1376 2837 3909 5824 7550 8826
1591 2927 4048 5935 7906 8856
1609 2949 4212 5947 7969 9024
1621 2968 4213 5956 8066 9130

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:25/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 826317
2nd Prize Rs.7000/- 55223
3rd Prize Rs.3500/-
19751 24161 26671 52007 52865
59544 62008 76054 80334 91408
4th Prize Rs.200/-
0505 1037 1097 3144 4803 6112 6821
7794 8480 9269
5th Prize Rs.100/-
0733 1267 1527 2661 3086 3562 3846
6013 7677 9357
6th Prize Rs.50/-
0011 1610 3299 4995 6021 7370 8886
0222 1809 3359 5157 6067 7478 8940
0366 1924 3379 5189 6073 7657 8969
0419 1947 3399 5258 6164 7747 9359
0605 1982 3626 5259 6202 8106 9484
0840 2153 3652 5278 6365 8119 9542
0872 2186 3735 5295 6435 8120 9706
0910 2501 4421 5431 6436 8478 9911
0950 2844 4422 5432 6675 8531 9936
0964 2903 4437 5467 6772 8679 9952
1164 2932 4443 5503 6858 8711
1323 3050 4704 5577 6880 8732
1382 3095 4789 5629 7033 8771
1383 3214 4930 5680 7117 8793
1411 3278 4937 5713 7197 8812

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 137141
2nd Prize Rs.7000/- 47349
3rd Prize Rs.3500/-
05266 06737 20214 30440 31156
34383 45206 64700 72644 74539
4th Prize Rs.200/-
0897 2076 2147 2729 5017 5897 6506
6525 6706 7066
5th Prize Rs.100/-
0840 2523 3335 5008 5262 6975 8258
8474 9077 9622
6th Prize Rs.50/-
0166 1769 3593 4596 6108 6978 8990
0231 1887 3640 4641 6109 7056 9050
0270 1975 3655 4689 6117 7058 9134
0470 2046 3834 4704 6165 7100 9270
0559 2257 3899 4923 6259 7228 9288
0650 2388 3987 5048 6340 7385 9334
0795 2512 4030 5186 6542 7403 9349
1037 2623 4042 5535 6584 7474 9402
1141 2641 4173 5657 6629 8111 9733
1250 2932 4202 5700 6691 8467 9938
1454 2985 4275 5701 6701 8513
1512 3203 4348 5809 6719 8574
1581 3325 4362 5911 6784 8906
1588 3351 4414 5927 6806 8930
1599 3582 4440 6059 6896 8965

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:25/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 237950
2nd Prize Rs.7000/- 59800
3rd Prize Rs.3500/-
15720 26553 37598 48421 59117
61341 72277 72741 83800 94133
4th Prize Rs.200/-
0007 1374 2080 3174 4452 5056 6773
6946 7621 7751
5th Prize Rs.100/-
1470 1677 1759 2425 3251 5793 7927
9152 9411 9599
6th Prize Rs.50/-
0038 1303 2602 4771 6718 7756 8876
0053 1354 2683 4797 6729 7782 8908
0227 1398 2780 4831 6730 7834 9051
0398 1402 3358 4907 6738 7971 9154
0440 1417 3444 5188 6886 7973 9211
0661 1563 3471 5325 6917 8058 9341
0686 1729 3730 5335 7107 8121 9472
0783 1747 3733 5397 7162 8139 9595
0955 2008 3792 5481 7219 8216 9695
1069 2319 4014 6093 7271 8263 9713
1132 2322 4033 6281 7362 8398
1140 2417 4093 6317 7478 8655
1168 2497 4215 6512 7557 8670
1178 2520 4623 6525 7571 8725
1212 2570 4642 6533 7599 8748

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 469766
2nd Prize Rs.7000/- 93807
3rd Prize Rs.3500/-
14628 25775 36316 47511 47817
58285 69590 71243 82898 93359
4th Prize Rs.200/-
1237 2087 2554 3221 3401 3565 5104
5696 6255 9110
5th Prize Rs.100/-
0818 1672 2575 3958 6156 6717 7226
7279 8953 9407
6th Prize Rs.50/-
0195 1683 3449 5067 6393 7447 9113
0205 1847 3503 5092 6454 7452 9226
0486 1870 3534 5273 6465 7521 9270
0615 1901 3573 5303 6480 7635 9304
0622 2277 3605 5377 6602 7727 9354
0758 2373 3705 5701 6627 7974 9523
0887 2411 3772 5820 6733 7975 9598
1013 2507 3786 5966 6768 7980 9603
1058 2580 3990 5970 6820 8030 9673
1088 2630 4278 5989 7082 8239 9726
1181 2670 4442 6071 7260 8245
1360 2700 4507 6079 7267 8539
1504 2853 4646 6192 7361 8656
1588 3052 4672 6252 7381 8863
1625 3228 5062 6285 7444 8936

## రైల్వే బోర్డుచైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి
### కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం



**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 25 ప్రభాతవార్త :** భారతీయ రైల్వే బోర్డుచైర్మన్, సిఇఓగా అనిల్ కుమార్ లహోటినియామకాన్ని, కేంద్ర కెబినెట్ నియామకాల కమిటీ ఆమోదముద్ర వేసింది. దీంతో రానున్న 1 జనవరి 2023 నుంచి ఆయన రైల్వే బోర్డు, సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత రైల్వే బోర్డు చైర్మన్ త్రిపాఠి ఈ నెలాఖరులో పదవి విరమణ గావించనున్నారు. దీంతో ఆయన స్థానంలో 1984వ బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే ఇంజినీరింగ్ సర్వీసు క్యాడర్‌కు చెందిన, ప్రస్తుతం రైల్వే బోర్డు తాజాగా ప్రవేశ పెట్టిన ఐఆర్ఎంఎస్ సభ్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న రైల్వే బోర్డు సివిల్ ఇంజినీరింగ్ విభాగం మౌలిక సదుపాయాల కల్పన రైల్వే బోర్డు సభ్యుడిగా పనిచేస్తున్న అనిల్‌కుమార్ లహోటిని, కేంద్ర కేబినెట్ నియామకాల కమిటీ, రైల్వే బోర్డులో అత్యున్నత పరిపాలన అధికార పదవి అయిన రైల్వే బోర్డు చైర్మన్/సిఇఓగా నియమించింది. అనిల్‌కుమార్ లహోటి ఈ ఏడాది జనవరి 01 నుంచి ఆగస్టు వరకు తన పదవిలో కొనసాగుతారు.

# చలపతి రావు కన్నుమూత

≫ రోజుల క్రితమే సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ మృతి చెందగా ..ఇప్పుడు చలపతి రావు ఆకస్మిక మరణంతో టాలీవుడ్ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. కొంత కాలంగా చలపతిరావు అనారోగ్యంతో బాధపడుతూ నటనకు దూరంగా ఉంటున్నారు. కాగా చలపతి రావు మృతి చెందిన విషయం తెలియగానే పలువురు సినీరాజకీయ ప్రముఖులు ఆయన ఇంటికి చేరకుని భౌతిక కాయానికి నివాళ్లు అర్పించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎంపి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, జీవితా రాజశేఖర్, నరేష్, నిర్మాత సురేష్‌బాబు, అశోక్, నటి అన్నపూర్ణతో పాటు పలువురునివాళులర్పించారు. కాగా చలపతిరావుకు ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. కుమారుడు రవిబాబు దర్శకుడు, నటుడు, నిర్మాతగా ఉన్నారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన కుమారుడు రవిబాబు ఇంట్లో చలపతిరావు ఉంటున్నారు. తనతండ్రి చలపతిరావు గుండెపోటుతో మరణించినట్లు ఆయన కుమారుడు రవిబాబు తెలిపారు.

**సీనియర్ ఎన్టీఆర్‌తో ప్రత్యేక అనుబంధం ..**

1944మే 8న కృష్టాజిల్లా పామర్రు మండలం బల్లిపర్రులో జన్మించిన చలపతిరావు ..ఎన్టీఆర్ ప్రోత్సాహంతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. నటుడు నిర్మాతగా గుర్తింపు పొందారు. 1500 చిత్రాల్లో ఆయన నటించారు. సీనియర్ ఎన్టీఆర్‌తో చలపతిరావుకు ప్రత్యేక అనుబంధంఉంది. యమగోల, యుగపురుషుడు, డ్రైవర్ రాముడు, అక్బర్ సలీమ్ అనార్కలి, భలే కృష్ణుడు, సరదారాముడు, జస్టిస్ చౌదరి, బొబ్బిలి పులి, చట్టంతో పోరాటం, దొంగరాముడు, అల్లరిఅల్లుడు, అల్లరి, నిన్నే పెళ్లాడుతా, నువ్వేకావాలి, సింహాద్రి, బన్నీ, బొమ్మరిల్లు, అరుంధతి, సింహా, దమ్ము, లెజెండ్ ..ఇలా ఎన్నో వందల చిత్రాల్లో చలపతిరావు కీలకపాత్రలు పోషించారు. గతేడాది విడుదలైన బంగార్రాజు తర్వాత చలపతిరావు వెండితెరపై కనిపించలేదు.

**బుధవారం మహాప్రస్థానంలో అంత్యక్రియలు ..**

చలపతిరావు కుమార్తె అమెరికా నుంచి వచ్చిన తర్వాత బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అభిమానుల సందర్శనార్థం ఆదివారం మధ్యాహ్నం వరకు రవిబాబు ఇంట్లేనే ఉంచారు. మధ్యాహ్నం 3గంటల తర్వాత మహాప్రస్థానానికి తీసుకెళ్లి అక్కడి ఫ్రిజర్‌లో ఉంచారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# కల్యాణ రాజ్య ప్రగతిపక్ష
### గాలి జనార్ధన్ రెడ్డి కొత్తపార్టీ

**బళ్లారి, డిసెంబరు 25:** కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామాలు శరవేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రముఖ మైనింగ్ వ్యాపారి, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. "కల్యాణరాజ్యప్రగతిపక్షపార్టీ' పేరుతో కొత్తపార్టీని పెడుతున్నట్లు ఆదివారం బెంగళూరులోని తన నివాసంలో వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలనుంచే తమ పార్టీ పోటీకి దిగుతుందన్నారు. కొత్తపార్టీద్వారా తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్నట్లు ప్రకటించారు. ఆయన గంగావతి నియోజకవర్గంనుంచి కూడాపోటీచేస్తానని స్పష్టత ఇచ్చారు. గంగావతిలో తాను ఇళ్లకూడా కట్టుకున్నట్లు చెప్పారు. అక్కడే తనకు ఓటుహక్కు ఉందని, కర్ణాటక రాష్ట్ర సంక్షేమమే తన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లేలా పార్టీని నిర్మిస్తానని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు ఉవెళ్లాలనినిర్ణయించుకున్నట్లు చెప్పారు.పోటీచేసే నియోజకవర్గాలు, పార్టీ మేనిఫెస్టోను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. తమ పార్టీ కర్ణాటక ప్రజల హృదయాలను గెలుస్తుందని ధీమాగా చెప్పారు. గాలి జనార్ధన్‌రెడ్డి బిజెపికి రాజీనామాచేసి కొత్త పార్టీపెట్టడంపై రకరకాల వాదనలున్నాయి.

### వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా పడతాయి. వాహన యోగం.

**వృషభం:** ధార్మిక చింతన బలపడుతుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**కర్కాటకం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**కన్య:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభదాయకం.

**తుల:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృశ్చికం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేస్తారు.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** సంయమనంతో వ్యవహరిస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 66.17 కోట్లు
మరణాలు-66.85 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 226
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 13
మృతులు -0

# మంత్రి ఆదిమూలపు సురేష్‌కు మాతృవియోగం

## -జార్జి విద్యాసంస్థల చైర్మన్ తెరిసమ్మ కన్నుమూత

**ఒంగోలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మాతృవియోగం సంభవించింది. ఎపి మంత్రి సురేష్ మాతృమూర్తి చెరుకూరి తెరిసమ్మ సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొద్ది రోజులుగా ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన తెరిసమ్మ ఆమె భర్త దివంగత డాక్టర్ శామ్యూల్ జార్జి అంచెలంచెలుగా విద్యాసంస్థల అధినేతగా ఎదిగారు. భర్త డాక్టర్ శామ్యూల్ జార్జితో కలిసి పశ్చిమ ప్రాంతంలోని పలుపాఠశాలల్లో ఉపాధ్యాయురాలిగా తెరిసమ్మ పనిచేశారు. మార్కాపురం టౌన్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఆ పాఠశాల అభివృద్ధికి తెరిసమ్మ ఎనలేని కృషిచేశారు.. ఉపాధ్యాయ వృత్తిలో ఆమె విశేష సేవలు అందించారు. కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో విద్యాసంస్థలను నెలకొల్పి విద్యాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశారు.


చెరుకూరి తెరిసమ్మ (ఫైల్‌ఫోటో)

పేదవిద్యార్థులకు ఉన్నత విద్యను అందించి జిల్లాల్లో అద్భుతంగా నిలిచారు. పశ్చిమ ప్రాంతంలో నర్సింగ్ , బిఫార్మశీ, ఇంజనీరింగ్ విద్యను అందుబాటులో తీసుకొచ్చి ఆయా ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. భర్త డాక్టర్ అత్త శామ్యూల్ జార్జి మృతి తర్వాత విద్యాసంస్థల చైర్మన్‌గా తెరిసమ్మ వ్యవహరించారు. కొంతకాలంగా అనారోగ్యానికి గురైన తెరిసమ్మ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమారుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. చిన్నకుమారుడు డాక్టర్ సతీష్ విద్యాసంస్థల కార్యదర్శిగా ఉన్నారు. కాగా తెరిసమ్మ మృతితో కర్నూలు, ఇటు పశ్చిమ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. తెరిసమ్మ భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి సోమవారం ఉదయం మార్కాపురం పట్టణంలోని స్వగృహానికి తీసుకురానున్నారు.

# హడలెత్తించి.. చిక్కిన చిరుత

**తిరుపతి,డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర శివార్లలోని ఎస్వీ వెటర్నరీ విశ్వ విద్యాలయం పరిసరాల్లో పదిరోజులుగా చిరుతపులి సంచారంతో స్థానికులు, వెటర్నరీ విశ్వవిద్యాలయం విద్యార్థులు హడలిపోయారు. చిరుత విశ్వవిద్యా లయం ప్రాంగణంలోని పచ్చని చెట్లమధ్య, సమీపం లోని కొండపరిసరాల్లో నక్కి ఉండటం, ఉదయం, సాయంత్రం వేళల్లో జనావాసాల్లోకి వస్తుండటం కనిపిస్తోంది. చిరుతపులి సంచారంతో పదిరోజు లుగా సాయంత్రం వేళ బయటకు రావాలంటే హడలిపోతున్నారు. దీనిపై అందిన సమాచారంతో అటవీశాఖ అధికారులు సిసి కెమెరాల పుటేజీని గమనించి, చిరుత సంచరించే సమయం, ఎటువైపు నుంచి వస్తుందనేది స్పష్టంగా పరిశీలించారు. శనివారం రాత్రి నుంచి రెండు ప్రాంతాల్లో బోనులు ఏర్పాటుచేసి, చిరుత కోసం వలపన్నారు. ఆది వారం ఉదయం రెండు సార్లు చిరుత సంచరించినా బోనుల ఏర్పాటువైపు రాలేదు. మధ్యాహ్నం బోను వైపు రావడంతో ఒక బోనులో చిక్కింది. పట్టుబడిన చిరుతను అటవీ అధికారులు మళ్లీ శేషాచలం అడవు ల్లోనే వదలిపెట్టారు.



### పదిరోజుల వైకుంఠద్వార దర్శనానికి

## కొవిడ్ నెగిటివ్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి !

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచవ్యాప్తంగా మళ్ళీ కోవిడ్ 19 నాల్గవ దశ వ్యాప్తి తీవ్రమవుతున్న హెచ్చరికలతో ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 2023 జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజులపాటు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. అంతేగాక వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ లేని భక్తులు దర్శనానికి వచ్చే 48గంటల ముందు కోవిడ్ నెగిటివ్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచిస్తున్నారు.జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరం, 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు విచ్చేయనున్న వేలాదిమంది భక్తులు, వివిఐపిలు,విఐపి భక్తులు ఈ నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేసింది. తప్పనిసరిగా మాస్క్‌కూడా ధరించాలని చెబు తున్నారు. ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శ నాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆన్‌లైన్‌లో 2వేల శ్రీవాణి బ్రేక్ దర్శ నాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 20వేలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న సామాన్యభక్తులు ఈ టిక్కెట్లు అందుకున్నారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి రోజు తిరుమలలో ఉదయం స్వర్ణరథం, 3వతేదీ ద్వాదశిరోజు ఉదయం పుష్కరిణిలో చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. ఈ రెండు ప్రత్యేక ఉత్సవాలకు భక్తులను పరిమితంగానే అనుమ తించి, భౌతిక దూరం పాటించేలా చూడనున్నారు. 2023 జనవరి 1వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనాలకు విచ్చేయనున్న శ్రీవారి భక్తులు మాస్క్‌తప్పని సరిగా ధరించాలని టిటిడి సూచించింది.

**పదిరోజులు కీలకం!:**

కలియుగవైకుంఠం ఏడుకొండల్లో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల తరువాత అత్యంత ప్రాధాన్యత ఉన్న, మోక్షమార్గం తెరిచే వైకుంఠద్వార దర్శనా లకు మరింత ప్రత్యేకత. ఈ కారణంగా జనవరి 1వ తేదీకే తిరుమలకొండకు సామాన్యభక్తులు లక్ష మందికిపైగా చేరుకుంటారు. పెద్దసంఖ్యలో భక్తులు కొండకు వచ్చినా టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతిస్తారు. మిగిలిన భక్తులు తిరుమలకువచ్చినా వైకుంఠ ద్వార దర్శనం కల్పించలేమని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో అత్యంత పవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి సిద్ధమవుతోంది. రానున్న జనవరి 1వతేదీ అర్ధరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా వైకుంఠ ద్వారాలు తెరవనున్నారు. వైకుంఠ ద్వారాలు తెరచి జనవరి 2వతేదీ నుంచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించ నున్నారు. ఆఫ్‌లైన్‌లో సమయనిర్ధేశిత సర్వదర్శనం రోజుకు 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 20వేలు, శ్రీవాణి విఐపి బ్రేక్ 2వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల మంది వరకు వైకుంఠ ద్వారదర్శం చేయించనున్నారు. ఆ పదిరోజులు అందరి భక్తులకు మహాలఘుదర్శనం లోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు టిటిడి ప్రణాళికలు సిద్దం చేసింది. ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి ప్రచారం.

# కాకినాడ నుంచి వారణాసికి రైలు సౌకర్యం కల్పించాలి..

### కేంద్రమంత్రిని కోరిన కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్


కేంద్రమంత్రితో ఎంపి వంగా గీతా విశ్వనాథ్

**పిఠాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త :** కాకినాడ నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి (కాశి)కి రైల్వే సౌకర్యం కల్పించాలని కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వనీ వైష్ణవ్ ని కాకినాడ యంపి వంగా గీతా విశ్వనాథ్ కోరారు.ఆదివారం ఢిల్లీలో కేంద్రమంత్రిని యంపి గీత కలిసి కాకినాడ పార్లమెంటుకు సంబంధించిన రైల్లే విషయాలపై చర్చించారు. కాకినాడ తదితర ప్రాంతాల నుండి వారణాసికి వేళ్లేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా నేపథ్యంలో భక్తుల సౌకర్యం కాకినాడ నుండి వారణాసి వెళ్లేందుకు నూతన రైలును ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే తుని, పిఠాపురం, సోమర్లకోట, అన్నవరం రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులు, వ్యాపారులు,భక్తుల సౌకర్యార్థం ముఖ్యమైన రైళ్లను నిలుపదల చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు.ప్రధానంగా ప్రయాణికుల రద్దీని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ ,స్లీపర్ బోగీల సంఖ్య పెంచాలన్నారు. కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ కలపడంతో పాటు 3వ లైన్ వేసే సమయంలో కాకినాడ మెయిన్ లైన్‌విషయం కూడా పరిశీలించాలని కేంద్రమంత్రిని యంపి గీతా కోరారు.


ప్రభుత్వ ఖాజీగా అబ్దుల్ అజీమ్ నియామక పత్రాన్ని అందదిస్తున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

### ప్రభుత్వ ఖాజీగా మౌలానా షేక్ అబ్దుల్ అజీమ్

## నియామకం

**జగ్గయ్యపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మైనార్టీనాయకుడు మౌలానా షేక్ అబ్దుల్ అజీమ్‌ను జగ్గయ్యపేట నియోజకవర్గ ఖాజీగా నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్వర్వులను ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆదివారం అజీమ్‌కు అందజేశారు. పట్టణ మైనార్టీ నాయకునిగా పేరు పొందిన షేక్ అబ్దుల్ రజాక్ కుమారుడైన అజీమ్‌ను నియమించటంపట్ల ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వ విప్ ఉదయభానును మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ రజాక్, జామియా మసీదు ప్రెసిడెంట్ జలీల్, నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, అక్బర్ ఖాన్, మోహిద్దీన్, హబీబ్, మౌలానా అనిస్, మౌలానా, అబ్దుల్ వాహిద్‌తదితరులు పాల్గొన్నారు.


# మనస్తాపంతో అక్కా, తమ్ముడు ఆత్మహత్య

## ఆర్థిక ఇబ్బందులు ఇద్దరి ప్రాణాలు తీసాయి

### క్రిస్మస్ రోజున ప్రత్తిపాడులో దారుణం

**కాకినాడ బ్యూరో, డిసెంబరు 25 ,ప్రభాతవార్త :** సాధారణగా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబలో ఒక్కసారిగా విషాద చాయలు అలుముకున్నాయి. మనస్తాపానికి గురైన అక్కా..తమ్ముడు రెప్పపాటులో తీసుకున్న నిర్ణయానికి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ప్రత్తిపాడు గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం విషాద ఘటనకు సంబందించి వివరాలిలా ఉన్నాయి.స్థానికంగా నివాసం ఉంటు చిన్న దుకాణాలలో పనిచేసుకుంటున్న వీరు గ్రామానికి చెందిన పోకల సూర్యకుమారి కుమార్తె శ్రీదేవి 21,కుమారుడు శివసత్య 18లు అధివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.అక్కా తమ్ముడు తల్లితో పాటు ఉంటూ స్థానిక దుకాణాలలో పని చేస్తుంటారు.శ్రీదేవికి రెండెళ్ల క్రితం తుని మండలం హంసవరం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది.కొద్ది రోజులకే విడాకులు తీసుకుంది. తర్వాత శ్రీదేవికి మరోక వ్యక్తితో రెండవ వివాహం జరిపారు.అతనితో సంసార జీవితం కూడా కొంతకాలం సాగాక మనస్పర్ధలు రావడంతో రెండవ భర్త నుండి విడాకులు తీసుకుంది. దాంతో ఆమె విడిగా బ్రతుకుతూ తల్లి సూర్యకుమారి,తమ్ముడు శివసత్యలతో కలిసి ఉంటుంది.రెండవ భర్తతో కూడా విడాకులు తీసుకున్న దగ్గర నుండి శ్రీదేవి మనస్తాపానికి గురైనట్టు సమాచారం.మరో పక్క తనతో పాటు తమ్ముడుకి కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో వారు దారుణమైన నిర్ణయానికి ఒడ్డిగట్టారని తెలియవచ్చిందన్నారు. క్రిష్మస్ రోజు గుడికి వెళ్లిన తల్లి తరిగి వచ్చే సరికి విగతజీవులుగా వేలాడుతు కనిపించిన అక్క తమ్ముల మృత దేహాలను చూసి నిర్ఘాంతపోయిన తల్లి తేరుకుని కేకలు వేయడం చుట్టుపక్కలవారు పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు.తల్లి సూర్య కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నుట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


పునీతశౌరీ చర్చిల్లో పాల్గొన్న శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు.శనివారం రాత్రి నుంచి ప్రార్ధనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. ప్రార్ధనామందిరాల్లోను, చర్చిల్లోను విశేషంగా ప్రార్ధనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. శనివారం రాత్రి ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరుగుతోంది. చర్చికి అలంకరణను చిన్నారులు కళ్లుమిరుమిట్లుగొలిపేలా చూపరులను ఆకట్టుకునేలా ఆకర్షించారు. ఇక్కడి ఫాస్టర్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాలనుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది.ఇక్కడి చర్చిలో ఆదివారం ఉదయం ఇక్కడి చర్చిలో ప్రార్ధనల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు. దీంతో మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్ధనల్ని ఫాస్టర్,కమిటి సారధ్యంలో నిర్వహించారు.

పట్టణంలోని పలుప్రార్ధనామందిరాల్లో క్రిస్‌మస్ స్టార్‌ను ఏర్పాటుచేశారు. అంతే కాకుండా చర్చిల్లో క్రిస్‌మస్ చెట్టును ప్రత్యేకంగా ఏర్పాటుచేయడంతో చిన్నారుల సందడి నెలకొంది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని ప్రార్ధనాలయాలతో పాటు లూథరన్ చర్చి కమిటి చైర్మెన్,కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకప్రార్ధనలు, లూథరన్‌చర్చిలో చర్చి అధ్యక్షుడు ఎ.మార్టిన్ ఆధ్వర్యంలో విచ్చేసిన క్రైస్తవసోదరులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాకుండా కాసాగార్డెన్ నుంచి చర్చివరకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు.

శ్రీకాళహస్తి సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి పక్కనే గల చర్చిల్లోనూ, చెంచులక్ష్మీకాలనీలోని చర్చిలో, విశాలాక్షినగర్‌లో వెలసిన చర్చి, బహదూర్‌పేట చర్చి, ఎంఎంవాడల్లో ఉన్న చర్చిల్లో పలువురు ప్రార్ధనలు జరిపారు. ఎంఎల్‌ఏ లూథరన్, పునీతశౌరి వారి చర్చిలతోపాటు పలు చర్చిల్లో క్రిస్మస్‌వేడుకల్లో ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ఆయన కుమార్తె బియ్యపుపవిత్రారెడ్డిలు వివిధ మండలాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు అందరిని సన్మార్గంలో నడిపిస్తాయని వాటిని అందరు ఆచరించాలన్నారు. కులమత బేధాలకు అతీతంగా శ్రీకాళహస్తి పట్టణం ఉందన్నారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు వైఎస్సార్సీ నాయకులు ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల.రాజు, రామచంద్రయ్య, గణేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తిరుమలలో జడివాన

**తిరుమల, డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాతో బాటు తిరుమలలో జడివాన కురుస్తోంది. ఆదివారం ఉదయం నుంచి కొండపై మోస్తరుగా వర్షం కురిసింది, మధ్యాహ్నం నుంచి అప్పుడప్పుడు బలమైన వాన కురుస్తుండటంతో తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంలోపలకు వెళ్లేందుకు, దర్శనానంతరం వెలుపలకురావడానికి భక్తులు తడుస్తూనే వస్తున్నారు. చలివాతావరణం బాగా పెరిగింది.


శ్రీకాళహస్తి ఆలయంలో కాలసర్పదోష పూజలు జరుపుకుంటున్న కేంద్ర మంత్రి ఆర్‌కె.సింగ్

# శ్రీకాళహస్తిలో కేంద్ర మంత్రి కాలసర్పదోష పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 25 ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్‌శాఖ సహాయ మంత్రి ఆర్‌కె సింగ్ ఆదివారం కుటుంబసభ్యులతో స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరుపుకున్నారు. వారికి ప్రత్యేక పూజల టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా వేదపండితులు రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

**ఇంత మంచి ఆలయం చూడలేదు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి, కాలసర్పదోష నివారణ పూజలు, మహాన్యాపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించుకొనుటకు వచ్చిన మంత్రి కుటుంబ సభ్యులు ఆలయంలోని రాతి కట్టడం,శిల్ప కళకు సంబంధించి పరిశీలిలించి అవాక్కయ్యారు. ఇంత చక్కటి ఆలయం తాను ఎక్కడా చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఇంతటి శిల్ప కళ ఉన్న ఆలయానికి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇక ఇక్కడి ఆలయాన్ని నిర్వహిస్తున్న అధికారులు ఎంతోచొరవ చూపుతున్నారని ప్రశంసించారు. మంత్రి సింగ్‌కు శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ఆలయ చరిత్రను ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి,అలాగే ఆలయంలో తాను స్వతహాగా ఏర్పాటు చేసిన అంశాలను వివరించారు. అంతేకాక ఇక్కడి ఆలయానికి రోజూ వస్తున్న భక్తుల సంఖ్యను వివరించారు. ఇక్కడ మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి మంత్రికి వివరించారు.

**ప్రత్యేకాశీర్వచనాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన కేంద్ర విద్యుత్ సహాయ మంత్రి సింగ్‌కు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దారుశిల్పాన్ని బహూకరించారు. ఏర్పాట్లను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, శ్రీనివాసులు రాజు, సురేష్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# రాహుకేతుదోష పూజల్లో మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే


శివయ్య సన్నిధిలో పూజలు జరుపుకుంటున్న మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే

**శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతు దోష నివారణ పూజలకు భక్తుల నుంచే కాకుండా విఐపిల నుంచికూడా స్పందన వస్తుంది.ఈ నేపధ్యంలో మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే కుటుంబసమేతంగా విచ్చేసారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి స్వాగతంపలికారు. కాగాదక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారధ్యంలో వేద పండితులతో ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. కుంబ్లే కుటుంబ సభ్యులు ఇక్కడి ఆలయంలో నిర్వహించే కాలసర్ప దోష నివారణ పూజలను జరిపించుకోవాలని కోరారు. వెంటనే శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి వారికి విఐపి టిక్కెట్టు రూ.5వేలు టిక్కెట్టు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని వద్ద రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసారు. శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రత్యేంగా దారుశిల్పాన్ని అందించారు. ఆలయం తరఫున ఇఓ వికె సాగర్ బాబు స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు.

# సీమలో అందుబాటులోకి మరో విద్యుత్ రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 25 ప్రభాతవార్త:** రాయలసీమకే తలమానికమైన దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధలో ఆదివారం నుంచి నూతన శకం ప్రారంభమైంది. విద్యుత్ రైలు మార్గాలపై రైళ్లు పరుగులు తీస్తున్నాయి. డివిజన్ పరిధిలోని ధర్మవరం-పాకాల 250 కిలోమీటర్ల సెక్షన్‌లో మదనపల్లె గ్రిడ్ నుంచి 6 కిలోమీటర్ల దూరంలోని కురబల కోట ట్రాక్షన్ విద్యుత్ సబ్ స్టేషన్‌కు విద్యుత్ సరఫరా కల్పించింది. కొత్తపల్లి పవర్‌గ్రిడ్ నుంచి 17 కిలోమీటర్ల కాలసముద్రం రైల్వే ట్రాక్షన్ సబ్‌స్టేషన్లకు సైతం రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరా కల్పించింది. దీంతో తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12731 పద్మావతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును, ధర్మవరం నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17248

### పరుగులు తీస్తున్న విద్యుత్ రైళ్లు

ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 25న ఆదివారం నుంచి విద్యుత్ రైలింజన్లతో ప్రారంభించారు. అలాగే ఈ నెల 26 సోమవారం నుంచి నర్సాపూర్ నుంచి ధర్మవరం వెళ్లే నెంబర్ 17247 ఎక్స్‌ప్రెస్ రైలును, ప్రస్తుతం నాగర్ కోయిల్ నుంచి ముంబై వెళ్లే నెంబర్ 16340 ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 26 నుంచి ముంబై నుంచి నాగర్‌కోయిల్ వెళ్లే నెంబర్ 16339 నాగర్‌కోయిల్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 27 నుంచి సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 12732 పద్మావతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈ నెల 28 నుంచి ఎండ్ టూ ఎండ్ విద్యుత్ రైలింజన్లతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి.

# స్వామివారి సర్వదర్శనానికి 24గంటలు

**తిరుమల,డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వారాంతపు సెలవుల రద్దీ కనిపిస్తోంది. కొండపై ఆదివారం ఉదయానికి ఉన్న భక్తులతో సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతోంది. చలిగాలి, చిరుజల్లులు కురుస్తున్నా భక్తులు మాత్రం వెనుకడుగువేయడంలేదు. స్వామివారిని దర్శించుకునేందుకు భారీగానే రావడంతో వైకుంఠం-2లో 15కంపార్టుమెంట్లలో భక్తులు ఉన్నారు.ఆదివారం సాయంత్రంవరకు 53వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

# వ్యవసాయ విద్యుత్ మోటార్లకు అధునాతన మీటర్లు

## 17.58 లక్షల మీటర్లు బిగించేందుకు టెండర్లు



**రాజంపేట అర్బన్, డిసెంబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్‌లకు అధునాతన మీటర్లు బిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకొన్న మేరకు డిస్కం సంస్థలు టెండర్లను ఆహ్వానించాయి. 17.58 లక్షల సిపిఇఎక్స్ మోడల్ మీటర్లు బిగించేందుకు ఎస్‌పిడిసిఎల్ సిపిడిసి, ఇపిడిసి సంస్థలను టెండర్లను ఆహ్వానించాయి. జనవరి 11 టెండరు దాఖలు చేసేందుకు చివరి గడువుగా సంస్థలు నిర్ణయించాయి.

ఎస్‌పిడిసిఎల్ సంస్థ కడప, నెల్లూరు, చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 11 లక్షల విద్యుత్తు మీటర్లను ఏర్పాటు చేసేందుకు వైఎస్ఆర్ ఉచిత వ్యవసాయ విద్యుత్తు పథకం కింద ఏర్పాటు చేస్తున్నట్లు టెండరు ఉత్తర్వుల్లో పిజిఎం పేర్కొన్నారు. అలాగే ఇపిడిసి పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 2.58 లక్షల విద్యుత్తు మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా సిపిడిసి పరిధిలో కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 4 లక్షల మీటర్లు బిగించేందుకు టెండరు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నెల 22 నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది.

వార్త

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కానీ నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.

-జాన్‌గే

# మహమ్మారి వైరస్‌తో వణుకుతున్న చైనా

ప్రపంచాన్ని అతలాకుతలం చేసి ఇప్పటికీ తన ప్రతాపాన్ని చూపిస్తున్న మహమ్మారి వైరస్ ఇపుడు పుట్టిన చైనాను ఆసాంతం వణికిస్తోంది. నియంతపాలనను తలపించే చైనాలో వైరస్ అణిచివేత అనేది పాలకులకు ఇప్పటికీ అసాధ్యంగానే ఉంది. దీనికితోడు విదేశీ వ్యాక్సిన్లకు ససేమిరా అంటున్న దేశంలో తయారవుతున్న వ్యాక్సిన్లు నాసికరంతో ఉన్నాయన్న వాదనలకు ఇపుడు ఆదేశంలో పెరుగుతున్న కేసులు మరింత బలాన్నిస్తున్నాయి. కేసుల వెల్లడి కూడా అత్యంత గోప్యంగానే ఉంచుతోంది. నిర్బంధంగా కొవిడ్ లాక్‌డౌన్లు అమలు చేసింది. వెల్లువెత్తిన నిరసనలతో ఒకింత సడలింపులు ఇచ్చిన చైనాలో ఇపుడు బిఎఫ్7 పేరిట వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్ దేశాన్ని గడగడలాడిస్తోంది. వూహాన్‌నగరం నుంచి విస్తరించిన వైరస్ ప్రపంచంలోని అన్నిదేశాలను తాకిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఇపుడు 66.13 కోట్లకుపైగా ప్రజలు వైరస్‌తో సతమతం అవుతున్నారు. మరోపక్క 67 లక్షలమంది చనిపోయినట్లు సమాచారం. చివరకు చిన్నచిన్న ద్వీపకల్ప దేశాలను సైతం వదలని ఈ మహమ్మారి ఇపుడు చైనాలోని గ్రామీణ ప్రాంతాలను సైతం చుట్టేసింది. ఈ వ్యాప్తి ఇక్కడితో ఆగకుండా ఇతర దేశాలకు సైతం విస్తరించింది. భారత్‌తోసహా బ్రెజిల్, అమెరికా, జపాన్ వంటి అగ్రరాజ్యాలుసైతం ఇపుడు ఈ కరోనా కొత్త వేరియంట్లతో సతమతం అవుతున్నాయి. 2019నుంచి పరికిస్తే తొలిరెండువేవ్‌లను సమర్థవంతంగా కట్టడిచేసిన ఈ దేశం ఇపుడు కొత్తగా వెల్లువెత్తిన ఉపవేరియంట్‌ను కట్టడిచేయలేకపోతున్నదని నిర్ద్వందంగా చెపాల్సిందే. లాక్‌డౌన్ నిబంధనలతోను, హోం క్వారంటైన్‌లతో దేశం మొత్తం కఠినంగా అమలుచేసి, సైన్యాన్ని కూడా రంగంలోకి దింపి కరోనా నిబంధనలు అమలు చేసిన చైనా ఇపుడు కొత్తగా వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్‌తో సతమతం అవుతోంది. మందుల ఉత్పత్తిలోను, పరిశోధన అభివృద్ధిరంగాల్లోను, ప్రాచీన వైద్య విధానాల్లోను అగ్రగామిగా ఉన్న ఈ దేశంలో ఇపుడు కరోనాలోని ఒమిక్రాన్ ఉపవేరియంట్ మొత్తం దేశాన్ని గడగడలాడిస్తోంది. ఈ ఏడాది చివరినెల మొదటి 20 రోజుల్లోనే చైనాలో ఈ వైరస్ 248 మిలియన్ల జనాభాకు సోకింది. ఒక్కరోజులోనే అత్యంత గరిష్టంగా 3.7 కోట్ల కేసులు నమోదయ్యాయంటే చైనాలో వ్యాధి తీవ్రత ఏస్థాయిలో ఉందో అవగతం అవుతోంది. జీరో కొవిడ్ పాలసీ ఇపుడు పాలకులకు చిక్కులు తెచ్చింది. నిర్బంధ లాక్‌డౌన్ విధానంతో ప్రజల్లో రోగనిరోధకశక్తి తగ్గి కొత్త వ్యాధులు చేరాయి. వీటితోపాటు కరోనా ఉపవేరియంట్లు కూడా సంక్రమించడంతో ఇపుడు చైనాకు కొవిడ్ కట్టడి అనేది అత్యంత కఠినమైన సవాల్‌గా నిలిచింది. పరీక్ష లను కూడా నిలిపివేసి కేవలం ర్యాపిడ్ యాంటిజెన్ లతోనే రోగులను గుర్తించి ఇళ్లనుంచి బైటకు రాకుండా నిర్బంధ కార్యాచరణ అమలు చేస్తుండటంతో ప్రజల నుంచి కూడా నిరసన వెల్లువలా ఎగిసిపడుతోంది. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్‌కు ఇపుడు ఈ జీరో కొవిడ్‌పాలసీ చేటుతెచ్చిందనే చెప్పాలి. అవసరమైన మందుల ఉత్పత్తి దేశంలో సమృద్ధిగా ఉన్నప్పటికీ ఆ వ్యాక్సిన్లకు వైరస్ కట్టడి కావడంలేదన్న భావన రోగుల్లో అత్యధికంగా వ్యక్తం అవుతోంది. దీనితోపాటు వైరస్‌లు సోకిన రోగులు ఆసుపత్రులకు చేరాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆసుపత్రుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఎక్కువశాతం కేసులన్నింటినీ హోమ్ క్వారంటైన్‌లోనే కొనసాగిస్తున్నా కొత్తకేసులు చైనా పాలకులను ఇబ్బందులు పెడుతున్నాయి. కొత్తగా షెంజాన్, షాంఘై, చాంగ్వింగ్ నగరాలు ఏకంగా కరోనా క్లస్టర్లుగానే మారిపోయాయి. గతంలో కేవలం పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా వ్యాపించిన వైరస్ ఇపుడు గ్రామీణ ప్రాంతాలనుసైతం చుట్టేస్తోంది. అన్నిరంగాల్లోను ప్రపంచదేశాలపై పట్టుసాధించే దిశగా ఉన్న చైనా ఇపుడు తమదేశంలోనే వెలుగులోకి వచ్చిన మాయదారి వైరస్‌ను మాత్రం నియంత్రించుకోలేని స్థితిలో ఉంది. ఈ వైరస్ కారణంగానే ప్రపంచ ఆరోగ్యసంస్థతో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తెగతెంపులు చేసుకున్నారు. అంతేకాకుండా ఇచ్చే వార్షిక నిధులను కూడా నిలిపివేసారు. ఆ పరిస్థితుల నుంచి ఇపుడిపుడే కుదురుకుంటున్న ప్రపంచ ఆరోగ్యసంస్థసైతం ఇపుడు చైనాను కట్టడి కార్యాచరణలో తీవ్రస్థాయి హెచ్చరికలు చేయక తప్పడంలేదు. రానురాను ఈ వైరస్ ఉద్ధృతి వచ్చే ఏడాది తొలినాళ్లలో ప్రధాన నగరాలన్నింటికీ విస్తరిస్తుందన్న ఆందోళనలు ఇపుడు చైనా ప్రజానీకంలో వ్యక్తం అవుతున్నాయి. తానుతీసుకున్న గోతిలో తానే పడిన చందంగా ఇపుడు చైనా పరిస్థితి తయారయింది. ఓవైపు ప్రపంచదేశాల నుంచి ప్రత్యేకించి అమెరికా నుంచి ఎదురవుతున్న సవాళ్లు, మరోపక్క కరోనా ఉధృతితో ఆరోగ్యపరంగా ఎదురవుతున్న సవాళ్లు పాలకులను ఊపిరాడకుండా చేస్తున్నాయని చెప్పక తప్పదు. జనాభాలో నంబర్‌వన్‌గా నిలిచిన దేశంలో ఆరోగ్యరంగపరంగా ఇపుడు మహమ్మారి వైరస్‌తో ఎక్కడలేని చిక్కులు ఎదురవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అగ్రరాజ్యాలకు పోటీగా నిలిచిన డ్రాగన్ ఇపుడు వైరస్‌ను కట్టడిచేయడంలో వైఫల్యాలను చవిచూస్తోంది. వ్యాక్సిన్లపరంగా కూడా ఉన్న కొరత ఇపుడు కొత్తకేసుల కట్టడిని సవాల్‌చేస్తోంది. పెరుగుతున్న కేసులను గోప్యంగా ఉంచినంతమాత్రాన వాస్తవాలు మరుగునపడిపోవన్నది చైనా పాలకులు గుర్తించి మొత్తం వ్యవస్థను ప్రక్షాళనచేసి తమవైరస్‌ను తామే కట్టడిచేసుకోని పక్షంలో ప్రపంచ దేశాలకు సైతం ఈ ముప్పు మరింత పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రున్ని పొందినప్పుడు కలుగుతంది.



ఎస్. రాధాకృష్ణన్

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

# ప్రజావాక్కు



### ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్యమంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలు చేయలేదు సరికదా. ప్రజలపైపలురకాల పన్నులు విధించిమోయలేని భారం మోపారు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్‌ఛార్జీలు,ఇంటి పన్నులతోసహా అన్నీపెంచేశారు.ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాలకంటే చాలాఅధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం.మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివాదాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడంతో పుణ్యకాలం అయిపోయింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గన్నీ బ్యాగ్‌ల కొరత

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. కానీ గన్నీబ్యాగుల కొరతవల్ల ధాన్యంకాంట కోసం వ్యవసాయదారులు రోజుల తరబడి వేచి చూస్తూఉన్నారు. ఇప్పుడే వీని కొరత వుంటేరాబోయే రోజుల్లోసమస్య ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలో అక్టోబర్ నెల చివరి వారం నుండి వరి కోతలు మొదలు అయినాయి. పౌర సరఫరా అధికారులు కొనుగోళ్లకి తగ్గట్టుగా గన్నీబ్యాంకులు సిద్ధం చేయడంలో విఫలమైనారు. గత ఖరీఫ్ సీజన్‌లో వీని కొరతకారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యమైంది. ఈసారి సుమారు 70 లక్షలకుపైగా ఎకరాలలో వరి సాగు అయింది. కోటి మెట్రిక్ టన్నులకు అధికంగా ధాన్యం దిగుబడి వస్తుంది అని భావిస్తూ ఉన్నారు. ఈ గన్నీ బ్యాగుల సమస్యను అధిగమించడానికి చర్యలుతీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### విద్యార్థులూ తరలిపోతారు?

రాష్ట్రంలో ప్రభుత్వ సభలకు,ముఖ్యమంత్రి పర్యటనలకు, గర్జనలకు బలవంతంగా పాఠశాలలను మూయిస్తున్నారు. మరోవైపు ఉపాధ్యాయులు పాలకుల వ్యాఖ్యలకు నిరంకుశ విధానాలకు మనోవేదనకు లోనవుతున్నారు. మధ్యాహ్నభోజనం నాసిరకం వంటలతో అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. రానున్న కాలంలో అమ్మఒడి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. పరిశ్రమలతోపాటు విద్యార్థులు కూడా ఇతరరాష్ట్రాలకు పోవాల్సిన దుస్థితి తీసుకువచ్చారు మన ఘనాపాటి పాలకులు.

-సి.రామారావు, వరంగల్

### ప్రజాధనం వృథా!

హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటేకోర్టు తీర్పుఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేదన్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృథా అవటంతో ప్రజల సమస్యలకు పరిష్కారంలేకుండాపోతున్నది. ప్రజలుఅసలు కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది. కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది?ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావించాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-పి. శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

### ప్రమోషన్లు కల్పించాలి

కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఏళ్లతరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడినది. అన్ని అర్హతలుఉండి ప్రమోషన్ అనేది చాలామందికి అందని ద్రాక్షగా మారింది. చాలా మందిఒకే పోస్టులోనే ఎక్కువ సంవత్సరాలు ఉండిపోతున్నారు.కొద్దిమంది అదే పోస్టులో రిటైర్డ్ కూడా అయిపోతున్నారు. ఇలాంటి ఉద్యోగులను ఎరవేయడానికి, ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే మీకు ప్రమోషన్‌లు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు నీటిమూటలు అయిపోతున్నాయి. ప్రమోషన్స్ కోసం ఎదురుచూస్తున్న వారికిప్రమోషన్స్ కల్పిస్తేవారు ఉద్యోగ బాధ్యత నిర్వహించడంలో మరింత ఉత్సాహం చూపుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్ల రద్దులో భాగంగా రద్దు అయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యి నోటుని మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమేరెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వుబ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపార లావాదేవీల్లో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల ఈ రెండువేల నోటు కనిపించడం లేదు.

-ఎన్.కొండస్వామి, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు స్వావలంబన దిశగా బిఆర్‌ఎస్ ఆవిష్కరణ!

**కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికిం చేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలు రైతుల ఉసురుతీస్తున్నాయి.ప్రత్యామ్నాయ రాజకీయ సంఘ టనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతంమైన ప్రయత్నాలు చేయగల రో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది. ఏ కారణంకోసమైనా,అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతా రా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీ ల తో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం.**



డా. సంగని మల్లేశ్వర్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిన ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమృత మహోత్సవంలో అధికారం పరమావధిగా ఉన్న మోడీ ప్రభుత్వం ఎప్పుడు అన్వేషించలేదు. 2014 లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని గద్దెనెక్కిన బిజెపి సర్కారు ఉన్న ఆదాయానికి గండి కొట్టేవిధంగా నల్ల చట్టాలు తెచ్చి కార్పొరేట్లకు దోచిపెట్టే పనిలో నిమగ్నం అయింది. రైతుల ఆందోళనకు కారణం అయింది. ఎనిమిది సంవత్సరాలుగా రైతు సమస్యలకు బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపకుండా నడ్డివిరిచే పనికి ఒడిగట్టింది. అందుకే భారత రైతాంగం తిరగబడింది. ఎముకలు కొరికే చలిలో, వృద్ధాప్యాన్ని లెక్క చేయకుండా ఢిల్లీ రోడ్ల మీద తిరుగుబావుటా ఎగరేసి సంవత్సర కాలం పాటు ఎడతెరపి లేకుండా చేసిన రైతాంగ ఉద్యమ పోరులో 750 మందికిపైగా ఉసురుపోసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కలచివేసింది. ముఖ్యంగా అన్నదాతల కన్నీళ్ల పర్యంతం కెసిఆర్ గుండెను కదిలించింది. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకున్నట్టుగానే చనిపోయిన కుటుంబాలను పరామర్శించి కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఇచ్చి అండగా నిలిచారు. దేశ రాజకీయాల్లో ఒక సంచలనాత్మక మార్పుకోసం భారత జాతి స్వప్నానికి కెసిఆర్ అడుగులు వేయడం ముదావహం. రాష్ట్ర ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో 65 లక్షల మందికి రైతుబంధు 57వేల కోట్లకుపైగా సాయం అందించి, అకాలమరణం చెందిన రైతన్న కుటుంబాలు రోడ్డు మీద పడొద్దు అన్న ఏకైక ఉద్దేశంతో రైతుబీమా కల్పించి దండుగ వ్యవసాయాన్ని పండుగ చేయడం వల్ల దిగుబడి భారీగా వచ్చింది. ఒకప్పుడు కరవుతో తల్లడిల్లిన తెలంగాణ పల్లెలు కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా సాగునీరు, 24 గంటల కరెంటుతో పొరుగురాష్ట్రాలకు బియ్యం అందించే పరిస్థితికి ఎదిగిందంటే కెసిఆర్ ముందుచూపు వల్లనే సాధ్యం అయింది. కేంద్రం వడ్లు కొనమని కొరవి పెట్టింది. నాలుగేళ్లకు సరిపడ ఉన్నాయని మొండికేసింది. యాసింగిలో బాయిల్డ్ రైస్ తీసుకోమని వరి వేయకుండా రాదంతం చేసింది. ఆహార సంక్షోభం వల్ల దేశంలో తెలంగాణ నమూనా తెరపైకి వచ్చింది. నాడు వద్దన్న తెలంగాణ బియ్యం కోసం కేంద్ర ప్రభుత్వం పడిగాపులు కాస్తుంది. ఉత్తమమైన, గుణాత్మకమైన మార్పు కోసం ఆహార సంక్షోభం లేని, ఉన్నతస్థాయికి చేరుకునే ఆర్థిక ప్రగతికోసం దేశానికి పట్టిన బిజెపి చెదలను వదిలించేందుకు రైతులకు కమ్ముకున్న కారు చీకట్లను తొలగించేందుకు వెలిగించిన



జ్యోతి బిఆర్‌ఎస్ పార్టీ. కార్పొరేట్లకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పచెప్పినట్లే వ్యవసాయరంగం కూడా అప్ప చెప్పే విధంగా కేంద్రం అనుసరిస్తున్న విధానం వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు ఉద్యమానికి నాయకత్వం వహించాలని 26 రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు ఆహ్వానించడం, రైతు సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన కెసిఆర్ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బిఆర్ ఎస్ ప్రకటించడం. నల్లా చట్టాలు తెచ్చిన కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపెట్టిన రైతు నాయకుడు రాకేశ్ తికాయత్‌తో చేయి కలపడంతో బిజెపి నేతల గుండెల్లో గుబులు రేపింది. చాలా మంది నాయకులకు లేని లక్షణం ఒకటి కెసిఆర్‌లో ఉన్నది. తాను అనుకున్న విజయాలను ముద్దాడడంలో ఆయనకు ఉన్న పెద్ద వ్యసనం దానికి దగ్గ ఆనందం అంతాఇంతా ఉండదు. బిఆర్‌ఎస్ ఆవిష్కరణతో ఎట్లాగో అట్లా ఢిల్లీకి చేరారు. కానీ రైతులకు పెను ప్రమాదాన్ని సృష్టించే బిజెపికి ప్రత్యామ్నాయానికి వ్యూహకర్తగా దేశరాజధాని నడిబొడ్డులో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. రైతుల బతుకు బుగ్గిపాలు చేసే రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చినందుకు మీ వంట గదుల్లోకి రైతుల దుక్కాపు ఉప్పెన సుల్లు తిరుగుతూ చుట్టుముట్టడానికి మీ కంచాల్లో కొచ్చెటీ మెతుకులు తింటున్నప్పుడల్లా ఎప్పుడో ఒకప్పుడు ఆత్మహత్య చేసుకున్న, పొట్టన పెట్టుకున్న ఇదే రైతు సంతతి పిడికిళ్లు బిగించి మీ కోట గోడలను బద్దలు కొట్టే రోజొకటి వస్తుందని శపథం చేశారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన స్ఫూర్తితో రైతు స్వావ లంబన దిశగా రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్ దేశం అంతా విస్తరించాలని జమ్మిచెట్టు మీద బాణాలు తీశారు. దేశ్ కీ నేత కెసిఆర్‌కు ఎర్రతివాచీ వేసి బ్రహ్మరథం పట్టి,మేటి గాంధీకి అండగానిలుద్దాం. ఎర్రకోటపై గులాబీ జెండా ఎగరేద్దాం.2001లో టిఆర్‌ఎస్ స్థాపన నుంచి కెసిఆర్ ఉద్యమాన్ని గాంధీజీ బాటలో అహింసా యుతంగా ముందుకు నడిపించాలని సంకల్పించారు. ఇదే రీతిలో ఆయన దీక్ష దివస్‌సందర్భంగా తెలంగాణలో ఉద్రిక్త పరిస్థితి తలెత్తిన కొన్ని సంఘటనలు తప్పఎక్కడ ఉద్యమకారులు అహింసా మార్గాన్ని వీడలేదు.తెలంగాణ స్వప్నం సాకారమైంది. కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికించేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యవతిరేక విధానాలు రైతుల ఉసురుతీస్తున్నాయి.ప్రత్యామ్నాయ రాజకీయ సంఘటనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతంమైన ప్రయత్నాలు చేయగలరో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది.ఏ కారణం కోసమైనా, అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతారా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీలతో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం. రైతు కంట్లో మోడీనలుసును,కేంద్రం వైఫల్యాలను బిజెపి కుతంత్రాలను ఎత్తిచూపడానికి తెలంగాణ సింహం బయలుదేరింది.●

# 'ఉమ్మడి పౌరస్మృతి' ఎదుర్కొంటున్న సవాళ్లు

జయసూర్య


డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాశయం అయిన కుల విభేదాలు, సామాజిక అసమానతలు లేని భారత పౌర సమాజాన్ని రాజ్యాంగ చట్టపరంగా ఆవిష్కరింప చేయగల ఉమ్మడి పౌరస్మృతి, ప్రస్తుతం దేశాధిపత్యంలో వున్న భారతీయ జనతా పార్టీ తెరపైకి తెస్తోంది. కేంద్ర న్యాయ శాఖా మంత్రి కిరణ్‌రిజ్జు ఇటీవల రాజ్యసభలో సిపిఐ(ఎమ్) అభ్యర్థి జాన్ బ్రిట్టాస్ ప్రశ్నకు సమాధానంగా యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, రాజ్యాంగంలోని 44 అధికరణ ప్రకారం సాధికారత కలిగివున్నాయని, చట్టాలు చేసుకోవచ్చునని స్వాగతించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధీనంలో వున్న రాష్ట్రాలు 'యుసిసి', చట్టపరంగా అమలు చేయాలనే ఉద్దేశం వ్యక్తపరుస్తున్న సందర్భంలో కేంద్ర న్యాయ శాఖామంత్రి ప్రకటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. భారతీయ జనతాపార్టీ గతంలోనే ఎన్నికల ప్రణాళికలలో ఉమ్మడి పౌరస్మృతి అమలుకు హామీ ఇచ్చింది. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ అంశంపై యిప్పటికే నిపుణుల సంఘాలు నియమించుకొని సన్నాహం ప్రారంభించాయి. కేంద్రమంత్రి కిరణ్‌రిజ్జు స్పష్టీకరణ, పార్టీనేతలకు మరింత ఉత్సాహం ఇస్తోంది. మన దేశంలో విభిన్న మతాలకు, భిన్నమైన వైయక్తిక (పర్సనల్) చట్టాలున్నాయి. వివాహం, విడాకులు, వారసత్వం, మనోవర్తి చెల్లింపు, దత్తత సంరక్షకత్వం వంటి వ్యక్తిగత వ్యవహారాలలో ప్రతీమతం అనాదిగా కొన్ని ఆచారాలు, సంప్రదాయాలను అనుసరిస్తోంది. మత ప్రభావం బలంగా వున్న మన దేశంలో, ఒక్కసారిగా అన్ని మతాలకు ఒకే పౌర స్మృతిని తీసుకురావడం సాధ్యం కాదు. అందుకే ఉమ్మడి పౌర స్మృతి భవిష్యత్తులో సాధించుకోవడానికి అనుకూలంగా దాన్ని రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో పొందుపరిచారు. వివాహం, విడాకులు, వారసత్వం వంటి వ్యక్తిగత అంశాలలో, ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావడానికి 246(2) రాజ్యాంగ అధికరణ పార్లమెంటు, రాష్ట్రాలకు అధికారం ఇస్తోంది. కానీ దేశంలోని అన్ని మతాలు, వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరేవరకు ఆగాలని, 1948-1951 మధ్య డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన 'హిందూకోడ్ బిల్లు'ను జవహర్‌లాల్ నెహ్రూ తొలి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచింది.రాజ్యాంగ శిల్పి,మహోన్నత సమానతా సాధనా సంస్కర్త, నాటి భారత ప్రభుత్వ తొలి న్యాయశాఖా మంత్రి డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ అంశంపై నెహ్రూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా 1951 సెప్టెంబరు 27న రాజీనామా చేసారు. గత 7వ దశాబ్దాలలో, భారతీయ మహిళ సాధికారత సాధించే దిశలో 1955నుండి, ఎన్నో చట్టాలు ప్రవేశించడంతో భారతీయ హిందూ మహిళ జీవన స్వరూపం మారిపోయింది. కానీ దేశంలో నెలకొని వున్న లింగ పరమైన అసమానతలు, తీవ్ర దుర్విచక్షణ తొలగించడానికి ఉమ్మడి పౌరస్మృతి ఆవశ్యకత ప్రభుత్వాలే కాకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేస్తోంది. దేశ పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించే ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం, ఒకే చట్టం నినాదంతో పరిణత రీతిలో చొరవ ప్రారంభించింది. దేశంలో గోవా, దమన్ దీవ్ ప్రాంతాలలో మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. ఏకాభిప్రాయంతో ఉమ్మడి పౌరస్మృతి సాధించడం మత జీవన వ్యవస్థలు పాతుకొని వున్న దేశంలో, అంత తేలికగా సాధ్యం కాదు. మతపరమైన విలువలకు, రాజ్యాంగ పరమైన చట్టాలకు ఘర్షణ సామాజిక అనైక్యతకు, అరాచకత్వానికి దారి తీస్తుంది. భిన్నవర్గాల మధ్య చిచ్చు రగలించే అవాంఛనీయ పరిణామాలు తలఎత్తకుండా ఏ ప్రభుత్వమైనా జాగరూకతగా వ్యవహరించవలసినదే. ఉమ్మడి పౌర స్మృతి అంశంమీద రాజ్యాంగ పరిషత్‌లో 1948 నాటి వైఫల్యం మనకు కొట్టొచ్చినట్టు ఒక అనుభవాన్ని నాడు అందించింది. అందుకే ఇప్పటికీ డోలాయమాన స్థితి కొనసాగుతోంది.మన దేశాన్ని సుదీర్ఘ కాలం గుప్పెట్లో పెట్టుకొన్న బ్రిటిష్ ప్రభుత్వం విభజించి పాలించే కుతంత్రంతో వ్యవహరించింది. హిందూ, ముస్లిమ్, సిఖ్, క్రైస్తవ, పార్శీ అన్ని మతాలకు చెందినవారు స్వాతంత్ర్య పోరాటంలో స్వచ్ఛందంగా త్యాగాలు చేసారు. ఉరికంబాలు ఎక్కారు. తుపాకి కాల్పులకు గురి అయ్యారు. ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా పోరాడారు. అఖండ భారతావని ఒకే తాటిపై, సంఘటితంగా ఉద్యమ పోరాటాలకు ఊపిరి అందించింది. అఖండ భారతదేశంలో మత సామరస్యం, సిద్ధాంతాల వైరుధ్యాలున్నా స్వాతంత్ర్య సాధనా లక్ష్యంగా అడుగులు వేసింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్, సారథ్యం వహించిన ఆజాద్ హింద్ ఫౌజ్ స్వాతంత్ర్య సమరమే దానికి నిదర్శనం. మత సంబంధిత అంశాలలో బ్రిటిష్ ప్రభుత్వ జోక్యాన్ని భారతీయ మేధావివర్గం తీవ్రంగా వ్యతిరేకించడం బ్రిటిష్ ప్రభుత్వానికి కంటకమైంది. అఖండ భారత్‌ను ఇండియా, పాకిస్థాన్‌ల మత ప్రాతిపదిక విభజన తర్వాత బ్రిటిష్ ప్రభుత్వ పుణ్యమా అని, మత విశ్వాసం, మౌఢ్యమై మత ద్వేషం తలఎత్తింది. స్వాతంత్ర్యానంతరం, భారత జాతీయ కాంగ్రెస్, డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగపరిషత్ డ్రాఫ్ట్ కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినా,ఇండియన్ యూనియన్ ప్రప్రథమ మంత్రి వర్గంలో న్యాయశాఖామంత్రిగా బాధ్యత అప్పగించినా 'ఉమ్మడి పౌరస్మృతి' అంధకార బంధురం చేయవలసిన వచ్చింది. 175 సంవత్సరాల నుండి బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోని మతపరమైన వ్యక్తిగత(పర్సనల్ చట్టాలు) చట్టాల దృష్టి మనకెందుకని నాటి భారత జాతీయ కాంగ్రెస్, దశాబ్దాల తరబడి స్వతంత్ర భారతావనిని నడిపించింది. ప్రస్తుత దేశాధికార బాధ్యతలో వున్న భారతీయ జనతాపార్టీ ఉమ్మడి పౌరస్మృతి సవాళ్లు ఎదుర్కొనే సన్నాహంలోని,పరిణామాలను వేచి చూడవలసినదే.●

(రచయిత: సీనియర్ జర్నలిస్ట్)

# ఉపకారవేతనాల రద్దుతో విద్యకు దూరం!

జటావత్ హనుము

పిజి పూర్తి చేసి ఎం.ఫిల్, పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన మైనార్టీ అభ్యర్థులకు ఆర్థికవెసులుబాటు లేకపోవడం వల్ల పై చదువులు చదివే వారికి నిరోధకంగా మారింది. అల్పసంఖ్యాక వర్గాల వారిని ఈ వెనుకబాటుతనం మరింతగా బాధిస్తుంది. ఈ ఆటంకాన్ని తొలగించడానికి 2009లో అప్పటి యుపిఎ ప్రభుత్వం మౌలానా ఆజాద్ జాతీయ ఫెలోషిప్ పేరిట ప్రత్యేక ఉపకారవేతనాలు ప్రవేశపెట్టింది. వీటివల్ల లబ్ధి పొందుతున్నవారు ఇతర ఉపకారవేతనాలు కూడా అందుకుంటున్నారన్న నెపంతో మోడీ ప్రభుత్వం వీటిని ఈ మధ్య రద్దు చేసింది. తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా ఆజాద్ ముస్లిం కావడం, మతపరమైన అల్పసంఖ్యాక వర్గాలలో సహజంగా ముస్లింలు అధికంగా ఉంటారు. దేశ జనాభాలో 14.2 శాతం మంది ఉన్నముస్లింల్లో కళాశాల్లో, విశ్వవిద్యాలయాల్లో చేరే ముస్లిం విద్యార్థులు మాత్రం కేవలం 5.5 శాతం ఉన్నారు. దేశ జనాభాలో 16.5 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలవారిలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నవారు 14.7 శాతం ఉన్నారు. ఉన్నత విద్యకు సంబంధించి షెడ్యూల్డ్ తెగల వారి పరిస్థితి కూడా మెరుగ్గానే ఉంది. 2019లో ఉన్నత విద్య గురించి నిర్వహించిన సర్వేలో ఈ పరిస్థితి వెల్లడైంది. ఈ ప్రయోజనం పొందే వారిలో ముస్లింలే ఎక్కువగా ఉండడానికి కారణం ఇతర అల్పసంఖ్యాకక వర్గాలవారితో పోలిస్తే ముస్లింలు అధిక సంఖ్యాకులు కావడమే. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2018-19లో మౌలానా ఆజాద్ పేరిట నెలకొల్పిన ఉపకార వేతనాల్లో వెయ్యి మంది వీటిని వినియోగించుకుంటే అందులో 733 మంది ముస్లింలే కావడం సహజంగానే మోడీ సర్కారుకు అభ్యంతరకరమై ఉండొచ్చు. ఈ ఉపకార వేతనాలను రద్దు చేసినందుకు విద్యాసంస్థల లోపల, వెలుపల తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయం అల్పసంఖ్యాక వర్గాల, ముఖ్యంగా ముస్లింల విద్యావకాశాలను దెబ్బతీయడానికేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పనిగట్టుకుని బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నిర్ధారణకు రావడానికి ప్రత్యేక పరిశోధన అవసరం. గత 12వ తేదీన వందలాది మంది విద్యార్థులు ఢిల్లీలో విద్యాశాఖ ఎదుట నిరసన ప్రదర్శనలుచేశారు. పోలీసులు నిరసనను అనుమతించకుండా వారందరినీ పోలీసు వాహనాలలోకి ఎక్కించి దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి కొన్ని గంటల తర్వాత వదిలేశారు. ఈ ఉపకార వేతనాల రద్దు అంశాన్ని రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గఢీ, బహుజన సమాజ్ పార్టీకి చెందిన డానీష్ ఆలీ,మజ్లిస్‌కు చెందినఇంతియాస్ జలీల్ లేవనెత్తారు.అల్పసంఖ్యాక వర్గాలవారి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి 2005లో అప్పటి యూపిఏ ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన రాజిందర్ సచార్ కమిటీ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2006లో సమర్పించిన నివేదికలో ముస్లింలు, సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఇతర మతాలవారితో పోలిస్తే బాగా వెనుకబడి ఉన్నారని తేలింది.



కొందరు ముస్లింల పరిస్థితి దళితుల కన్నా హీనంగా ఉందని సచార్ కమిటీ పేర్కొంది. 2001 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో 20 ఏళ్లకు పైబడిన వారిలో ఏడు శాతం ఉన్నత విద్యఅభ్యసిస్తూ ఉంటే ముస్లింలలో మాత్రం ఇది కేవలం నాలుగు శాతం మాత్రమే ఉందని సచార్‌కమిటీ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. అవకాశాలు తక్కువగా ఉన్న ఇతరవర్గాల వారితో పోల్చి చూసినా ముస్లింల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని సచార్ కమిటీ తెలియచేసింది.ఆ కమిటీ సిఫార్సు పర్యవసానంగానే మౌలానా ఆజాద్ జాతీయ ఉపకారవేతనాల పథకం అమలులోకి వచ్చింది. ఇది ముస్లింలకేకాక అల్పసంఖ్యాక మతాల వారందరికీ వర్తిస్తుంది. విద్యార్థులు ఒకటి కన్నా ఎక్కువ ఉపకార వేతనాలు అందుకుంటున్నందువల్ల మౌలానా ఆజాద్ ఉపకార వేతనపథకాన్ని రద్దు చేస్తున్నామని గత ఎనిమిదవ తేదీన అల్పసంఖ్యాక వ్యవహారాల శాఖమంత్రి స్మృతి ఇరానీ ప్రకటించారు. విద్యార్థులకు వివిధ పథకాల కింద ప్రయోజనం పొందే అవకాశం ఉన్నా ఒక ఉపకార వేతనం మాత్రమే అందిస్తున్నారు. మౌలానాఆజాద్ ఉపకార వేతన పథకాన్ని ఎక్కువగా వినియోగించుకుంటున్నది పి.హెచ్.డి పరిశోధక విద్యార్థులే. పరిశోధక విద్యార్థులకు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పథకాన్నీ వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే ఇది ప్రతిభ ఉన్నవారికే వర్తిస్తుంది. ఈ పథకం రద్దు చేశారు గనుక ఇతర మైనార్టీ వర్గాల వారు పరిశోధనలు కొనసాగించే అవకాశం మందగిస్తుంది. ఈ పథకం ఆసరాగానే అనేక మంది పరిశోధనలు చేయగలిగారు.పరిశోధన మీద ఆసక్తి ఉన్నవారికి ఉపకారవేతనాలు అందితే ఉద్యోగ అవకాశాలను కూడా వదులుకుని ఉన్నత విద్య కొనసాగించగలుగుతారు. ఆ అవకాశం లేకపోతే ఉన్నతవిద్య ఆర్థిక స్తోమత ఉన్నవారికే పరిమితం అవుతుంది. మౌలానా ఆజాద్ పథకం రద్దు చేయకముందు కూడా ఈ పథకం కింద విశ్వవిద్యాలయాల నిధుల సంఘం దరఖాస్తులు ఆహ్వానించడాన్ని మందగింపు చేసింది. ఈ పథకం కింద ఆఖరుసారి దరఖాస్తులు ఆహ్వానించింది.2018లోనే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారా అని 2020 మార్చిలో లోక్‌సభలో ప్రశ్న అడిగితే అప్పటి మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ దీనికోసం మార్గదర్శకాలు ఖరారు చేస్తున్నాం అని చెప్పి దరఖాస్తులు ఆహ్వానించడం లేదన్నవాస్తవం చెప్పకుండా తప్పించుకున్నారు. మార్గదర్శకాలంటే మౌలానా ఆజాద్ ఉపకార వేతనాల పథకాన్ని రద్దు చేయడమని ఇప్పుడు రుజువైంది. కచ్చితమైన ముస్లిం వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్న మోడీ సర్కారు ఇప్పుడు ఆ వర్గంపై మరో రకంగా దెబ్బతీసింది. ముస్లింల మీద దాడులకు తోడు ఇప్పుడు పరోక్షంగా కూడా దాడులకు దిగారు. జాతి నిర్మాణం, జాతీయ భద్రత, పౌరసత్వ సవరణ చట్టం లాంటివాటి ద్వారా ఇదివరకే ముస్లింలను అణగదొక్కడం కొనసాగుతూనే ఉంది.విద్యారంగంలో ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో అనేక కారణాలవల్ల ముస్లింలు ఇప్పటికే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారికన్నా ఎక్కువగా వెనుకబడిపోయారు. అలాంటప్పుడు ఉన్న పథకాలను కూడా రద్దు చేస్తుంటే ముస్లిం వెనుకబాటుతనం మరింత పెరగక తప్పదు. కేవలం 2.76 శాతం మంది ముస్లింలే ఉన్నత విద్య అభ్యసించగలుగుతున్నారు. ఇప్పటికే పరాయివారుగా మారిపోయిన ముస్లింలను మిగతాసమాజానికి మరింత దూరంచేసే కుట్ర జరగడం దురదృష్టకరం.ఇకనైనా మైనారిటీల స్థితిగతులను అర్థం చేసుకొని పరిశోధన ఫెలోషిప్‌ను పునరుద్ధరించాలి. ●

## ఎంపి కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



క్రిస్మస్ పండుగ సందర్భంగా లిడ్‌క్యాప్ ఛైర్మన్ కాకుమాను రాజశేఖర్ సమక్షంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



**మర్యాదపూర్వక భేటీ...**

ఎంపి మాగుంటను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలను చర్చించారు.

## తమిళ క్రైస్తవుల సేవా కార్యక్రమం

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



క్రిస్మస్ పండుగ సందర్భంగా తమిళ క్రైస్తవుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట పేదలకు బ్లాంకెట్స్, భోజనం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెవ.డాక్టర్ పాటిబండ్ల శామ్యూల్‌పాల్ మీడియాతో మాట్లాడుతూ ఏసుక్రీస్తు పుట్టిన పవిత్ర దినాన తమిళ క్రైస్తవులు సేవా కార్యక్రమం నిర్వహించడం స్ఫూర్తిదాయకమని, క్రీస్తు బోధనలు అనుసరిస్తూ ప్రతిఒక్కరూ శాంతి, సామరస్యం పాదుకొల్పాలన్నారు.

## బదిలీలను తాత్కాలికంగా నిలిపివేయాలి:ఆపస్ డిమాండ్

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

ప్రభుత్వ జిఓలలో అస్పష్టత తొలగేదాకా బదిలీలను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ శ్రావణ్‌కుమార్, ఎస్ బాలాజీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిఓ నెం.187,190 వల్ల సీనియర్‌లకు అన్యాయం జరుగుతోందని, జిఓ నెం.117 ప్రకారం రేషనలైజేషన్ చేయడంతో ప్రైమరీ, యుపి స్కూల్స్ నష్టపోతున్నాయన్నారు. రోజువారి నిర్ణయాలు వెబెక్స్ ద్వారా అధికారులకు చేరుతున్నా, సొంత నిర్ణయాలకు గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు. జిఓ నెం.128 ప్రకారం 10 సెక్షన్‌ల తరువాత రెండవ హిందీ పోస్టు కేటాయించడంలేదని, అధికారుల వ్యవహార శైలి కారణంగా సీనియారిటీ వివాదాలతో వేకెన్సీలు తెలియక కొంత మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు. కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి నివారించేందుకై బదిలీలను తాత్కాలికంగా ఆపాలని, సవరణలు చేపట్టిన తర్వాతనే బదిలీల ప్రక్రియ కొనసాగించాలన్నారు.

## హాకీ బాలుర జట్ల ఎంపిక

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



హాకీ ప్రకాశం ఆధ్వర్యంలో స్థానిక డిఆర్ఆర్ఎం హైస్కూల్ మైదానంలో సబ్ జూనియర్, జూనియర్ జట్ల ఎంపిక నిర్వహించారు. సబ్ జూనియర్ బాలుర జట్టుకు యువరాజ్, రోహిత్, బాలాజీ, మల్లికార్జున, విజయ రాజ్(మైనంపాడు), వాసు, గోపి, శివమణి, చరణ్(గోనుగుంట), గణేష్, అమిత్, సంజయ్ (చీమకుర్తి), రిత్విక్, శ్రీహరి(వెన్నూరు), వినయ్‌కుమార్, ఆంజనేయప్రసాద్, గురుశంకర్(వెలుగొండ), జూనియర్ బాలుర జట్టుకు భానుప్రకాష్, యువరాజ్, రాజేష్, లింగయ్య, వెంకటేశ్వర్లు, హుస్సేన్, శ్రీకాంత్(మైనంపాడు), హరికృష్ణ, భరత్, కార్తీక్, శివకుమార్, శివగణేష్(గోనుగుంట), సతీష్ (ఎస్ఎన్‌పాడు), షాహీద్(చీమకుర్తి), వికాస్‌వర్ధన్(ఒంగోలు) ఎంపికయ్యారు. ఎంపిక ప్రక్రియను చంద్రశేఖర్‌రావు, రవికుమార్ నిర్వహించగా, ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్, మల్లిక్, వెంకట్రావు, రాజకుమార్ అభినందించారు.

## పెండింగ్ బకాయిలు సాధనకై ఎపిటిఎఫ్ ధర్నా

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్‌లకు ప్రతినెల 1వ తేదీన జీతాలు, పెన్షన్‌లు అందాలని, పెండింగ్ బకాయిలు సత్వరమే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవిజి కీర్తి, బి అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## స్కిల్‌హబ్ సెంటర్‌లో ట్యాలీ శిక్షణ

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఐటిఐ కళాశాలలోని స్కిల్‌హబ్ సెంటర్‌లో ట్యాలీ కోర్సులో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు డిఎస్‌డిఓ లోకనాథం ఒక ప్రకటనలో తెలిపారు. మూడునెలల శిక్షణకు ఇంటర్, ఆపై చదివిన వారు అర్హులని ఆసక్తి గలవారు ఈనెల 28లోగా కళాశాలలో తమపేర్లు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. ఎపిఎస్ఎస్‌డిసి.ఇన్ వెబ్‌సైట్‌లో లేదా 7989244381 సెల్‌నెంబర్ సంప్రదించి పొందవచ్చని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ క్రీస్తుమార్గంలో నడచుకోవాలి

**చీరాల అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



జాలి, దయ, కరుణ, ప్రేమ కలిగిన క్రీస్తు మార్గంలో ప్రజలందరూ నడుచు కోవాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య క్రిస్టియన్ జేఏసీ బాపట్ల జిల్లా అధ్యక్షులు పాస్టర్ దాసి పీటర్ రమేష్ అన్నారు. చీరాల పట్టణ పరిదిలోని హౌసింగ్ బోర్డు కాలనీ, ఆంధ్రరత్ననగర్‌లో ఎవర లివింగ ప్రేయర్ హౌస్ ఆఫ్ మిషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యతగా కలసి మెలసి జరుపుకునే పర్వదినం క్రిస్మస్ అని అన్నారు. ఏసు ప్రభువు చూపిన ప్రేమ మార్గంలో పయనించి సుఖశాంతులు పొందాలని అన్నారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మహిళలు, యూత్ సభ్యులు, క్రైస్తవ సోదరీ, సోదరులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ములాయం విగ్రహ శంకుస్థాపన

**చీరాల అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



ఉత్తరప్రదేశ్ రాష్ట్రముఖ్యమంత్రి, కేంద్ర మంత్రిగా పనిచేసిన సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ములాయం సింగ్ యాదవ్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన ఈనెల 26వ తేదీన సోమవారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఆ పార్టీ అధ్యక్షులు సయ్యద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి చీరాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ ఎంఎం కొండయ్యను ఆహ్వానించారు. సమాజ్ వాదీ పార్టీ నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమంలో అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నాల్సిందిగా కోరారు.

## టీడీపీ అధికారంలోకి రావాలని సైకిల్‌యాత్ర

**చీరాలఅర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుతూ చీరాల నియోజకవర్గంలోని విఠల్ నగర్‌కు చెందిన డల్లి రాంబాబు చీరాల నుంచి గుంటూరు జిల్లా కాకాని తోట, విజయ వాడలోని గుణదల మేరీమాత ఆలయాలకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. ముందుగా బస్టాండ్ వద్ద నున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. అనంతరం యాత్ర ప్రారంభించారు. టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధిచెందుతుందని తెలిపారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ టీడీపీ జెండా ఎగరావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రకాశం



వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

## భైరవకోన దేవస్థానంలో ఎంపీటీసీ ఆకుపాటి ప్రత్యేక పూజలు

**పామూరు టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్ర భైరవకోనలో శ్రీత్రిముక దుర్గాంబ దేవస్థానం నందు ఆదివారం పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ తన మిత్రబృందంతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది, ప్రధాన అర్చకులు ఆకుపాటి మిత్రబృందాన్ని ఆలయం మర్యాదలతో ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది రామయ్య, తాడిపత్రి మాల్యాద్రిరెడ్డి, పుప్పాల రామమూర్తి, బండి రమేష్, ఆవుల నారాయణ, అరవ లక్ష్మణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పెద్దదోర్నాల, డిసెంబరు 25, ప్రభాతవార్త**

క్రైస్తవులకు అత్యంత ఆరాధ్యమైన క్రిస్మస్ పండుగ వేడుకలను జిల్లా వ్యాప్తంగా అన్ని చర్చిలలో ఆదివారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. అన్ని చర్చిలలో భక్తి శ్రద్దలతో ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జన్మద్వారా లోకానికి సంతోషము, సమాధానం జరిగిందని, స్వరలోక సైన్యసమూహదేవదూతలు ఏసుక్రీస్తును మహిమ పరచారని, ఆయనకిష్టమైన వారికి భూమిమిద సమాధానం కలిగిందని పలువురు పాస్టరుల ఆయా చర్చిలలో ప్రభోదించారు. మనము చేసే స్తుతులుదేవుని వద్దనే నిలిచిపోతాయని, మనము చేసే ప్రార్ధనలు మాత్రం తిరిగి వచ్చి దేవుని ఆశీర్వాదాలు లభిస్తాయని పాస్టర్లు సందేశం ఇచ్చారు. ఏబీఎం చర్చిలో పాస్టర్ మండ్ల కృపాకర్, ఆర్సీఎం చర్చిలో పాదర్ అబ్రహం, లూథరన్ చర్చిలో పాస్టర్ రూబేను కుమార్, హోరేబ్ చర్చిలో పాస్టర్ తంగిరాల యాకోబు, హల్లెలూయా ప్రార్ధన మందిరంలో దర్శనం యోబు, లివింగ్ ఇవాంజికల ఫెలోషిప్ చర్చిలో పాస్టర్ జి.బాబురావు, క్రైస్ట్ చర్చిలో పాస్టర బుట్టి ఆగస్టీన్, విశ్వవాని మందిరంలో పాస్టర్ ఎలకపాటి ఇమ్మాని యేల్, ప్రైజ్ ది లార్డ్ గ్రేస్ ఫెయిత్ చర్చిలో పాస్టర్ ఎం.అవోక్‌కుమార , హోసన్న మందిరంలో పాస్టర్ కాలేబులు దైవసందేశం అందించారు. క్రీస్తు సంఘం చర్చిల సువార్తికులు దర్శనం సుదీర్‌బాబు ఆద్వర్యలో ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణలతో అంగరంగ వైభవంగా ముస్తాబైన చర్చిలు ప్రత్యేక ఆకర్షణగా నలిచాయి. ఈ సందర్భంగా భక్తి భావాలతో ఆలపించిన ప్రత్యేక క్రైస్తవ గీతాలు అలరించాయి. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలో విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేశారు.



# గిద్దలూరు ఘాట్ రోడ్డులో భారీ దారి దోపిడి

**గిద్దలూరు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**





అనంతపురం–అమరావతి జాతీయ రహదారిలోని గిద్దలూరు మండలం దిగువమెట్టకు సుమారు 10.కి.మీ దూరంలోని నల్లమల అటవీ ప్రాంత ఘాట్ రోడ్డులో శనివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో భారీదారి దోపిడి జరిగింది. బంగారు వర్తకులు, గుమాస్తాలు కారులో వెళ్తుండగా దుండగులు మరో కారులో వెంబడించి అటకాయించి కర్రలు, రాళ్ళతో దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసి వారి వద్ద బంగారు ఆభరణాలు, నగదు దోచుకొని వెళ్ళారు. ఈ సంఘటన తీవ్ర సంచలనానికి దారి తీసింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన బంగారు వర్తకులకు చెందిన గుమాస్తాలు షేక్ మహబూబ్ మీరా, షేక్ సుభాని ఇరువురు కారులో నంద్యాల జిల్లా పరిసర ప్రాంతాల్లోని దుకాణాలకు బంగారు నగలు వేసేందుకు వెళ్ళారు. పని ముంగించుకున్న అనంతరం శనివారం రాత్రి తిరుగు ప్రయాణానికి సిద్ధం అయ్యారు. ఈ క్రమంలో వారికి వద్ద ఉన్న సుమారు రూ.14 లక్షలు నగదు, సుమారు ఒక కేజీ బంగారు ఆభరణాలను లాకర్‌లో భద్రపరచి కారు వెనుక డికీ క్రలు పెట్టారు. గుంటూరు జిల్లాకు చెందిన బంగారు వ్యాపారులైన పవన్ ప్రదీప్, మహబూబుల్లా నంద్యాలకు వచ్చి పని ముగించుకొని స్వస్థలానికి వెళ్ళేందుకు బస్సు కోసం నంద్యాల బస్టాండ్‌లో వేచి ఉన్నారు. రాత్రి సమయంలో బస్సు లేకపోవడంతో వారు కారులో తిరుగు ప్రయాణానికి సిద్దమైన నరసరావుపేటకు చెందిన గుమాస్తాలతో మాట్లాడారు. అందరూ కలిసి నంద్యాల నుండి కారులో బయలు దేరారు. కారు దిగువ మెట్టకు సమీపంలోకి చేరుకున్న సమయంలో వెనుక కారులో వెంబడిస్తున్న దండగులు వ్యాపారొస్తుల కారును అటకాయించారు. దీంతో కారు డ్రైవర్ జానీ సైదా కారును రోడ్డుపై నిలిపాడు. దీంతో గుర్తు తెలియని సుమారు దుండగులు కర్రలు, బండలతో కారుపై దాడి చేశారు. కారులో ఉన్న వారికి బెదిరించి పవన్ ప్రదీప్, మహబూబుల్లా వద్ద ఉన్న సుమారు రూ.7 లక్షల నగదు, 700 గ్రామాలు బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగులను లాక్కున్నారు. తరువాత కారు నుండి వారందరినీ దించివేసి కారుతో సహా పరారయ్యారు. సమాచారం అందుకున్న గిద్దలూరు సి.ఐ ఎండి ఫిరోజ్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అడిషనల్ ఎస్పీ శ్రీధరరావు, దిశ డీఎస్పీ పల్లంరాజు, సి.ఐలు ఎండి ఫిరోజ్, యు.సుధాకరరావు, భీమా నాయక్, ఎస్సైలు బ్రహ్మానాయుడు తదితరులు గాలింపు చర్యలను చేపట్టారు. దండగులు అపహరించిన కారును క్రిష్ణంశెట్టిపల్లె సమీపంలోని సమ్మర్ స్టోరేజి ట్యాంకు వెళ్ళే రోడ్డుపై పోలీసులు గుర్తించారు. కారులోని లాకర్ భద్రంగా ఉండటంతో పాటు లాకర్‌లోని సుమారు రూ.14 లక్షల నగదు, సుమారు కేజీ బంగారు ఆభరణాలు సేఫ్‌గా ఉండటంతో గుమాస్తాలు, పోలీసులు ఊపరి పీల్చుకున్నారు. జిల్లా ఎస్పీ మలికా గార్గ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. గుర్తు తెలియని దుండగుల కోసం గాలింపు చర్యలను ముమ్మరంగా చేపట్టారు. సుమారు 15 ఏళ్ళ క్రితం నంద్యాల నుండి రూ.కోటి నగదును గిద్దలూరులోని బ్యాంకుకు తరలిస్తుండగా ఘాట్ రోడ్డులోని పూర్వపు బొగదా బ్రిడ్జి వద్ద పట్టపగలు దుండగులు అటకాయించి అపహరించారు. కర్నూలు, ప్రకాశం జిల్లాల పోలీసులు ఆ కేసును ప్రతిష్టాత్మంగా తీసుకొని ఛేదించారు. ఆ తరువాత ఇలాంటి దారి దోపిడీ సంఘటనలు చోటు చేసుకోలేదు. ఈ నేపథ్యంలో కర్నూలు, ప్రకాశం జిల్లాల పోలీసులకు ఈ కేసు సవాల్‌గా మారింది.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గిద్దలూరు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**



క్రిస్మస్ పర్వదినోత్సవాన్ని క్రైస్తవ సోదరులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గిద్దలూరు పట్టణం నంద్యాల రోడ్డులోని సి.ఎస్.ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. క్రీస్తు జనన వృత్తాంతాన్ని డీనరీ చైర్మెన్ రెవ.బండి సామ్యూల్, ప్రేస్బిటర్ బైళ్ళ రవికుమార్ వివరించారు. క్రీస్తు చూపిన మార్గం విశ్వ మానవాళికి అనుసరణీయమన్నారు. పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. సి.ఎస్.ఐ చర్చి కార్యదర్శి ఎం.జి కిరణ్‌కుమార్, కోశాధికారి లొక్కు అబ్రహం దేవదాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. స్థానిక తెలుగు బాపిస్ట్ చర్చి, హోసన్న మందిరం, హోలి చర్చి, ఆర్.సి.ఎం చర్చి తదితర ప్రార్ధనా మందిరాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పాస్టర్లు ప్రజలకు దీవెనలు చేశారు.

## జనసేన ఆధ్వర్యంలో అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి

**చీరాల అర్బన్, డిసెంబరు 25,ప్రభాతవార్త**



అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి, సుపరిపాలన దినోత్సవం సందర్భంగా జనసేన యూత్ నాయకులు చీరాల వాడరేవు బస్టాండ్ నందు ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయికి నివాళ్లులర్పించారు. అనంతరం తోటవారిపాలెంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. అమ్మవారిగుడి నందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన యువత మాట్లాడుతూ చీరాల నియోజకవర్గానికి తొందరగా ఇంఛార్జిని నియమించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంఛార్జి వచ్చే విధంగా ప్రయత్నంచేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణ కిరణ్‌తేజ, సుంకర నాగహరీష్, నాగరాజు, గుండురి రాజశేఖర్, బావిరెడ్డి తులసిరాం, మల్లెల శంకర్‌నాయుడు, సానాక శివసాయి, సుంకర కార్తీక్, తుమ్మలపెంట భార్గవ్, దేగల నాగసాయి, గద్దసాయి గణేష్‌లతో పాటు రామాంజనేయులు, బాలు(బాలాజీ), పింజల సంతోష్, దొగుపర్తి లలిత్‌కుమార్, సోమిశెట్టి కిరణ్, తోట చక్రిలు పాల్గొన్నారు.

## జడ్పీచైర్మన్ బూచేపల్లిని కలిసిన గంగసాని టీమ్

**పామూరు టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మను మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని టీమ్ ఆది వారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి మండలం లోని అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. వెంకాయమ్మ చీమకుర్తి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు పులివెందులకు వెళ్తుండగా మార్గమధ్యంలోని పామూరులోని హైవే వద్ద మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి కలిసి మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాల గురించి చర్చించారు. అనంతరం పాఠశాలల అభివృద్ధికి, నూతన రహదారులకు జిల్లా పరిషత్ నుంచి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. పామూరు మండలానికి అవసరమైన నిధుల కేటాయింపుకు తనవంతు విధిగా కృషి చేస్తానని వెంకాయమ్మ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల లీగల్ సెల్ అధ్యక్షులు, న్యాయవాది మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, మండల పంచాయతీ రాజ్ శాఖ విభాగం కార్యదర్శి గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవం

**పామూరు టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



పామూరు పట్టణం కందుకూరు రోడ్డులో ముస్లిం సంక్షేమ సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్‌భాషా, జిల్లా అధ్యక్షులు షేక్ అహ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు పటాన్ సర్దార్ ఖాన్, ప్రకాశం జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు షేక్ జాఫర్ జిలాని, చీమకుర్తి ఎంప్లాయిస్ అధ్యక్షులు ఎస్ఏ రహీం, ఒంగోలు పట్టణ ఎంప్లాయిస్ ఉపాధ్యక్షులు ఎస్ఎం రహిమాన్ షేక్ భాషా, కనిగిరి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు షేక్ హాజీ గౌస్, నియోజకవర్గ అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్‌భాషా, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ రషీద్, మండల కమిటీ గౌరవ అధ్యక్షులు షేక్ ఖదర్‌భాషా(ఖాజా), అధ్యక్షులు షేక్ సలీం, ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని, పామూరు పట్టణ గౌరవ అధ్యక్షులు షేక్ చాంద్‌భాషా, అధ్యక్షులు షేక్ ఖాదర్‌భాషా(లిబర్టీ), షేక్ కరిముల్లా(ఆపీసబ్), సయ్యద్ సుజాత్ అలీ, షేక్ నాయబ్ రసూల్, షేక్ జిలాని, మండల ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మునీర్, ఎంప్లాయిస్ అధ్యక్షులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన పుణ్యక్షేత్రాలకు తరలిన మాలధారస్వాములు

**పామూరు టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు చిమట్ల పటాబి స్వామి ఆశీస్సులతో ఇరుముడులు ధరించి కాలినడకన తిరుపతికి శీలం వెంకట రమణయ్య, తిరుపతికి చిలక చర్ల శ్రీనివాసులు బయలుదేరి వెళ్ళారు. కాలినడకన బయలుదేరి స్వాములకు అయ్యప్ప దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్య, సహచర స్వాములు గ్రామస్తులు ఘనంగా అభినందించారు. మీ పాదయాత్ర విజయవంతం కావాలని ఆ స్వామివారి కరుణ కటాక్షములు మీకు లభించాలని, క్షేమంగా వెళ్ళి రావాలని, కాలినడకన బయలుదేరిన స్వాములకు అయ్యప్ప స్వాములు తదితర గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికి సాగనంపారు.

## ఘనంగా పుల్లారెడ్డిపాలెంలో క్రిస్మస్ వేడుకలు

**టంగుటూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**



మండలంలోని ఆలకూరపాడు పంచాయతీ పరిధిలోని పుల్లారెడ్డిపాలెం ఎస్సీ కాలనీలో గ్రామస్తులు ఆదివారం క్రిస్మస్ సందర్భంగా ఘనంగా స్థానిక స్కూల్ ఆవరణలో సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా నెల్లూరు నుంచి చిన్నారులచే కోలాటం ఎంతగానో గ్రామస్తులను అలరించాయి. అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన గ్రామానికి చెందిన ఏకా మురళి, డిప్యూటీ కలక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగనే ఈ సంవత్సరం కూడా గ్రామస్తుల అంతా కలసి స్కూల్ ఆవరణలో క్రిస్మస్ సంబరాలు జరుపుకోవడం ఎంతగానో ఆనందాన్ని ఇచ్చాయని కార్యక్రమ నిర్వాహకులను ఆయన ప్రశంసిస్తూ అభినందించారు. అదే విధంగా గ్రామానికి చెందిన మరో సీనియర్ ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంప్లాయిస యూనియన్ ద్వారా గ్రామంలో ప్రతి సంవత్సరం లాగనే ఈ సంవత్సరం కూడా క్రిస్మస్ సంబరాల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని ఆయన అన్నారు. గ్రామంలో స్కూల్‌లో పిల్లలు లేకుండా ఉండటం వలన ఈమధ్య స్కూల్ మూసేశారని, త్వరలో గ్రామస్తుల సహకారంతో స్కూల్ యధావిధిగా ఉండేలా తనవంతుగా బాధ్యత తీసుకుని పనిచేస్తాని ఆయన హామీ ఇచ్చారు. అదే విధంగా మండలంలోని పలు చర్చిలలో క్రైస్తవులు ఎంతో ఆనందంగా క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆయా చర్చిల పాస్టర్లు క్రిస్తు యొక్క సందేశాన్ని వివరించారు. చర్చిలను సుందరంగా తీర్చిదిద్దారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యూత్, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

## కేశవరెడ్డిని పరామర్శించిన పలువురు నాయకులు

**పామూరు టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**



బెంగుళూరులో సెంట్‌జోసఫ్ హాస్పిటల చికిత్స తీసుకుంటున్న కోయిలంపాడు గ్రామ పంచాయతీ పెద్దలు, మాకు ఆప్తులు, గ్రామ పంచాయతీకి సలహాలు సూచనలు చేస్తూ నాకు అండగా నిలిచిన కుటుంబం ఆమడసాని కేశవరెడ్డి అని, అలాంటి కేశవరెడ్డి త్వరగా కోలుకోవాలని దేవుని కోరుకుంటున్నామని గోను చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కేశవరెడ్డిని వారు పరామర్శించారు. పరామర్శించిన వారిలో దుగ్గిరెడ్డి పిచ్చిరెడ్డి , బొయాల్ల భాస్కర , మునగాల శివ నారాయణరెడ్డి, గోను నారాయణ, బోయల్ల శ్రీను, బోయల్ల రాజేంద్రరెడ్డిలు ఉన్నారు.

## పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు

**సంతనూతలపాడు, డిసెంబరు 25, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలంలో పలు చర్చిలలో ఆదివారం క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సంతనూతలపాడులోని వడ్డెరపాలెం నందు గల కవనెంట్ చర్చి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేక్‌ను మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి కట్ చేశారు. పాస్టర్, మండల పాస్టర్ల సంఘం అధ్యక్షులు తేళ్ళ యాకోబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పదో వార్డుమెంబరు రాంకూరి నెహేమియా, మండల జడ్పీటీసీ సభ్యులు దుంపా రవణమ్మ, వైస్ ఎంపీపీ టి.రాగమ్మ, వైసీపీ నాయకులు తన్నీరు సుబ్బారావు, జి.ప్రసాద్, బిలోవర్స్ నిమ్మగడ్డ సుధీర్, కుంచాల శ్రీనివాస్, శాంతినగర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్‌కు కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**సంతనూతలపాడు డిసెంబరు 25, ప్రభాతవార్త**



ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఆదివారం సాయంత్రం 2023 సంవత్సరానికి వాసవి క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ అధ్యక్షులు జి.బదిరి నారాయణ, గౌరవ అద్యక్షులు ఎన్‌వి సుబ్బారావు, సెక్రటరీ వేమూరి శేషారావు, కోశాధికారి కే.సుబ్బారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2023 సంవత్సరానికి ఈ నూతన కమిటీని నియమించారు. గత వాసవి క్లబ్ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రతినిధులు వి.పాండురంగారావు, జే.ప్రభాకరరావులు మృతికి సమావేశంలో ఒక నిమిషం పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ జిల్లా ప్రతినిధులు జీఎల్ ప్రసాదరావు, వీఎన్ ప్రసాదరావులు ఈ నూతన కమిటీ ఎన్నిక పక్రియ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జి.శరత్‌బాబు, వాసవిక్లబ్, ఆర్యవైశ్య నాయకులు పబి ృశెట్టి శ్రీనివాసరావు, ఎం.పోలిశెట్టి, వి.అంకమ్మశెట్టి,జి.రవిశేఖర్, వి.రామకృష్ణ,పి.ఆంజనేయులు, టి.ఏడుకొండలు,వై.సురేష్, ఎం.మారుతి, చలువాది శ్రీనివాసరావు, జి.కృష్ణమూర్తి, ఎస్.మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ

**సంతనూతలపాడు, డిసెంబరు 25, ప్రభాతవార్త**



మండలంలోని మైనంపాడు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హరిబాబు ఆరోపించారు ఈ కార్యక్రమంలో మైనంపాడు టీడీపీ అధ్యక్షులు ఆళ్ళ ఆంజనేయులు, టీడీపీ నాయకులు పెరుగు రాము, పి.నారాయణస్వామిచౌదరి, ఎన్.మాధవి, కే.పద్మ, ఎన్.ఆంజనేయులు, దావులూరి అనిల్‌కుమార్, వాసు, ఆళ బ్రహ్మయ్య, కే.యలమందయ్య, షేక్‌మస్తాన్, నాగరాజు, ఆళ్ళ శ్రీను, ఆళ్ళ తిరుపతిస్వామి, పేరయ్య, నాగేశ్వరరావు, కే.వెంకటరావు, కరిముల్లా, పి.నాగేశ్వరరావు, షేక్ శ్రీనుభాసా, టి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సంతనూతలపాడు, డిసెంబరు 25, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మెయిన్ రోడ్డు నందు బ్లెసింగ్ ఏజి చర్చి నందు ఘనంగా క్రిస్మస్ ఆరాధన మహోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాస్టర్లు వి.మీర్ల రాజు, రోజ్ మేరీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. దైవ సందేశాన్ని ఇచ్చారు. మండలంలోని మైనంపాడు, గురవారెడ్డి పాలెం,రుద్రవరం, లక్ష్మీపురం, చలపాలెం, ఎండ్లూరు, పేర్నమిట్ట, మంగమూరు, చిలకపాడు చండ్రపాలెం, గుడిపాడు, మాచవరం, బిలకపాడు, వేములపాడు, ఎనికపాడు తదితర గ్రామాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలు చర్చిల నందుకేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

### మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**వెలిగండ్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త**



మండలంలో క్రిస్మస్ వేడుకలను ఆదివారం పలు చర్చిలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా క్రైస్తవ సోదరులు వారి గృహాలతో పాటు చర్చిలను ప్రత్యేక అలంకరణలతో ముస్తాబు చేసి సమస్త మానవాళికి మంచి జరగాలని ప్రార్ధనలు నిర్వహించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కనిగిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



ఖాళీ స్థలాల యజమానులు వాటిని పట్టించు కోకపోవడం వల్ల ఆ ప్రదేశాల్లో పెద్దఎత్తున వ్యర్థాలు, ముళ్లపొదలు, పిచ్చి మొక్కలు పెరిగిపోయి అపరిశుభ్రంగా తయారవుతున్నాయని, వాటి వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ అన్నారు. కనిగిరిలోని 20వ వార్డులో పొంతులమ్మ ఆలయ వీధి, కొండకింద కాలనీలో ఆయన పర్యటించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ఖాళీ స్థలాలను పరిశుభ్రం చేసుకోనివారికి యజమానులకు పట్టించుకోకుంటే వారికి నోటీసులు జారీ చేయాలని, అప్పటికి స్పందించకుంటే జరిమానా విధించాలని మున్సిపల్, సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. వార్డులో పారిశుద్ధ్య సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, వైసీపీ నాయకులు అరుణోదర్, గురవయ్య, సాయి, మనోజ్, మున్సిపల, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతి

**కనిగిరి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి 98వ జయంతి వేడుకలను కనిగిరిలోని దివ్యాంగుల స్కూల్ నందు సలహాదారుడు సోమిశెట్టి శ్రీనివాసులు, నియోజకవర్గకన్వీనర్, ఉపాధ్యక్షులు ముక్కు వెంకటరెడ్డి, కనిగిరి పట్టణ అధ్యక్షులు వి.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సభ్యులు పైడిమర్రి మస్తానయ్య, పదిలేటి ప్రసాద్, గంగిరెడ్డి వెంకటరెడ్డి, పి.మాల్యాద్రి, బాబు జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ క్రీస్తుమార్గంలో నడవాలి

**తాళ్లూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**




ప్రతి ఒక్కరూ క్రీస్తుమార్గంలో నడవాలని, ఆయన చూపించిన ప్రేమ, దయ, కరుణ, బోధనలు అందరూ అనుసరించాలని నాగంబొట్లపాలెం అపోస్థలిక్ ఫుల్ గాస్పెల్ చర్చి పాస్టర్ దాసరి శామ్యూల్ లాన్స్ లాట్ ఉపదేశించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో క్రైస్తవులు క్రిస్మస్ పండుగ అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అన్ని చర్చిలలో కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. చర్చిల్లో ప్రత్యేక గీతాలు ఆలపించారు. క్రిస్మస్ క్యారల్స్ పేరుతో ఇంటింటికి తిరిగి ప్రార్ధనలు చేశారు. హ్యాపీ క్రిస్మస్, మె ర్రీ క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గ్రామాల్లో చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. నాగంబొట్లపాలెంలోని అపోస్థలిక్ ఫుల్ గాస్పెల్ చర్చిలో శనివారం రాత్రి నుంచి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ శామ్యూల్ లాన్స్ లాట్ మాట్లాడుతూ ఏసుప్రభువు లోకరక్షకుడని అన్నారు. కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండాలన్నారు. కష్టాల్లో ఉన్న తోటి వారిని ఆదుకోవడమే నిజమైన క్రిస్మస్ అని పేర్కొన్నారు. పరస్పరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. క్రైస్తవ సోదరులు కొత్త దుస్తులు ధరించి హాజరయ్యారు.



## హైదరాబాద్ పెద్దమ్మ తల్లి సన్నిధిలో ఎంపీపీ, జడ్పీటీసీ

**తాళ్లూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లో కొలువై ఉన్న పెద్దమ్మ తల్లిని ఆదివారం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పోరేషన్ డైరక్టర్ మూలంరెడ్డి అంజలి ప్రసాద్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం, తీర్ధ ప్రసాదాలు అందజేశారు. కౌన్సిలర్ వీసీరెడ్డి, గంగిరెడ్డిపాలెం యలమంద రెడ్డిలు పాల్గొన్నారు.

## కాపాడమ్మా గుంటి గంగమ్మ

**తాళ్లూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**



జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌ను అలంకారాలు చేసి కుంకుమార్చన, అభిషేకం చేశారు. ఆలయ పరిధిలో ఉన్న నాగమయ్య శిలలకు, పుట్టకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎస్సై బి.నరసింహారావు, సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సైకు ఆలయ పూజారి సాదర స్వాగతం పలికి తీర్ధప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పల్గొని పొంగళ్ల నైవేద్యాలుగా పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారికి ఆరు చీరలు సమర్పించారు. వాహన పూజలు నిర్వహించారు. భక్తుల సందర్శన వలన ఆలయానికి రూ.771లు ఆదాయం వచ్చినట్లు రికార్డు అసిస్టెంట్ కోట శ్రీనివాసరావు తెలిపారు. భక్తులకు కావాల్సిన సౌకర్యాలను ఆలయ కమిటీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, జేపే నాగేశ్వరరావు పర్యవేక్షించారు. పూజారులు ప్రకాశరావు, విజయలక్ష్మీలు అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

## లోకానికి వెలుగునిచ్చిన నీతిసూర్యుడు యేసయ్య

### - దర్శి సీయోను ప్రార్ధనామందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**దర్శి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



ఎవరైతే దేవుని యందు భయభక్తులు కలిగి జీవిస్తారో వారికి నీతి సూర్యుడు ఉదయించెనని, యేసయ్య నీతి సూర్యుడుగా ఉదయించి లోకానికి వెలుగుని చ్చాడని పాస్టర్ రెవ దేవదానం అన్నారు. దర్శిపట్టణంలోని సీయోను ప్రార్ధనామందిరంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించు కుని ఆదివారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దైవసేవకులు దేవదానం వాక్యపరిచర్య చేశారు. మారుమనసు ్స కలిగి జీవించాలని చెప్పారు. ఇతరుల పట్ల రాగద్వేషాలు పెంచుకోకుండా దేవుడు చూపించిన మార్గంలో జీవించాలని తెలిపారు. క్రిస్మస్ అంటే కొత్తబట్టలు ధరించడం కాదని, మన హృదయాల్లో దేవుణ్ణి ఆత్మీయంగా బలపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ గొంగటి జాన్, క్రైస్తవసోదరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేసిన మద్దిశెట్టి యూత్ నాయకుడు రాజేష్

**దర్శి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



దర్శి పట్టంలోని కురిచేడు రోడ్డులో గల శ్రీషిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమానికి క్రిస్మస్ సందర్భంగా మద్దిశెట్టి యూత్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు నిత్యవసర సరుకులను అందజేశారు. దాత, వైఎస్సార్ యువనాయకుడు గర్నెపూడి రాజేష్ 50కేజీల బియ్యం, 5 కేజీల కందిపప్పు, 3 నూనె ప్యాకెట్లను ఆశ్రమానికి అందజేశారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మస్తాన్‌వలి యుత్‌నాయకుడు రాజేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ యువనాయకులు ఇత్తడి బెంజిమెన్, గర్నెపూడి జాన్‌పాల్, ఇత్తడి సతోష్, ఇత్తడి నాని, దాసరి బేర్లి, గుడివాడా బబ్లు, గర్నెపూడి ఆమోష్‌లు ఉన్నారు.

### కట్టవారిపాలెంలో ఉచిత వైద్య పరీక్షలు

**కొండపి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



మండలంలోని కట్టవారిపాలెం గ్రామంలో మన ఊరి వికాసం సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 32మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మధుమేహం, రక్తపోటు, మూత్రపిండాలు వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొక్కిసం సుబ్బారావు, మానికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాలలోని పలు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పెద్దదోర్నాల, డిసెంబరు 25, ప్రభాతవార్త**





క్రైస్తవులకు అత్యంత ఆరాధ్యమైన క్రిస్మస్ పండుగ వేడుకలను పెద్దదోర్నాలలోని అన్ని చర్చిలలో ఆదివారం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. అన్ని చర్చిలలో భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జన్మద్వారా లోకానికి సంతోషము, సమాధానం జరిగిందని, స్వరలోక సైన్య సమూహదేవదూతలు ఏసుక్రీస్తును మహిమ పరచారని, ఆయనకిష్టమైన వారికి భూమిమిద సమాధానం కలిగిందని పలువురు పాస్టరుల ఆయా చర్చిలలో ప్రభోదించారు. మనము చేసే స్తుతులుదేవుని వద్దనే నిలిచిపోతాయని, మనము చేసే ప్రార్ధనలు మాత్రం తిరిగి వచ్చి దేవుని ఆశీర్వాదాలు లభిస్తాయని పాస్టర్లు సందేశం ఇచ్చారు. ఏబీఎం చర్చిలో పాస్టర్ మండ్ల కృపాకర్, ఆర్సీఎం చర్చిలో పాదర్ అబ్రహం, లూథరన్ చర్చిలో పాస్టర్ రూబేను కుమార్, హోరేబ్ చర్చిలో పాస్టర్ తంగిరాల యాకోబు, హల్లెలూయా ప్రార్ధన మందిరంలో దర్శనం యోబు, లివింగ్ ఇవాంజికల ఫెలోషిప్ చర్చిలో పాస్టర్ జి.బాబురావు, క్రైస్త చర్చిలో పాస్టర బుట్టి ఆగస్టిన్, విశ్వవాని మందిరంలో పాస్టర్ ఎలకపాటి ఇమ్మానియేల్, ప్రైజ్ ది లార్డ్ గ్రేస్ ఫెయిత్ చర్చిలో పాస్టర్ ఎం.అవోక్‌కుమార , హోసన్న మందిరంలో పాస్టర్ కాలేబులు దైవసందేశం అందించారు. క్రీస్తు సంఘం చర్చిల సువార్తికులు దర్శనం సుదీర్‌బాబు ఆద్వర్యంలో ఆరాధన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ దీపాలంకరణలతో అంగరంగ వైభవంగా ముస్తాబైన చర్చిలు ప్రత్యేక ఆకర ్షణగా నలిచాయి. ఈ సందర్భంగా భక్తి భావాలతో ఆలపించిన ప్రత్యేక క్రైస్తవ గీతాలు అలరించాయి. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలో విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేశారు.



## నేడు రాష్ట్రపతి పర్యటనలో శ్రీశైలం రోడ్డు మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

**పెద్దదోర్నాల, డిసెంబరు 25, ప్రభాతవార్త**



భారతరాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సోమవారం శ్రీశైలంలో పర్యటిస్తున్నందున అధికారులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శ్రీశైలం వెళ్లే భక్తులు డిసెంబరు 26 సోమవారం పోలీసులకు సహకరించాలని అధికారులు కోరుతున్నారు. శిఖరేశ్వరం, లింగాలగట్టు పాయింట్ల వద్ద 11గంటలకు వాహనాలు నిలిపివేస్తారు. శ్రీశైలానికి చ్చే వాహనాలను ఒంటి గంటలకు శిఖరేశ్వరం, లింగాలగట్టు వద్ద రాకపోకలు తిరిగి అనుమతిస్తారని అన్నారు. వాహనాలు శ్రీశైలం చేరిన వెంటనే రింగ రోడ్డు చుట్టు ఉన్న ప్రదేశాల్లో పార్కింగ్ చేయబడతాయని, అక్కడి నుంచి వాటినిఆలయం సముదాయం లేదా వారికి కాటేజ్ లకు నిదానంగా కొంత సమయం తర్వాత అనుమతిస్తారు. పారి ్కంగ్ ప్రదేశంలో ఉన్న భక్తులు పోలీసు వారి అనుమతి వచ్చే వరకు సహనం పాటించాలని పోలీసు అధికారులు కోరుతున్నారు. తదుపరి వాహనాలు మధ్యాహ్నం2గంటలకు మళ్లీ నిలిపివేయబడతాయని, అనంతరం సాయంత్రం 4గంటలకు తిరిగి సుండిపెంట నుంచి శిఖరం వైపు నుంచి రాకపోకలు తిరిగి అనుమించడతాయని అన్నారు. శ్రీశైలంలో ఉన్న వసతి గృహాలు చాలా వరకు బందోబస్తు నిమిత్తం ఏర్పాటు చేసిన భద్రత సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి కేటాయించినందుకు సోమవారం చాలా ఇబ్బంది ఉంటుందని భక్తులు వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ప్రమాణాలు సాగించాల్సిందిగా పోలీసులు కోరుతున్నారు శ్రీశైలం వచ్చే వారు ఉదయం 10గంటల లోపు వచ్చే విధంగా చూసుకోవాలని, శ్రీశైలం నుంచి బయలుదేరే వారు ఉదయం 9గంటలోపు బయల్దేరి వెళ్లిపోయే చూసుకున్న యెడల ఎలంటి అసౌకర్యాలకు లోటు కాకుండా ఉంటారని, భారత రాష్ట్రపతి పర్యటనను ప్రయాణికులు భక్తులు దృష్టిలో ఉంచుకుని టాఫ్రిక్ ఆంక్షలు పాటించాల్సిందిగా నంద్యాల ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కురిచేడు, డిసెంబరు25, ప్రభాతవార్త**



మండలంలోని క్రైస్తవ సోదరులు ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. వారివారి పరిసరాల్లో సర్వాంగసుందరంగా రూపుదిద్దబడిన చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో చర్చిలకు క్రైస్తవులు హాజరై దేవుని దీవెనలు పొందారు. కురిచేడులోని ఓ చర్చి వద్ద పిల్లలకు ఆట పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ బహుమతులను సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కాశిరెడ్డి స్పాన్సర్ చేశారు. అన్ని చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేస్తూ సమాజంలో శాంతి నెలకొల్పేందుకు ఏసుక్రీస్తు జన్మించినట్లు తెలిపారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించి సన్మార్గులుగా ఉండాలని ప్రభోదించారు.



## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కొండపి, డిసెంబరు 25, ప్రభాతవార్త**





క్రిస్మస్ సందర్భంగా దాసరెడ్డి పాలెంలోని హెచ్ఎస్‌పీఎం ప్రార ్ధనాలయం ఆధ్వర్యంలో పాస్టర్ సాల్మన్ వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నిరుపేదలైన వృద్దులు పలువురికి చర్చి తరుపున దుప్పట్లు, దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఉప్పలపాడులోని ప్రార్ధన మందిరంలో పలువురు అనాధలకు కొండపి కోఆప్షన్‌మెంబరు ఎస్‌కే బాబు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రార్ధనకు హాజరైన భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి

**పెద్దదోర్నాల, డిసెంబరు25, ప్రభాతవార్త**



మోటారు సైకిల్‌పై వెళ్తున్న వ్యక్తికి ఆకస్మికంగా ఎదురుగా ఆవు వస్తుండటంతో ఆవును తప్పించే క్రమంలో మోటారు బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో మోటారు సైకిల్‌పై ఉన్న పెద్దదోర్నాల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జెడ్డా కిరణ్‌కుమార్(27)అనేవ్యక్తి కిందపడితలకు, ఛాతిపై గాయాల య్యాయి.ఈ సంఘటన పెద్దదోర్నాల గిరిజన సహకార సంస్థ కార్యాలయం సమీప కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిలో శుక్రవారం రాత్రి జరిగింది. క్షతగాత్రుని దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రాథమిక చికిత్స అనంతరం అతన్ని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మార్కాపురం రెఫర్ చేశారు. బంధువులు క్షతగాత్రుడిని ఒంగోలు ప్రైవేటు వైద్యశాలకు తీసుకెళ్ళి ఇంటికి తరలిస్తుండగా మార్గమధ్యలో ఆదివారంమృతిచెందాడు. అకస్మాత్తుగా జరిగినరోడ్డు ప్రమాదంలో కిరణ్‌కుమార్ మృతిచెండటంతో తిమ్మాపురం గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నారు.మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

**మార్కాపురం టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**

దేవుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని రెవ గుర్రం శేఖర్ అన్నారు. పెద్దారవీడు తెలుగు బాప్టిస్టు చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో ముందస్తుగా పాటలు అలరించారు. దీంతో పాటు వాక్య పరిచర్య చేశారు. దేవుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కంభం, డిసెంబరు 25, ప్రభాతవార్త**



కంభం మండలం జంగంగుంట గ్రామ సమీపంలోని అమరావతి టూ అనంతపురం జాతీయ రమదారిపై గుర్తు తెలియని వామనం ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. మృతుడు బళ్లారి మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన చిక్కేపల్లి నాగరాజుగా పోలీసులు గుర్తించారు. రైల్వే కాంట్రాక్ట్ బేసిక్‌పై ఉద్యోగం చేస్తున్న నాగరాజు బళ్లారి నుంచి పిడుగురాళ్ళ కు బైక్ పై వెళు ్తండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కంభం ఎస్సై నాగమల్లేశ్వరరావు దర్యాప్తు చేపట్టారు.

### పండుగరోజూ చికిత్స పొందుతున్న

# నాయకులను పరామర్శించిన కృష్ణచైతన్య

**అద్దంకిరూరల్ ,డిశంబరు 25,ప్రభాతవార్త**



ఒక వైపు యావత్ ప్రపంచం క్రిస్మస్ వేడుకల్లో మునిగి సంబరాలు జరుప ుకుంటున్నా ప్రజా సేవే పరమావదిగా భావించే నాయకులు పండుగ వేడుకల్లోనూ తన అనుమాయులు ఆపదలో ఉన్నారంటే వారి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పే నేతలు ప్రస్తుత పరిస్థితుల్లో అతి తక్కువ మంది. ఆ తక్కువ మందిలో రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జి బాచిన కృష్ణచైతన్య ఒకరని చెప్పవచ్చు. క్రిస్మస్ పండుగరోజైన ఆదివారం నాడు సంతమాగులూరు మండలం కామేపల్లి సజ్జాపురం గ్రామాలకు చెందిన వైసీపీ నేతలు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న చైతన్య వెంటనే నరసరావుపేట వెళ్లి ఇటీవల ప్రమాదానికి గురై గాయాలై శేషాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కామేపల్లి గ్రామానికి చెందిన గమిడి చంద్రశేఖర్‌ను,మామిళ్లపల్లి చంద్రమౌళిని పరామర్శించారు. అదే



విదంగా తేజా నర్సింగ్ హోమ్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సజ్జాపురం గ్రామానికి చెందిన నాయకులు తేలప్రోలు వెంకట్రావు తండ్రి రాఘవరావును పరామర్శించి వారికి వారి కుటుంభ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు చింతా రామారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ బొల్లినేని రామకృష్ణ, ఇల్లూరి యోగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు అడవి వీధిపాలెంలో ఉచిత వైద్య శిబిరం

**చిన్నగంజాం, డిసెంబరు 25, ప్రభాతవార్త**

కిమ్స్ హాస్పిటల్-ఒంగోలు ఆధ్వర్యంలో డాక్టర్ మాదుగుల నవీన్‌కుమార్ సహకారంతో సోమవారం ఉదయం 9గంటల నుంచి 2గంటల వరకు మండలంలోని అడవి వీధిపాలెంలోని రామాలయం దగ్గర ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు శిబిరం నిర్వహకులు షేక్ రఫీ తెలిపారు. ఈ వైద్యశిబిరం నందు గుండె సంబంధిత వ్యాధులు, సాధారన వైద్య సమస్యలు, నరములు, ఎముకలు, జీర్ణకోశ సమస్యలు, కంటి సమస్యలు దంతములు, ప్లాస్టిక్ సర్జన్, చర్మవ్యాధుల సమస్యలకు కిమ్స్ హాస్పిటల్స్ నిపుణులైన అనుభవం గల స్పెషలిస్టు డాక్టర్ల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో రక్తంలో షుగరు, బీపీ, గుండెకు సంబంధించిన ప్రత్యేక వైద్య పరీక్షలైన ఈసీజీ ఉచితంగా నిర్వహించడం వైద్యశిబిరం నందే గుండె వ్యాధులను నిర్ధారించడం జరుగుతుందన్నారు. ఈ వైద్యశిబిరాన్ని గ్రామస్తులు, పేదలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు.

# ఏసు క్రీస్తు బోధనలు సర్వమానవాళి అనుచరణీయం

### - బాచిన కృష్ణచైతన్య



**అద్దంకిరూరల్, డిశంబరు 25, ప్రభాతవార్త**

పాపులను రక్షించేందుకు శిలువపై వరిగిన ప్రపంచ దేవుడు ఏసు క్రీస్తు బోదనలు సర్వమానవాళి అనుసరణీయమని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ మరియు అద్దంకి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు.క్రిస్మస్ పర్వదినమైన ఆదివారం సంతమాగులూరు మండలం ఏల్చూరు తెలుగుబాప్టిస్ట్ చర్చి నందు జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో కృష్ణచైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైతన్య బైబిలు సూక్తుల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం చైతన్య చేతుల మీదుగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యతోపాటు నాయకులు ఇప్పల ముసలారెడ్డి, అప్పిరెడ్డి, నాగిరెడ్డి, దుద్దేల చినగాలయ్య, చింతారామారవు, బొల్లినేని రామకృష్ణ ,గ్రామ సర్పంచ్ మందా కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి అడే బాబురావు

**చిన్నగంజాం, డిసెంబరు 25, ప్రభాతవార్త**



దివ్యాంగుల సమస్యలు అధిగమించేందుకు ప్రజా స్వామికమైన పద్ధతిలో వికలాంగుల హక్కుల పోరాట సమితి పోరాటం చేస్తుందని ఉమ్మడి ప్రకాశం జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అద్యక్షులు అడే బాబు రావు తెలిపారు. మండలంలోని మున్నం వారిపాలెం నందు అడే బాబురావు అధ్యక్షతన నిద్ర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామ దివ్యాంగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అడే బాబురావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమ పథకాల్లో కోత, దివ్యాంగుల హక్కులు, దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించి తీర్మాణాలు, డిమాండ్లను ప్రవేశపెట్టి చర్చించడం జరిగింది. అనంతరం గ్రామ కమిటీ నందు సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడమలై గోవిందు స్వామి, దుద్దరామిరెడ్డి, నిద్ర రామిరెడ్డి, కుక్కల సుబ్బరావమ్మ, పలపట్ల వెంకట రవణమ్మ పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా క్రిస్మస్ వేడుకలు

**చిన్నగంజాం, డిసెంబరు 25, ప్రభాతవార్త**

క్రిస్మస్ వేడుకలను మండలంలో పలు గ్రామాల చర్చిల నందు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆదివారం క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండలంలోని చిన్నగంజాం అంబేద్కర్ నగర్, మున్నంవారిపాలెంలోని బేతాళవారిపాలెం, కడవకుదురు, కొత్తపాలెం, పెద్దగంజాం తదితర ప్రాంతాల చర్చిల నందు క్రిస్మస సందర్భంగా అర్ధరాత్రి 12గంటలకు మొదటి ఆరాధన నిర్వహించారు. పాస్టర్లు ఏసుక్రీస్తు నామాన్ని స్మరిస్తూ ప్రార్ధనలు నిర్వహించి హాజరైన క్రైస్తవ సోదరులకు బైబిల్ నందు అంశాలతో ప్రార్దనలు చేయడంతో పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రైస్తవ సోదరీ సోదరిమణులకు దీవెనలు అందజేశారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా చర్చిలను విద్యుత దీపాలతో, స్టార్ అలంకారాలతో భారీ సైజు క్రిస్మస్ ట్రీలతో, క్రీస్తు వృత్తాంతాన్ని భక్తుల కళ్లకు కట్టేలా అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా పాస్టర్లు బైబుల్‌లోని అంశాలను ఉపన్యాసం చేయడంతో క్రైస్తవ సోదరులు శ్రద్ధగా భక్తితో విని దేవుని కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరులు, సోదరీమణులు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**దర్శి, డిసెంబరు 25, ప్రభాతవార్త**

దర్శిలోని క్రిస్టియన్‌పాలెం కేసనపల్లి అబ్రహాం ఎల్‌ఈఎఫ్ చర్చిలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పాస్టర్ కే.విజయకుమార్ దైవ సందేశాన్ని అందించారు. మానవాళికి దావీదు పట్టణము నుంచి నేడు రక్షకుడు మన కొరకు పుట్టియున్నారని, ఆయనే ప్రభువైన యేసుక్రీస్తు అని, ఆయన జననం గురించి దైవసందేశం అందించారు. ఈ కార్యక్రమంలో బీసీసంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు వెంకటేశ్వర్లు, గర్నెపూడి దేవ సహాయం, జి.ప్రేమ్‌కుమార్, జి.దానియేలు, రవికుమార్, నంబూరు సాల్మన్, సంఘస్తులు పాల్గొన్నారు.

# ముండ్లమూరు మండలంలో క్రిస్మస్ వేడుకలు



**ముండ్లమూరు, డిసెంబరు 25, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని పెద్ద ఉల్లగల్లు గ్రామంలో తెలుగుబాప్టిస్టు చర్చి నందు క్రిస్మస్ వేడుకలను ఆదివారం అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. సంఘకాపరి డేవిడ్ హారిసన్ ఆధ్వర్యంలో జరిగాయి. పాస్టర్ క్రాంతి కుమార్ క్రిస్మస సందేశాన్ని అందించారు. దేవుని సేవకులు, సంఘ పెద్దలు50 కేజీల కేక్ కట్ చేశారు.

# కనకం శ్రీను మృతదేహానికి నివాళ్లులర్పించిన

### మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

**దర్శి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



దర్శి పంచాయతీలోని చింతలపాలెం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు, కనకం శ్రీను(బద్రి)(45) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. అతని మృతదేహానికి టీడీపీ నాయకులు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి పట్టణ టీడీపీ అధ్యక్షులు యాదగిరి వాసు,దర్శి మండల పార్టీ అద్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, టీడీపీ సీనియర్ నాయకులు సంగా తిరుపతిరావు, 20వ వార్డు కౌన్సిలర్ కనకం శ్రీనివాసరావు, సంగు చంద్ర, చింతల అంఇ,కనకం సైదా,ఉప్పువెంకటేశ్వర్లు,అచ్చిరెడ్డి,టీడీపీ నాయకులుపూలమాలలు వేసి నివాళ్లులర్పించారు.

# లోకరక్షకుడు క్రీస్తు జన్మదినమే క్రిస్మస్

### - దైవసందేశమిచ్చిన పాస్టర్ యోహాను

**జరుగుమల్లి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



జరుగుమల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపారు. మండల కేంద్రమైన జరుగుమల్లిలో ఇటీవల నూతనంగా నిర్మించిన బేతేలు ప్రార్దన మందిరం(క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ) నందు క్రిస్మస్ వేడుకలు సంఘ పెద్దలు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘకాపరి నంబూరు యోహాను దైవ సందేశమిచ్చారు. యేసుక్రీస్తు జననం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు గుంటుపల్లి చిన్న సింగయ్య, పులి వెంకటేశ్వర్లు, పరిచారకులు ఇత్తడి అబ్రహాం, గుంటుపల్లి సుధాకర్, జి.చిన్న కోటయ్య, యలమంద, జి.ఆదాము, రూబేను, బాలయ్య, తేజ, అర్జున్, యశ్వంత్, సన్నీ, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.



# దేశ సుపరిపాలనకు మార్గదర్శి మాజీ ప్రధాని వాజ్‌పాయ్

**పొదిలిటౌన్,ప్రభాతవార్త**



దేశ సుపరిపాలనకు మార్గదర్శి స్వర్గీయ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ అని మండల బిజేపి అధ్యక్షులు మాకినేని అమరసింహ అన్నారు. ఆదివారం దివంగత ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ 98వ జన్మదిన వేడుకలు స్థానిక ఒంగోలు రోడ్డులోని బిజేపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.అనంతరం దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సంధర్భంగా మాకినేని అమరసింహ మాట్లాడుతూ యువత దివంగత ప్రధానమంత్రి అటల్‌బీహార్ వాజ్‌పాయ్ నడిచిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు.దేశంలోని ప్రజల సంక్షేమం కోసం అటల్ బీహారి వాజ్‌పాయ్ నడిచారని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో బిజేపి జిల్లా కార్యదర్శి రాయపాటి అజయ్‌కుమార్,సీనియర్ నాయకులు మాగులూరి రామయ్య,బిజేపి నాయకులు బి సూర్యప్రకాష్‌రావు,బోణాల యర్రారెడ్డి,ఎం శ్రీనివాసులు,కోమటి అపర్ణ,పెమ్మని లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల హక్కుల కమీషన్ చైర్మన్‌గా జీవీ రెడ్డి



**మార్కాపురం టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**

జాతీయ వినియోగదారుల హక్కుల కమీషన్ ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం నూతన నియామకాలు జరిగాయి. జాతీయ చైర్మన్ డాక్టర్ ఎంవీఎల్ నాగేశ్వరరావు చేతుల మీదుగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా చైర్మన్‌గా జీవీ రెడ్డిని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర జడ్జీ సూర్యభాస్కరం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవాడలో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు, వివిద రాష్ట్ర చైర్మన్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై పోరాడుతానని తెలిపారు. ఈ అవకాశం కల్పించిన నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ పర్వదిన వేడుకలు

**పొదిలిటౌన్,ప్రభాతవార్త**



పొదిలి మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు ఆదివారం అత్యంత వైభవం గా,భక్తిశ్రద్దలతో, ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా చర్చీలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో, క్రిస్మస్ తారలతో అలంకరించి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ముందస్తుగా శనివారం రాత్రి నుండే ఆయాచర్చీల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. లోకరక్షకుడు ఏసుక్రీస్తు జన్మదినం పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు ఉదయం నుండే చర్చీలకు వెళ్ళి సామూహిక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా తెలుగు బాప్టిస్టు చర్చీలో ఫాస్టర్ జాన్‌సుందరం బైబుల్ చదివి వినిపించారు. మానవులను పాపాల నుండి రక్షించడం కోసం ఏసుకీస్తు మానవ రూపం ఎత్తారన్నారు.ఏసుక్రీస్తు మార్గం అనుసరనీయమని పేర్కొన్నారు.ప్రతి వ్యక్తి ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడిచినప్పుడే దేశం సుఖసంతోషాలతో ఉంటుందన్నారు.సాటివారికి సాయం చేసినప్పుడే మానవులు చేసుకున్న పాపాలకు క్షమాపన దొరుకుతుందన్నారు.ఈ విధానాన్ని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు.తొలుత క్రిస్మస్ కేకును కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సంధర్భంగా పలు చోట్ల పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.రాత్రికి పలు చర్చీల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఆయా కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

**పొదిలి తాలూకా ఫొటో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జూస్‌లు పంపిణి...**

క్రిస్మస్ పర్వదినం సంధర్భంగా చర్చీలకు వచ్చే భక్తులకు పొదిలి తాలూకా ఫొటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ద్రాక్షా జూస్,బాదంపాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు రావూరి శ్రీకాంత్,వైస్ ప్రెసిడెంట్ రావూరి రాయల్,ట్రెజరర్ కాకర్ల అవోక్,సెక్రటరి వెంకట్రావ్,సభ్యులు ప్రసాద్,చిమట శ్రీను,వల్లమాని శ్రీను.కృష్ణ,శ్రీధర్,ప్రవీష్,వెంకటేశ్వర్లు,తిరుపతరెడ్డి,సిలార్,అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుక



**కొనకనమిట్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త**

మాజీ ప్రధాన మంత్రి అటల్‌బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలు ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు ఎస్ ఇమాం కాశీం(పరమాత్మ) బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి, నాయకులు మాజీ ప్రధాని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లుల ర్పించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి ప్రధానిగా దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి కిలారి శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రసన్నాంజనేయులు, ఎస్సీ సెల్ కన్వీనర్ చెరుకూరి శ్రీనివాస్, మండల బూత్ కమిటీ కన్వీనర్ దేవిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, సభ్యులు గురవయ్య, రంగస్వామి, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా క్రిస్మస్ వేడుకలు

**కొండపి, డిసెంబరు 25, ప్రభాతవార్త**



కొండపి మండలంలోని అన్ని ప్రార్ధనా మందిరాల్లో క్రిస్మస్‌వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించు కున్నారు. కొండపిలోని ఎరుషాలేము ప్రార్ధనా మందిరంలో పాస్టర్ మెర్సి సాంబ శివరావు క్రిస్మస్ యొక్క గొప్పతనం, క్రీస్తు యొక్క రాకడ గురించి భక్తులకు వివరించారు. అలాగే పాపుల కొరకు భూమిపై జన్మించిన ప్రభు మనస్సులను మంచిమార్గంలో నడిపించడానికి రక్తాన్ని చిందించిన దేవాది దేవుడు ధ్యానించాలని, ఆయన అందించిన పవిత్రగ్రంధంలో ప్రతినిత్యం ఆనందించాలని సూచించారు.హెచ్‌ఎస్‌పీఎంహెచ్‌ఈఓ పాస్టర్ సాల్మన్ భక్తులకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. కొండపిమండలంలోని ప్రతిప్రార్ధనాలయాలు క్రిస్మస్‌సందర్భంగా భక్తులతో కిటకిటలాడాయి.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కొనకనమిట్ల, డిసెంబరు 25, ప్రభాతవార్త**

మండలంలో క్రిస్మస్ పండుగ వేడుకలను ఆదివారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. చర్చిలలో ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్నారు. కొనకనమిట్ల షారోను తెలుగు బాప్టిస్టు చర్చిలో పాస్టర్ కోలా రవికుమార్, క్రీస్తు మందిరంలో పాస్టర్ పి.ఏసేబు, పెద్దారికట్ల పునీత బాప్టిస్టు చర్చిలో ఫాదర్ శౌరి, సిద్దవరం న్యూ అపోస్థలిక్ చర్చిలో పాస్టర్ రెవ.రాజారావులు క్రీస్తు సందేశాన్ని, వాక్యోపదేశం చేశారు. ఆయాచర్చిల్లో క్రైస్తవ భక్తిగీతాలను ఆలపించారు. గుర్రాలమడుగు, నాగరాజుకుంట, మునగపాడు, సిద్దవరం, గొట్లగట్టు, నాయుడుపేట గ్రామాల్లో క్రిస్మస్ పండుగ వేడుకలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. చర్చి ప్రాంగణాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షామియాల వద్ద ప్రార్దనలు నిర్వహించారు.




## మరికొన్ని గంటల్లో టైటిల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి , దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య. ఈచిత్రంలో మాస్ మహారాజా రవితేజ కూడ నటిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అనూహ్య స్పందన వచ్చింది.. ఇపుడు ఈనెల 26న ఈచిత్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. ఈమేరకు మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో మెగాస్టార్ సూపర్‌లుక్‌లో ఆకుట్టుకుంటున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వచ్చేఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తారు: అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ ప్రధానపాత్రలో నటించిన సినిమా బట్టర్‌ఫ్లై.. ఈసినిమాలో భూమికా చావ్లా, రావు రమేష్, నిహాల్ కోదాటి కీలకపాత్రలో నటిస్తున్నారు. జెన్‌నెక్ట్ మూవీస్ పతాకంపై రవిప్రకాష్ బోడపాటి , ప్రసాద్ తిరువల్లూరి, ప్రదీప్ నల్లిమిల్లి నిర్మించారు.. ఘంటా సతీష్‌బాబు దర్శకుడు.. తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 29న



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలకానుంది. ఈసందర్భంగా ఆదివారం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, గత ఏడాడి డిసెంబర్‌లో సినిమా షూటింగ్ స్టార్ట్‌చేశామని సరిగ్గా నెలరోజుల్లో పూర్తిచేశామన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కోసం ఏడాది టైం తీసుకుని క్వాలిటీగా చేశారన్నారు. ఈచిత్రంలో గీత అనే పాత్రలో నటించానని అన్నారు. చాలా ఎమోషనల్‌గా ఉంటుందన్నారు. గీత క్యారెక్టర్‌లో నటించటం చాలెంజింగ్‌గా అన్పించిందన్నారు. ఈ ఏడాది సెకండాఫ్ తనకు చాలా బాగా కలిసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అర్విజ్, నిర్మాత ప్రసాద్, దర్శకుడు ఘంటా సతీష్‌బాబు, హీరో నిహాల్ మాట్లాడారు.

## క్రైమ్ థ్రిల్లర్‌గా 'జాన్ సే'



క్రతి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా ఎస్.కిరణ్‌కుమార్ స్వీయ దర్శకత్వం లో జాన్‌సే చిత్రాన్ని రూపొంది స్తున్నారు. కథస్క్రీన్‌ప్లే కూడ కిరణ్ కుమార్ అందిస్తున్నారు.. ఈచిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. వైఎస్ వైష్ణవి సమర్పిస్తున్న ఈ చిత్రంలో థ్రిల్లింగ్ అంశాలతోపాటు లవ్‌స్టోరీకూడ కీరోల్ ప్లే చేస్తోంది.. యువ జంట అంకిత్, తన్వి జంటగా నటిస్తున్నారు.. ఉత్కంఠ రేపే థ్రిల్లింగ్ అంశాలతో జాన్‌సే రూపొందుతోంది.. ఆద్యంతం ప్రేక్షకులను అలరించేలా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుం టుందని దర్శకుడు కిరణ్‌కుమార్ నమ్మకంగా చెప్పారు. ఈచిత్రం చిత్రీకరణను పూర్తిచేసు కుంది.. సచిన్ కమల్ సంగీతం అందిస్తు న్నారు.. జనవరి మొదటి వారంలో ఫస్ట్‌సాంగ్ ను విడుదల చేయనున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం విడుదల కానుంది


## నైట్ పార్టీలో మెరుపు



ఇటీవల పలు ఈవెంట్లలో సెలబ్రిటీల సందడి తెలియంది కాదు.. ఎక్కడై నా ఈవెంట్ జరుగుతూ ఉందంటే చాలు ర్యాంపు షోకి భామలు రెడీఅయి పోతున్నారు. తాజాగా అలాంటి ఘటన జరిగింది,. ఆమ ఎవరో కాదు ప్రముఖ హీరోయిన్ ప్రగ్యా జై స్వాల్..ఈ భామ ఆ వేడుకలో తళుకు బెళుకులు హాట్ టాపిక్ గా మారాయి.. మిరుమిట్లు గొలిపే మెరూన్ అందాలతో అందరి లోనూ గుబులు పుట్టించింది.. ప్రగ్య కొత్త లుక్‌లో ఎంతో బ్యూటిఫుల్ గా కన్పించింది.. ఈ కార్యక్రమానికి సంబం ధించిన వీడియో లో ఈ భామ నడుము అందాలను ఆవిష్కరించటం ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్‌గా నిలిచింది.. కాగా తన స్నేహి తురాలు, రకుల్ ప్రీత్‌సింగ్ ఫ్రెండ్ భగాన్నీ బర్త్‌డే వేడుకలో ప్రగ్యా ఈ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేను ఎపుడూ మంచి డ్రెస్సింగ్‌ను ఇష్టపడతాను.. నేను మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించాను.. ప్రిపేర్ అయ్యేప్రక్రియ మొత్తాన్ని ఆస్వాది స్తాను. అంటూ ఈ ఈవెంట్ షోస్టాపర్‌గా నిలిచిందీ భామ.

# సీనియర్ నటుడు చలపతిరావు కన్నుమూత

టాలీవుడ్‌లో వరుస విషాదాలు కలచివేస్తున్నాయి..తాజాగా చలనచిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటుడు చలపతిరావు (79) శనివారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు.. విలన్ పాత్రలతోపాటు అద్భుత హాస్యం పండించగల చతురుడు ఆయన దాదాపు 600 సినిమాల్లో నటించారు. విభిన్న పాత్రల్లో అలరించారు.. చలపతిరావు 1990నలో విలన్‌గా రాణింఆచరు. ఇటీవల పలు బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో పలు సహాయక పాత్రల్లో మెప్పించారు.. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఆయన పరిశ్రమలో నటుడిగా ఎదిగారు. ఆయన స్వస్థలం కృష్ణాజిల్లాలోని బలిపర్రు.. కాగా చలపతిరావు కుమారుడు రవిబాబు టాలీవుడ్‌లో నటుడు, దర్శకుడు, నిర్మాతగా ఉన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని రవిబాబు నివాసంలో చలపతిరావుభౌతిక కాయ్యాన్ని పలువురుచిత్ర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. చలపతిరావు కుమార్తె అమెరికాలో ఉంటున్నారు .అమెకు ఇక్కడకు చేరుకోగానే చలపతిరావు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



## చైతూ 'కస్టడీ' అప్‌డేట్స్



అక్కినేని హీరో నాగచైతన్య తదుపరి చిత్రం 'కస్టడీ' ద్విభాషా చిత్రంగా రూపొందు తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మానాడు ఫేం వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తు న్నారు. వచ్చే ఏడాది




జనవరి 1న సినిమా కు సంబంధించిన బ్లాస్టింగ్ అప్‌డేట్‌ను విడుదల చేయను న్నట్టు మేకర్స్ తెలిపారు. నెటిజన్లు అంతా టీజర్ గురించేనని భావిస్తు న్నారు. అదే నిజమా? కాదా? అనే తెలియాలంటే వేచిచూడాల్సిందే ఈ పోలీసు డ్రామాలోన చైతూ సరసన హీరోయిన్‌గా కృతిశెట్టి నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి ఇళయరాజా యువన్ శంకర్ రాజా సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.



## అందాల సోయగం

అందాల భామ శ్రీలీల తన రెండోసినిమా మాస్‌మహారాజా రవితేజ 'ధమాకా'లో ఆఫర్ దక్కించు కుంది. తాజాగా విడుదలైన ఈచిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుది. అంతేకాదు శ్రీలీలకు మంచి పేరుతెచ్చిం ది.. ఈచిత్రం లో ఆమె మైండ్ బ్లోయింగ్ అం దాలు, చురుకుదనం, నటనా నైపణ్యం ఇలా విధాలు గా ప్రశంసలు దక్కించుకుంది.. ఆమె నటనకు థియేటర్లలో ప్రేక్షకులు మైమరచిపోతు న్నారని అంటున్నారు. దీంతో ఈనెలాఖరులోనే ఆమెకు దాదాపు నాలుగు ఆఫర్లు రాస్తున్నాయనే టాక్ విన్పి స్తోంది.. ప్రస్తుతం ఆమె అనగనగా ఒక రోజు, జూని యర్..వంటి రెండు తెలుగు చిత్రాల్లో నటిస్తోంది.

## మన మూలాలను మర్చిపోకూడదు: సరయు

యంగ్ హీరో నిఖిల్ నటించిన తాజా చిత్రం 18 పేజెస్.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది..సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహించారు. సుకుమార్ రైటింగ్స్ నుంచి ఈచిత్రం వచ్చింది. తాజాగా విడుదలైన ఈచిత్రం సూపర్‌హిట్ టాక్ అందుకుంది.



ఈసందర్భంగా ఈచిత్రంలో నటించిన సరయు మీడియాతోమాట్లాడింది. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం సక్సెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నాను.. బాగి క్యారెక్టర్‌కు మంచి పేరు వచ్చింది. . వరుసగా ఫోన్‌కాల్స్ వస్తూనే ఉన్నాయి..ఈసినిమా జరిగి రెండేళ్లు అయ్యిది. ఇపుడు సినిమా రిలీజ్ అయ్యాక మంచి అప్లాజ్ వస్తోంది.. నా యూట్యూబ్ వీడియోస్ వలనే ఈ సినిమాలో అవకాశం వచ్చింది.. గీతా ఆర్ట్స్ నుంచి కాల్ వచ్చింది.. మొదట్లో నమ్మబుద్ధి కాలేదు. వెళ్లి అటెండ్ అయి ఆడిషన్ ఇచ్చాను సెలక్ట్ అయ్యాను.నిఖిల్‌తో వర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నిఖిల్‌తో వర్క్‌చేయ టం చాలా హ్యాపీ అన్పించింది.. ఈసినిమాలో బాగి రోల్‌చెప్పినపుడు ఐ వజ్ సో ఎక్స యిటెడ్.. ఇది నాకు చాలెంజింగ్‌గా అన్పిం చింది.. నా వీడియోస్ కూడ అలాగే డిఫరెంట్‌గా ఉంటాయి. సూర్యప్రతాప్‌గారు గ్రేట్ డైరెక్టర్ ఆయనతో వర్క్‌చేయటం పెద్ద డైరెక్టర్‌తో వర్క్‌చేస్తున్నాం అనే ఫీలింగ్ వచ్చేది కాదు. ఆయనెపుడు సెట్‌లో జోక్స్‌వేస్తూ ఉండేవారు. మంచి కాన్సెప్ట్ వస్తూ యూట్యూబ్ కంటిన్యూ చేస్తాను.. మన మూలాలను మనం మర్చిపోకూడదు.. కాబట్టి మంచి కాన్సెప్ట్ వస్తే యూట్యూబ్ వీడియోస్‌ను కచ్చితంగా చేస్తా.

## ఫ్యాన్స్‌కోసం వీడియో సెల్ఫీ

కోలీవుడ్ స్టార్‌హీరో ఇళయదళపతి విజయ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ వరిసుపై ఆయన ఫ్యాన్స్‌తో పాటు ఆడియెన్స్ అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. తమన్ సంగీతం అందిస్తున్నారు.. వరిసు మూవీ ఆడియో లాంచ్ చెన్నైలో అద్భుతంగా



నిర్వహించారు.. ఈ వేడుకకు సింపుల్ కాస్ట్యూమ్స్‌తో వచ్చిన హీరో విజయ్, తన అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. వారందరితో కలిసి ఒక సెల్ఫీ దిగారు. ఇక విజయన వీడియో తీస్తున్నంతసేపు అభిమానుల హర్షధ్వానాలు మార్మోగుతున్నాయి.. ఆ వీడియోలు తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. విజయన ప్రస్తుతం ఆ సెల్ఫీ వీడియో ట్విట్టర్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఏకంగా 125 కె కు పైగా లైక్స్ దక్కించుకుని దూసుకెళుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని తెలుగులో వారసుడు పేరుతో విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పఇ దిల్‌రాజు నిర్మిస్తుండగా, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, ప్రభు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ జీవితానికి నువ్వే నా కానుక..

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్.. తాజాగా ఆమె స్నేహితుడు జాకీ భగాన్నీ పుట్టిన రోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు పార్టీకి హాజరయ్యారు. ఇదే పార్టీలో రకుల్ వైట్ అండ్ సిల్వర్ కలర్ షార్ట్ ఫ్రాక్‌లో మెరుపులు చిందించింది.. రాకు తాజా ఫొటోషూట్‌తోపాటు మరో అందమైన ఫోటోను సోషల్ మీడియాలో షేర్‌చేసింది.. ఈ ఫొటోలో రకుల్ ఫ్లోరల్ డిజైన్ ఫ్రాక్‌లో



కన్పించగా, వైట్ షర్ట్‌లో జాకీ లవర్‌బోయ్‌ని మరిపించాడు. శాంటా నాకు మంచి కానుక అందించింది. ఈ జీవితానికి నువ్వే నా కానుక.. హ్యాపీ బర్త్‌డేఉ మైడ లవ్..నా జీవితంలో ఆనం దం ప్రశాంతతను నింపిన నా చెలి కాడవు. నేను సైలెంట్ అవ్వటానికి కారకుడవు నువ్వు., ఎల్లప్పుడూ ఇలా చిరునవ్వుతో జీవన మాధుర్యాన్ని ఆస్వాదించేందుకు కారకుడవు.. అంటూ జాకీపై ప్రేమను కురిపిం చిందీ భామ..కాగా రకుల్ ప్రస్తుతం జాకీ భగ్నానీ నిర్మిస్తున్న వరుస చిత్రాల్లో హీరోయిన్‌గా నటించనుంది..

## 'రాజయోగం' నుంచి మరో సాంగ్

సాయి రోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజయోగం.. ఈచిత్రాన్నిశ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తు న్నారు.. ఈసినిమా ఈనెల 30న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమాలోని చూడు



చూడు పాటను శ్రీకాంత్ విడుదలచేశ్శారు.. ఈ పాటకు రెహమాన్ సాహిత్యం అందించారు. అరుణ్ మురళీధరన్ స్వరపరిచారు.. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందన్నారు. గ్రాండ్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాటను రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్ తదితరులు నటిస్తున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి -1

### దేశంలో మొత్తం బాధితులు 4,46,77,106

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,106కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,989 మంది కోలుకోగా 3424మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,693కు చేరుకుంది కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,36,479కి చేరగా,79,87,928మంది వరకు కోలుకున్నారు.1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసులసంఖ్య 68,27,987కి చేరింది.అందులో 67,55,029మంది కోలుకున్నారు.71,548మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,71,776కి చేరింది.అందులో 40,30,228మంది కోలుకున్నారు.40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,388కి చేరింది.అందులో 35,56,256 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## కొవిడ్ కట్టడికి దేశంలోని అన్ని ఆరోగ్యకేంద్రాల్లో మాక్‌డ్రిల్

### రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

**న్యూఢిల్లీ:** చైనాతోపాటు పలు దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒవేళ భారత్‌లోనూ కేసుల సంఖ్య పెరిగితే, వైరస్ వ్యాప్తిని ఎలా అడ్డుకోవాలో తెలుసుకునేలా దేశంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని రాష్ట్రాలను కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్‌భూషణ్ లేఖలు పంపారు. ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ లభ్యత, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం, తదితర అంశాలపై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించాలని లేఖలో తెలిపారు. ముఖ్యంగా ఐసియు పడకలు, వెంటిలేటర్ పడకలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సమాయత్తమవ్వాలని లేఖలో పేర్కొన్నారు. కొవిడ్ రెండోదశ వ్యాప్తి భారత్‌పై తీవ్ర ప్రభావం చూపిన విషయం గమనార్హం. ఆ సమయంలో మెడికల్ ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ప్రాణ వాయు సిలిండర్లకోసం బారులుతీరిన దృశ్యాలు ఆందోళన కలిగించాయి. మరో వైపు ఆస్పత్రుల్లో పడకలు తగినన్ని లేకపోవడంతో ఆరుబయటే వైద్యంఅందించిన ఘటనలూ జరిగాయి. ఆ అనుభవాల నేపథ్యం లోనే ఈసారి కేంద్రం ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తోంది. వైరస్‌వ్యాప్తికి అడ్డుకట్టవేయడం కోసం ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్రాలకు గుర్తు చేస్తోంది. నర్సులు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లను కూడా మాక్‌డ్రిల్‌లో భాగస్వాములను చేయాలని కేంద్రం సూచించింది. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచాలని తెలిపింది. అటు కేంద్రం కూడా విదేశీ ప్రయాణీకుల ద్వారా కొత్త వేరియంట్లు దేశంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. చైనా, జపాన్, దక్షిణకొరియా, హాంకాంగ్, థాయ్‌లాండ్‌లాంటి దేశాలనుంచి భారత్‌కు వచ్చే ప్రయాణీకులకు విమానాశ్రయాల వద్దే ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి చేసింది.

ఛత్రపతి శివాజీని అవమానపరిచిన గవర్నర్‌పై

# దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలి

### రాజ్యసభ ఎంపి సంజయ్ రౌత్ డిమాండ్

**పుణె, డిసెంబరు 25:** ఛత్రపతి శివాజీని అవమానపరిచినందుకు మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారిపై దర్యాప్తునకు ఎందుకు సిట్‌ను ఏర్పాటు చేయలేదో తెలపాల్సిందిగా శివసేన (యుబిటి) నేత, రాజ్యసభ ఎంపి సంజయ్‌రౌత్ ఆదివారం డిమాండ్ చేశారు. శివాజీ మహారాజ్‌ను రాష్ట్ర గవర్నర్ అవమానపరచడం, మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదం, నాగ్‌పూర్ భూకుంభకోణం కేసుతో ముఖ్యమంత్రికి సంబంధం ఉందన్న ఆరోపణలపై ప్రతిపక్షం లేవనెత్తుతున్న కీలక అంశాలపై నుంచి దృష్టి మరల్చేందుకే దిశాసాలియన్ (దివంగత నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మాజీ టాలెంట్ మేనేజర్) మృతిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)తో దర్యాప్తునకు ఏక్‌నాథ్‌షిండే-దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం ఆదేశించిందని రౌత్ అన్నారు. ఇటువంటి దురుద్దేశపూర్వకంగా రాజకీయాలు చేసిన చరిత్ర గత ప్రభుత్వానికి లేదని ఎంపి సంజయ్‌రౌత్ వ్యాఖ్యానించారు. దిశాసాలియన్ హత్య కేసులో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే పేరును ఇరికించడంతో ఉద్దేశమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆ హత్య కేసులో ఆదిత్య థాకరేకు ఎటువంటి సంబంధం లేనప్పటికీ ఇప్పుడే ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తుతున్నారని ఆయన అన్నారు. మరోవైపు.. సరిహద్దు వివాదంపై కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు ఆమోదించగా మహారాష్ట్ర నాయకులకు వ్యతిరేకంగా అభ్యంతరకర భాషను వాడుతున్నారు. ఒకవైపు ఇదంతా జరుగుతుంటే మన ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం మాత్రం దిశాసాలియన్ కేసు వంటి అప్రాధాన్యమైన అంశాలను తెరపైకి తీసుకొస్తున్నారు. ఛత్రపతి శివాజీని అవమానపరిచిన గవర్నర్‌కు వ్యతిరేకంగా దర్యాప్తు జరిపించేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా తాను కోరుతున్నానని, ఆ పనిని వారెందుకు చేయలేకపోతున్నారని ఎంపి సంజయ్‌రౌత్ ప్రశ్నించారు. ఇటీవల ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ గురించి గవర్నర్ కోష్యారీ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. మహారాష్ట్రలో ఓ దేవుడిలా గౌరవించే మరాఠ వీరోచితరాజు ఛత్రపతి శివాజీ ఆలోచనలు, ఆశయాలు ప్రస్తుత సమాజానికి పనికిరావని, అవి పాతబడిన సిద్ధాంతాలని గవర్నర్ చేసిన ప్రకటనను విపక్షాలు తప్పుబట్టాయి. అలాగే 2015లో ఆత్మహత్యకు పాల్పడిన థానే బిల్డర్ సురాజ్ పర్మార్‌కు చెందిన డైరీలోని అంశాలపై దర్యాప్తు చేపట్టేందుకు అధికార పార్టీ ప్రభుత్వం తప్పకుండా సిట్‌ను ఏర్పాటు చేయాలని సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. పర్మార్ డైరీలో ఉన్న సంకేత భాషలోని పేర్లు ఎవరివో తమకు తెలుసని, దానిపై ప్రభుత్వం ఎందుకు సిట్ ఏర్పాటు చేయడంలేదని ఆయన అన్నారు.



## రాముడినుంచి సీతను వేరుచేసిన బిజెపి

### జైశ్రీరాం నినాదంపై రాజస్థాన్ సిఎం గెహ్లాట్ ఎద్దేవా



**జైపూర్, డిసెంబరు 25:** భారతీయ జనతాపార్టీ జైశ్రీరామ్‌నినాదంతో రాముడి నుంచి సీతను వేరుచేసిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఎద్దేవా చేసారు. రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర సందర్భంగా బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు చేసిన జైసియారామ్ నినాదాలను ఆయన గుర్తుచేసారు. జైసియారామ్‌బోలో అని మాత్రమే నినాదాలు చేస్తున్నారని, ఎప్పుడైతే వారు జైసియారమ్ అని అన్నారో ప్రజలనుంచి స్పందన వచ్చిందని, వారు పురాణాల్లోని సీతను రాముడినుంచి వేరుచేసారని విమర్శించారు. దీన్నిబట్టి ప్రజలకు కూడా బిజెపి విభజన రాజకీయాలు ఏమిటో అర్థం అయిందని గెహ్లోత్ అన్నారు. జైశ్రీరామ్‌నినాదంచేస్తూ బిజెపి ప్రజలను రెచ్చగొడుతూ భయాన్ని కూడా కలిగిస్తోందన్నారు. రాహుల్‌గాంధీ మహాత్మాగాంధీ సిద్ధాంతాలు ఆలోచనలను అనుసరిస్తారని, ఆయన భయాన్ని ప్రేమతోనే జయిస్తారని అన్నారు. ఆదివారం జైపూర్‌లో 108 అంబులెన్స్ సేవలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మొత్తం 167కొత్త అంబులెన్స్‌లను ఆయన ప్రారంభించారు. వైద్య ఆరోగ్యమంత్రి పరసాది లాల్ మీనా జలవనరులమంత్రి డా. మహేష్‌జోషి, సాంకేతికవిద్యాశాఖమంత్రి డా.సుభాష్ గార్గ్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.రాహుల్ తన జోడో యాత్ర ద్వారా ప్రజల్లో ప్రేమ, అభిమానం, శాంతిసామ రస్యాలు, సోదరభావాన్ని వ్యాప్తిచేస్తున్నారని అన్నారు. అయితే బిజెపికులం, మతం ఆధారంగా ఎన్నికల్లో గెలిచిందని పార్టీలతోపాటు ప్రజలకు కూడా అర్థం అయిందని అన్నారు. బిజెపి ఆరఎస్‌ఎస్‌లు హిందూత్వానికి తామే జ్యోతిప్రకాశకులమని చెపుతారని ఇతరులు ఆపేర్లకు అంతగా ఇష్టపడరని ఆయన అన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యపథకం కంటే రాజస్థాన్‌లోని చిరంజీవి ఆరోగ్యస్కీం ఎంతోమెరుగ్గా ఉందన్నారు. సోషియో ఎకనమిక్ సర్వేలో కవర్ అయినవారికి మాత్రమే ఆయుష్మాన్ భారత్ వర్తిస్తుందని, రాజస్థాన్ చిరంజీవి యోజన అన్నివర్గాలకు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈస్కీంను ప్రైవేటు ఆసుపత్రులకు కూడా వర్తింప చేస్తోందని గెహ్లోత్ అన్నారు.

## జడ్జిల పదవీవిరమణ వయసు పెంపుపై ప్యానెల్‌ముందుకు న్యాయశాఖ నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తుల పదవీవిరమణ వయసును పెంచడం వల్ల పనితీరు సక్రమంగాలేని న్యాయమూర్తుల సర్వీసును కూడా పొడిగించినట్లవుతుందని దీనివల్ల ఇతర ప్రభుత్వ ఉద్యోగులపైనా ప్రభావం పడుతుందని, ఇదేవిధమైన డిమాండ్లు ఎదురవుతాయని న్యాయశాఖ పార్లమెంటరీ ప్యానెల్‌కు నివేదించింది. అత్యున్నతస్థాయి న్యాయవ్యవస్థలో జడ్జిల పదవీవిరమణ వయసును పొడిగించడం అనేది పారదర్శకంగాను, బాధ్యతా యుతంగాను ఉండాలని, ఉన్నతస్థాయి వ్యవస్థలో నియామకాల్లోకూడా పారదర్శకత ఉండాలనిసూచించారు. గడచిన జులైనెలలో న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు పార్లమెంటులో మాట్లాడుతూ న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. బీహార్ మాజీ డిప్యూటిసిఎం, రాజ్యసభ సభ్యుడు సుశీల్ మోడీ అధ్యక్షతన ఉన్న పార్లమెంటరీప్యానెల్‌ముందు న్యాయశాఖ ఇందుకు సంబంధించి ఒక నివేదికను అందచేసింది. అలాగే న్యాయశాఖ కూడా ప్యానెల్‌కు నివేదిక ఇచ్చింది. న్యాయవ్యవస్థ ప్రక్రియలు, సంస్కరణలు, హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంపు ఇతరత్రా అన్ని అంశాలతోకూడిన నివేదికను ఇచ్చింది. కొన్ని అనర్హమైన కేసులకు కూడా ఈ పదవీవిరమణ వయసు వర్తిస్తుందని, పనితీరు సక్రమంగా లేని, అనుకున్నస్థాయిలో పనితీరు లేనివారికి సైతం ఈ పదవీవిరమణ పెంపు వర్తిస్తుందని దీనివల్ల వ్యవస్థపై ప్రభావం పడుతుందని వివరించింది. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇదే డిమాండ్‌తో ముందుకు వస్తారని ఆందోళన వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థలో పెండింగ్‌కేసులను తగ్గించడం, పారదర్శకత పెంచిన విధానం ఆధారంగానే రిటైర్‌మెంట్



వయసును పొడిగించాలని సూచించింది. అంతేకాకుండా జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీచేయడంద్వారా కేసులపెండెన్సీని తగ్గించి పారదర్శకతను పెంపొందించిన తర్వాతనే పదవీవరమణవయసు పెంపును పరిశీలించాలని న్యాయశాఖ తన నివేదికలో వివరించింది. న్యాయమూర్తుల పదవీవయసు పెంపు ప్రతిపాదనలు అనేవి జలపాతం లాంటివని, కేంద్ర, రాష్ట్రాలు, ప్రభుత్వరంగసంస్థలు, కమిషన్లు ఇతర సంస్థల ఉద్యోగులుసైతం ఇదే డిమాండ్ లేవదీస్తారని, అందువల్ల సమగ్ర పరిశీలన తర్వాతనే ఈ అంశం నిర్ణయించాల్సి ఉంటుందని న్యాయశాఖ చెప్పింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లు, న్యాయమూర్తులు 25 హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల పదవీవిరమణ వయసు 62 సంవత్సరాలుగా ఉంది. రాజ్యాంగంలోని 114వ సవరణబిల్లును 2010లో పార్ల మెంటులో ప్రవేశపెట్టి రిటైర్‌మెంట్ వయసు హైకోర్టు న్యాయమూర్తులకు 65 ఏళ్లుగా ప్రతిపాదించారు. అయితే పార్లమెంటులో చర్చకు రాకపోవడంతో 15వ లోక్‌సభలోనే ఆ బిల్లు మురిగి పోయింది.

## జైలులో సత్యేందర్‌జైన్‌ను కలిసేందుకు అనుమతి నో

### సెల్‌లో కుర్చీటేబుల్‌కూడా తొలగించిన జైలు అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు అయి ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్న ఆప్ మంత్రి సత్యేందర్‌జైన్‌కు గడచిన 15 రోజులనుంచి సందర్శకులను అనుమతించడంలేదు. ఆయన సెల్‌లో ఉన్న టేబుల్,కకుర్చీ వంటివికూడా తొలగించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా నియమించిన కమిటీ అందచేసిన నివేదిక సిఫారసుల ప్రకారం జైలు అధికారులు చర్యలు తీసుకున్నారు. జైన్ ఉంటున్న సెల్‌లో సపర్యలు చేయించుకుంటున్న సిసిటివి విడియోలు లీక్‌కావడం, సందర్శకులను బయటినుంచి ఆయన్ను కలిసేందుకు అనుమతించడం వంటివి జరు గుతున్నట్లు కమిటీ వెల్లడించింది. అప్పటి జైలు అధిపతితో కుమ్మక్కు కావడం వల్లనే ఇదంతా జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. ఆనాటిజైలు అధిపతి సందీప్‌గోయల్‌పై క్రమశిక్షణ చర్యలుచేపట్టాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. సత్యేందర్‌జైన్‌కు జైలులో విఐపి సపర్యలు అందడంపై కమిటీ అభ్యంతరం వ్యక్తంచేసింది. సత్యేందర్‌జైన్‌కు సంబంధించిన విడియోలను పదేపదే లీక్‌చేయడం ఒక కుట్ర అని ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపరంగా బిజెపికి ఎంతో లాభిస్తుందని ఇలా కుట్రలుచేసారని ఆప్ ఆరోపించింది. ఈ విడియోలుఅన్నీ ఫిజియోథెరపీ, ఇంట్లో తయారుచేసిన భోనం వంటివి డాక్టర్లు, కోర్టులు కూడా క్లియర్‌చేసాయని ఆప్ వెల్లడించింది. తన పార్టీకి ఎన్నికల్లో అప్రతిష్ట తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ విడియోలు లీక్‌చేసారని ఆప్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌సైతం పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంత్రిగాఉన్న సత్యేందర్‌జైన్‌ను అరెస్టుచేసింది. నాలుగుకంపెనీల ద్వారా సొమ్మును లాండరింగ్ చేసినట్లు ఇడి అభియోగాలు నమోదు చేసింది.

# ఐఎన్‌టియుసి వర్గపోరుపై హైకమాండ్ ఫోకస్

### ఐదుగురుసభ్యులతో ప్యానెల్ నియామకం

### ఫిబ్రవరిలో మూడురోజులు ఐఎన్‌టియుసి ప్లీనరీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:**అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇపుడు సంస్థాగత అనుబంధ విభాగాలపై ఫోకస్ పెట్టింది. పార్టీ కార్మిక విభాగం ఐఎన్‌టియుసిపై ఎక్కువ దృష్టిసారించింది. ప్రత్యేకించి ప్రస్తుత అధ్యక్షుడు సంజీవరెడ్డి, జార్ఖండ్ మాజీ ఎంపి సిఎస్‌దూబె వర్గాలమధ్య నడుస్తున్న కోల్డ్‌వార్‌పై నిఘా పెంచింది. ఐఎన్‌టియుసి కోసమే కాంగ్రెస్ హైకమాండ్ తారిక్ అన్వర్ అధ్యక్షతన ఐదుగురుసభ్యుల కమిటీని నియమించింది. ఉత్తరాఖండ్ మాజీ సిఎం హరీశ్‌రావత్; ఎంపిలు కె మురళీధరన్, రాజమణి పటేల్, మాజీ ఎంపి ఉదిత్‌రాజ్‌లు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సీనియర్‌నేత దిగ్విజయ్‌సింగ్‌లు మాజీ అధ్య క్షురాలు సోనియాగాంధీకి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈనిర్ణయం తీసుకు న్నట్లు పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. అంతే కాకుండా ఐఎన్‌టియుపిలో సంజీవరెడ్డి, మాజీ ఎంపి సిఎస్‌దూబెల మధ్య నడుస్తున్న ముఠాపోరును కూడా పరిశీలించింది. సభ్యత్వరికార్డులు పరిశీలిం చడం, ఈ రెండు వర్గాలపరిధిలో ఎన్ని సంఘాలు అనుబంధంగా వచ్చాయన్నది పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎఐసిసి ఇప్పటివరకూ సంజీ వరెడ్డి నాయకత్వంలోని ఐఎన్‌టియుసినే గుర్తించిందని వేణుగోపాల్ వివరించారు. ఇప్పటివరకూ ఐఎన్‌టియుసివ్యవహారాలపై ఈకమిటీ దృష్టిపె డుతుందని,





అద్యయన నివేదికను అధ్యక్షుడికి అందచేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అయినా రెండు వర్గాలమధ్య విభేదాలను పరిష్కరించుకోవాలని ఒకరిపై ఒకరు నమోదు చేసుకున్న కేసులు విత్‌డ్రాచేసుకోవాలని వేణుగోపాల్ సూచించారు. అలాగే ఐఎన్ టియుసి నాయకత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 22,23,24 తేదీల్లో ఐఎన్‌టియుపి ప్లీనరీ నిర్వ హించనున్నారు. రాష్ట్రస్థాయిలో ఇందుకు సంబంధించి సదస్సులు నిర్వహిస్తున్నారు. కేరళరాష్ట్ర కన్వెన్షన్ ఇదుక్కిలోని తెక్కడిలో ఈనెల 21,22 తేదీల్లో నిర్వహించారు. జాతీయ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్ ఈసద స్సులోనే ఐఎన్‌టియుసి విబాగాన్ని ఎఐసిసి పట్టించుకోవడంలేదని తారిక్ అన్వర్‌దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం కేంద్రంలోనడుస్తున్న ప్రభుత్వమే కొనసాగితే ఇక ప్రభుత్వరంగంలో ఒక్కపరిశ్రమకూడా నిలవదని చంద్రశేఖర్ ఆరోపించారు. కేవలం ఐఎన్‌టియుసి ఒక్కటేకాదు దేశంమొత్తం ఉద్యోగులు కార్మికులుసైతం దృష్టిసారించాలని ఆయన సూచించారు. నాలుగకోట్లమంది కార్యకర్తలున్న అతిపెద్దట్రేడ్‌యూనియన్ ఐఎన్‌టియుసి అని ఈదేశ సార్వభౌమత్వం, రాజ్యాంగపరిరక్షణకు కీలకపాత్రపోషించేసత్తా ఉందని ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

## 26యేళ్లకే 21 పెళ్లిళ్లు: తమిళనాడులో నిత్యపెళ్లికొడుకు అరెస్టు

**చెన్నై:** పట్టుమని 30 ఏళ్లుకూడా నిండని ఒక యువకుడు 21 పెళ్లిళ్లు ఒకరికి తెలియకుండా ఒకరిని చేసుకుని చివరకు కటకటాల పాలయ్యాడు. కేవం 26 ఏళ్లవయసులోనే ఈ రికార్డుసాధించినట్లు గర్వపడుతున్న ఈడిని తమిళనాడుపోలీసులు కటకటాల వెనక్కినెట్టారు. తంజావూర్‌జిల్లా రామనపూడికి చెందిన కార్తీక్‌రాజా మార్చినెలలో రాణి అనే యువతిని పెళ్లిచేసుకున్నాడు. కట్నం కింద ఐదెకరాల భూమి, బంగారంతోపాటు లక్షన్నర నగదు కార్తీక్‌కు ఇచ్చారు. ఇచ్చిన కట్నం మొత్తం తీసుకుని కార్తీక్ జంప్ అయ్యాడు. దీనితో భార్య రాణిపోలీసులకు ఫిర్యాదుచేసింది. రంగంలోకి దిగిన పోలీసులు కార్తీక్‌ను గాలించి పట్టుకుని విచారించిన పోలీసులు విస్తుపోయారు. కార్తీక్‌రాజాకు రాణితోసహా ఇప్పటివరకూ 21 పెళ్లిళ్లు జరిగినట్లు వెల్లడి అయింది. విలాసజీవితానికి అలవాటుపడి డబ్బులకోసమే ఈమార్గం ఎంచుకున్నట్లు చెప్పాడు. పెద్దపెద్ద ఉద్యోగాలుచేస్తున్నట్లు చెపితే పెళ్లి చేసుకున్నా భారీ కట్నం ఇస్తారని ఆ కట్నంతో ఎంజాయ్‌చేయచ్చనిభావించిన కార్తీక్‌రాజా ఈ మెగాప్లాన్‌తో ఎంజాయ్‌చేయసాగాడు. పెళ్లయిన తర్వాత ఒక్కోభార్యవద్ద కనీసం ఐదునెలలుకూడా ఉండేవాడుకాదు. మొత్తం 13 జిల్లాల్లో 21 పెళ్లిళ్లు చేసుకున్నట్లు తేలింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలో పెళ్లిచేసుకున్న 20 మంది భార్యలు కూడా పోలీసులకు ఫిర్యాదుచేసారు. అందరి ఫిర్యాదులను స్వీకరించిన విచారణచేస్తున్న పోలీసులు నిత్యపెళ్లికొడుకువద్ద ఓ ఆడికారుమాత్రమే ఉందని, బంగారం, నగదు నట్రా ఏమి లేవని తేల్చారు.

## ఇనుప తుక్కు డీలర్ దంపతుల హత్యలో మాస్టర్‌మైండ్ 12 యేళ్ల మైనర్



**ఘజియాబాద్, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో దోపిడీ దొంగతనంతోపాటు ఇద్దరు వయోవృద్ధ దంపతులను చంపిన కేసులో పోలీసులు 12 ఏళ్ల బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టుచేసారు. గతనెల 22వ తేదీ 60 ఏళ్ల ఇబ్రహీం అనే ఒక తుక్కుడీలర్ తన ఇంట్లోనే చనిపోయినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆతని భార్య హజ్రా కూడా ఖాళీస్థలంలోని ఒక బాత్‌రూమ్‌వద్ద అచేతనంగా పడి ఉంది. ఆమె కంఠంచుట్టూ ఒక వస్త్రాన్ని చుట్టి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దొంగతనం హత్యకు ఒక 12 ఏళ్ల బాలుడు మాస్టర్‌మైండ్ అని తెలుసుకని పోలీసులు నివ్వెరపోయారు. ఈబాలుడు గతం నుంచే దంపతులు ఇద్దరికీ తెలుసునని మరో ముగ్గురిని కలుపుకుని ఇంటిని దోపిడీ చేయాలని పథకం వేసాడు. తుక్కు విక్రయం ద్వారా ఇబ్రహీం భారీ ఎత్తున సొమ్ములు కూడబె ట్టాడన్న భావనతో వీరు అంతా కలిసి దోపిడీ చేయడంతోపాటు ఈదం పతులను హత్యచేసారు. ఈ బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేసారు. మంజేశ్, శివమ్ అనే ఈ ఇద్దరితోపాటు మైనర్ బాలుడు కూడా ఉన్నాడు. నాలుగో నిందితుడు సందీప్ పరారీలో ఉన్నాడు. అంతేకాకుండా వీరినుంచి 12 వేలరూపాయలు, ఒకమొబైల్‌ఫోన్, బంగారుగొలుసును స్వాధీనం చేసుకున్నట్లు ఘజియాబాద్ సీనియర్‌పోలీస్ అధికారి ఇరాజ్ రాజా వెల్లడించారు.




## పెళ్లికి నిరాకరించిందని నడిరోడ్డుపై దాడి

**భోపాల్, డిసెంబరు 25:** తనను పెళ్లిచేసుకోడానికి నిరాకరించిందని 19 ఏళ్ల యువతిని ఒక యువకుడు నడిరోడ్డుపైనే అత్యంత పాశవికంగా దాడిచేసి పిడి గుద్దులు కురిపించాడు. అంతటితో ఆగకుండా ఈ దృశ్యాన్ని తనమిత్రునితో విడియో షూట్‌ఛేయించాడో ప్రబుద్ధుడు. పిడిగుద్దులు, జట్టుపట్టి ఈడ్చుకుని వెళ్లడం, కాలితో బలంగా తన్నిన కారణంగా ఆయువతి రోడ్డుపక్కనే స్పృహ తప్పి పడిపోయింది. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమా చారం అందించడంతో వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్పించి కేసు నమోదుచేసారు. దాడికపాల్పడిన ఘనుడు, ఆతడి మిత్రునిపై కేసులు నమోదుచేసారు. మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలోని మౌగంజ్ ప్రాంతంలో ఈసంగటన చోటుచేసుకుంది. ఈదాడికి పాల్పడిన పంకజ్ త్రిపాఠిని ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌నుంచి అదుపులోకి తీసుకుని అరెస్టుచేసారు. అలాగే సంఘటనలో విడియోతీసిన ఆతడి మిత్రుడిని కూడా అరెస్టుచేసి ప్రస్తుతం వారిని ఇంటరాగేట్ చేస్తున్నారు. ఈ యువతి తనను పెళ్లిచేసు కోడానికి నిరాకరించిందని, ఆమె కుటుంబం మాపెళ్లిన అంగీకరించలేదని అందువల్లనే తనకు కోపం వచ్చిందని నిందితుడు చెప్పాడు. ఇద్దరిమధ్య ఏదో వివాదం నడుస్తోందని, అందువల్లనే ఈ యువకుడు ఈమెను విపరీతంగా కొట్టాడని, స్పాట్‌లో ఉన్న ప్రజలు తమకు సమాచారం ఇచ్చారని, స్పాట్‌కు వెళ్లేసరికి ఆయువతి పడిపోయి ఉందని, వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్సచేయించిటన్లు అదనపు ఎస్‌పి అనిల్ సోంకార్ తెలిపారు. ఈ వ్యక్తి మౌంగంజ్‌పట్టణంలోని ఢేరా గ్రామానికి చెందినవాడని, ఆయువతి మరొక ప్రాంతంలో తల్లితండ్రులతో కలిసి ఉంటున్నదని చెప్పారు. వైరల్ అయిన విడియో ఆధారంగా పోలీసులు కేసులునమోదుచేసారు. ఈ సంఘటనను దాడిని విడియోతీసిన వ్యక్తిపై ఐటి చట్టం ప్రకారం కేసునమోదుచేసినట్లు అదనపు ఎస్‌ఫి తెలిపారు.

## అటల్‌బిహారీ అంటేనే అజాతశత్రువు: మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్

**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి అజాతశత్రువు అని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేర్కొన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో రాజ్యాంగ నిర్మాత బిఆర్‌అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించడమేకాకుండా, బిజెపి మనుస్మృతి ఆధారంగా పనిచేయదని కేవలం భిమ్‌స్మృతి లేదా భారతీయ రాజ్యాంగ విధానాలకు అనుగుణంగా నడుస్తుందని గర్వంగా చెప్పిన వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. బిజెపి అంటే ఒక ప్రత్యేక విభాగం లేదా వర్గానికి చెందినపార్టీ అన్న అపప్రథను అటల్‌జీ తొలగించారని ఆయన సిద్ధాంతాలు ఆలోచనలే ఇందుకు కారణమని కోవింద్ అన్నారు. రామ్‌నాథ్‌కోవింగ్ అటల్‌బిహారీ వాజ్‌పేయి స్మారక ఉపన్యాసం చేసారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఇండియా ఫౌండేషన్ ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన



పాల్గొనిప్రసంగించారు. సుపరిపాలనతోనే సామాజిక సాధికారత సాధ్యం అవు తుందని చాటిచెప్పారని, ఆయన హయాంలో సంక్షేమంలో పారదర్శకత సుపరి పాలనకు నాంది పలుకుతుందన్న ఏకైక ధృక్పథంతో నడిచేవారన్నారు. మాజీ ప్రధాని ఒక రాజకీయ వేత్త, కవి, భయంలేని వ్యక్తి అని, సానుభూతి తత్వం మెండుగా ఉన్న ప్రముఖుడని, అన్నింటికంటేముఖ్యంగా శతృవులే లేని అజాతశతృవు అని ఆయన కొనియాడారు.

# మద్యం బానిసలకు పిల్లల్ని ఇవ్వకండి

### మద్యానికి బానిసైన తన కుమారుడి విషాదగాథను గుర్తు చేసిన కేంద్రమంత్రి కౌశల్‌కిశోర్

**లక్నో, డిసెంబర్ 25:** మద్యానికి బానిసైన ఓ అధికారికంటే రిక్షా కార్మికుడు లేదా కూలీ..పెళ్లి కొడుకుగా మంచి ఎంపిక అని కేంద్ర గృహనిర్మాణశాఖ సహాయ మంత్రి కౌశల్‌కిశోర్ అన్నారు. తమ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లను మద్యానికి బానిసైనవారికి ఇవ్వొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లంభువా అసెంబ్లీ నియోజకవర్గంలో మద్యం అలవాటు విముక్తిపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. మద్యానికి అలవాటైనవారి జీవితకాలం చాలా తక్కువని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి తనకు వ్యక్తిగతంగా ఎదురైన విషాద సంఘటనను గుర్తు చేశారు.'' నేను ఒక ఎంపీగా, నా భార్య ఓ ఎమ్మెల్యేగా ఉండి కూడా మద్యానికి అలవాటైన మా కుమారుడి ప్రాణాలను కాపాడుకోలేకపోయాం. అలాంటప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? అని ఆయన అన్నారు.'' మా కుమారుడిని డి అడిక్షన్ కేంద్రంలో చేర్పాం. ఆ చెడు అలవాటు మానేస్తానని భావించి..ఆరు నెలలకే అతడు పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ తాగడం మొదలుపెట్టాడు. చివరకు రెండేళ్ల క్రితం చనిపోయాడు. అప్పుడు అతని కుమారుడి వయసు కేవలం రెండేళ్లే అని మంత్రి వాపోయారు. నేను నా కుమారుడిని రక్షించుకోలేకపోయా..దాంతో అతడి భార్య ఏకాకిగా మారింది. మీరు మీ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లకు ఇలాంటి పరి స్థితి రాకుండా కాపాడండి అంటూ మంత్రి కౌశల్‌కిశోర్ విజ్ఞప్తి చేశారు. మద్యానికి బానిసలై ప్రపంచంలో యేటా 20 లక్షలమంది చనిపోతున్నారని ఆయన గుర్తు చేశారు. 80 శాతం క్యాన్సర్ మరణాలకు పొగాకు, సిగరెట్లు, బీడీల అలవాటే కారణమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితులను కాపాడేందుకు డీ అడిక్షన్ కార్యక్రమాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని మంత్రి కౌశల్‌కిశోర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లోనూ దీనిపై అవగాహన కలిగించాలని సూచించారు.



## హిమాచల్ అసెంబ్లీ బిజెపి నేతగా జైరామ్‌ఠాకూర్

### మాజీ సిఎంను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి ఎమ్మెల్యేలు

**సిమ్లా, డిసెంబరు 25:** హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన జైరామ్‌ఠాకూర్ బిజెపి శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఠాకూర్ అసెంబ్లీలో ఇకపై విపక్షనేతగా కొనసాగుతారు. హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపినుంచి కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలుచేపట్టినసంగతి తెలిసిందే. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో 40 స్థానాలను గెలుచుకుంది.బిజెపి 25 స్థానాలకు పరిమితం కాగా స్వతంత్రులు మూడుస్థానాల్లో గెలిచారు. ఠాకూర్ 24 మంది బిజెపి ఎమ్మెల్యేలు మద్దతివ్వడంతో ఏకగ్రీవంగా విపక్షనేతగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ కమిటీ అధిపతి సీనియర్ పార్టీనాయకుడు



మంగళ్‌పాండే ఠాకూర్ ఎన్నికను ప్రకటించారు. బిజెపి ఎమ్మెల్యేలంతా సమా వేశం అయి విపక్ష నేత ఎన్నికపై చర్చలుజరిపారు. ఠాకూర్‌తో పాటు రాష్ట్ర బిజెపి చీఫ్ సురేష్ కశ్యప్, రాష్ట్ర బిజెపి ఇన్‌ఛార్జి, కోఇన్‌ఛార్జి అవినాశ్‌రాయ్ ఖన్నా, సంజయ్ టాండన్, కేంద్రపరిశీలకులు వినోద్ తావ్డాలు కూడా ఈ సమా వేశంలో పాల్గొన్నారు. జైరామ్‌ఠాకూర్ సేరజ్‌స్థానంచి అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు.

## 66.17 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

### 66.85 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 25:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 2.63 లక్షలకేసులు వెలుగులోకి రాగా మొత్తం కరోనా బాదితులు 66.17 కోట్లకుపెరిగారు. అలాగే మరణాలుకూడా 66.85 లక్షలకు పెరిగాయి. మరో 38,776 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.,41కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.24కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 19.78 లక్షలమందిచనిపోయారు. మరో 7854 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9422 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.54 కోట్లమందికి వైరస్‌సోకి 15.09 లక్షలమందిచనిపోయారు. మరో 10,301 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.09 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.65 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.40 లక్షలమందిచనిపోయారు. మరో 10,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.40 కోట్లవరకూ నమోదుకాగా మరో 12.22 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులు వెలుగులోకిరాగా 2.58,321 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయితే మరో 4,44,448 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 23,196మందిచనిపోయారు. రికవరీలు 1.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,270మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించి ఆదేశాలను అప్రమత్తం చేసింది.

# అణుశక్తి దేశంగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని వాజ్‌పేయిదే

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



అటల్ బీహరీ వాజ్‌పాయ్ జయంతి.జాతీయ సుపరిపాలనా దినోత్సవంతో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా భారతదేశానికి అణుశక్తి దేశంగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని అటల్ బీహరీ వాజ్‌పాయ్‌దని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.సంపన్నదేశాలు, అధిప త్యశక్తులు అభ్యంతరాల నడుమ దేశంలో అయిదు అణుపరీక్షలను నిర్వహించిన ఘనత ఆయనద న్నారు.భారత్ శాంతి కాముక దేశమనైప్పటికి, శత్రుదేశాలకు దీటుగా సమాధానం చేప్పే అణు శక్తి సంపద ఉందనే విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.నాలుగు ప్రధాన నగరాలను కలుపుతూ ఆయన హైస్పీడ్ రహదారులను ఏర్పాటు చేసారన్నారు.దివంగత భారత మాజీ ప్రధాని అటల్‌బీహరీ వాజ్‌పాయ్ జయంతిని రాజ్ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వ హించారు. తొలుత వాజ్‌పాయ్ చిత్రపటానికి గవర్నర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దర్భారు హలులో జరిగిన సమావేశంలో గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ వాజపాయ్ జయంతి సందర్భంగా సుపరిపాలనా దినోత్సవం దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా జరుపుకోవడం గొప్పవిషయమన్నారు. వాజ్‌పేయ్ దైర్యవంతమైన చర్యలు ఫలితంగా ప్రవాస భారతీయులు గర్వం గా.గౌరవంగా జీవిం చగలుగుతున్నా మన్నారు. అణుపరీక్షల తరువాత పశ్చాత్తాపం పొందిన పెద్దశక్తులు ప్రపంచసమస్యల పరిష్కారానికి భారత దేశాన్ని ఆహ్వానించాయన్నారు.భారత్‌దేశం ఏ దేశంతో యుద్ధం చేయదని,ఇతర దేశాలు దాడికి వస్తే గట్టిగా తిప్పి కొట్టగలమని ఆయన ప్రపంచదేశాలకు తన నిర్ణయంతో స్పష్టం చేసారన్నారు.వాజ్‌పేయ్ స్ఫూర్తితో తమ ప్రభుత్వంలో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందిస్తూ వారికి అవగాహన కల్పించడానికి కృషిజరుగుతుందన్నారు.

సమాజంలో అవినీతికి చోటు లేద న్నారు.ప్రతి ఒక్కరూ ఆనందం, గౌరవం,సమాన అవకాశాలతో జీవించే హక్కు ఉందని ఈ రోజుమనకు గుర్తు చేస్తుందన్నారు. దేశంలో 60 ఏళ్ళుదాటిన వారికి ఉచితంగా బియ్యం, గ్రామీణ రహాదారుల అభివృద్ధి ఆయన కృషి చేసారని తెలిపారు.సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి నారాయణస్వామి పలువురు మాజీ సైనికాధికారులు ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# భాషను ఆరాధిస్తున్న ఖ్యాతి తెలుగువారిదే

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభ ముగింపు సభలో జస్టిస్ ఎవి శేషసాయి



ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు సమావేశంలో మాట్లాడుతునన జస్టిస్ ఎవి శేషసాయి

**విజయవాడ,డిసెంబర్25,ప్రభాతవార్తప్రతినిధి:** భావస్వేచ్ఛా ప్రకటనకు మాతృభాషాధ్యయనం అవసరమని విజయవాడలో రెండురోజుల పాటు కొనసాగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో అభిప్రాయం వ్యక్తమైంది.మాతృభాషను నిర్లక్ష్యం చేస్తే ఆ జాతి నిర్వీర్యమవుతుందని ఈ సభలో పలువురు రాష్ట్రీ,ప్రవాస రాష్ట్ర,దేశాలకు చెందిన ప్రతినిధులు వ్యాఖ్యానించారు.ప్రతి అంశంలోను అవగాహన పెరగడానికి మాతృభాష సహకరి స్తోందనే సంఘటిత భావం సభలు వ్యక్తం చేసాయి. సమాజంలో పలు మార్పులు వస్తున్నం దున. మాతృభాష,సంస్కృతులకు ప్రమాదం పొంచి ఉందనే భావనతో పాటుగా వర్తమాన పరిస్థితులకు అనుగణంగా భాషను ఆధునీకరించాలనే భావం వ్యక్తమైంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుభాషను కాపాడు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో రాత్రి జరిగిన సమాపన సభలో డాక్టర్ మండలి బుద్ద ప్రసాద్ తన అధ్యక్షోపన్యాసంలో ఇతర భాషలను నేర్చుకోవడం తప్పుకాదని,అయితే తెలుగు అక్షరాలను నేర్చుకోవడం తప్పనే వాదన సరికాదన్నారు. స్వభాషను రక్షించుకుందాం,స్వాభిమానం పెంచుకుందా అనే నినాదంతో 5వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించామని వివరించారు.చరిత్రతో సహా అన్ని తెలుగులో జరగాలన్నారు.మండలి అనంతరం సభల ఉద్దేశాన్ని రచయితల సంఘం ప్రధా న కార్యదర్శి జీవీ పూర్ణచంద్ వివరిం చారు.ఆధునీక సాంకేతిక ంశాలను అందిపుచ్చుకుని తెలుగును ప్రపంచస్థాయి భాషగా నిలపాలని మహాసభయత్నమని తెలిపారు.ఈ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిజస్టిస్ శేషసాయి ప్రసంగిస్తూ భాషా జ్ఞానం భవిష్యత్తుకు మంచి మార్గద ర్శనమన్నారు.ఎందరో కళాకారులు,రచయితలు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు తెలుగునేల అని కొనియాడారు.జాతిన జాగృతం చేసిన. ప్రకృతిలో ఓలలాడించిన ఎందరో మహానుభావుల పుట్టినిల్లుగా మన తెలుభూమి నిలిచిందన్నారు. ఒక భాష పేరు మీద దేవుని రూపం వున్న భాషగా తెలుగుకు అరుదైన గౌరవం ఉందన్నారు. ఉత్తరాన పర్లకిమిడి నుంచి,దక్షిణాన కావేరి తీరం వరకు భాషా పునాదులే తెలుగుకు రక్షణఅన్నారు.అయినప్పటికి అలక్ష్యం సరికాదన్నారు. మాతృభాషను రక్షించుకోవడానికి అప్రమత్తంగా ఉండాలన్నారు. మాతృభాషను రక్షించుకోవడంలో అమ్మలు పాత్ర కీలకమైం దన్నారు.ఉపాధ్యాయులు భాషా పరిరక్షణలో కీలకమైన వారన్నారు.తన తెలుగు ఉపాధ్యాయులు చంద్రాజీ వేసిన విత్తనమే తెలుగుపై తనకు అత్యంత మక్కువను పెంచిందన్నారు. మహాత్మాగాంధీ అన్నట్లు ఏ జాతి తన భాష,సంస్కృతులను మరిచి పోతుందో,ఆ భాష మనుగడ ప్రశ్నార్ధంగా మారుతుందన్నారు.భాషను రక్షించుకోవడం ఎలా అనే అంశంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని తెలిపారు.ఇప్పటి పరిస్థితుల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. సాహిత్యం,సాంస్కృతిక రంగం.సామాజిక, చరిత్రరంగాలపై మార్పులు ప్రభావం స్పష్టంగా ఉన్న క్రమంలో మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో రచయితలు మౌనంగా ఉండకూడదన్నారు.సామాజిక విలువలను కాపాడుకుంటూ ,భాష,సంస్కృతి,దేశీయ కళలను రక్షించుకోవాలన్నారు.మన వ్యవహార సరళిలో అమ్మ భాషను మాట్లాడుకోవడంలో సరళత్వం ఉంటుందన్నారు.కన్నవారిని పరాయి భాషలో సంబోధించడం కన్నా,మన భాషలో పిలిస్తే ఎంతో నిండుగా ఉంటుందన్నారు. రచయితలు భాషా పరిరక్షణ ఉద్యమానికి పూనుకోవడం ప్రశంసనీయమన్నారు.భాషా ప్రయోజనంశాలను అనేకం జస్టిస్ శేషసాయి వివరించారు.ఆధునీకతకు అనుగుణంగా భాషా పరిణామాలు జరగడం మంచిదేనన్నారు.అయితే భాష విస్తృత ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సభా నిర్వహకుల్లో కీలక పాత్రను వహిస్తున్న మండలిని ఆయన అభినందించారు. ఆధునీక సాంకేతిక ఉపకరణాలతో తెలుగువాడకం పెరగాలన్నారు.ప్రఖ్యాత రచయితలు అందేశ్రీ.జొన్నావిత్తుల రామలింగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనుసరణగా డాక్టర్ గుమ్మా సాంబశివరావు అధ్యక్షతన సామాజిక మార్పులు, సాహిత్య ప్రక్రియలపై సదస్సు జరిగింది. ఆత్మీయ అతిధులుగా గంధం యాజ్ఞవల్క్య శర్మ,డాక్టర్ రాధశ్రీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.సభలు నేటితో ముగుస్తున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులను మండలి తదితరులు ఘనంగా సన్మానించారు.



నందిగామలో ఏన్టీఆర్ విగ్రహన్ని ఆవిష్కరించి,పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఏ జగన్

# రాజకీయాలకతీతంగా ప్రజలకు మంచిచేయాలన్నదే సిఎం జగన్ లక్ష్యం

## నందిగామలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ డాక్టర్ జగన్, ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్

## పట్టణంలో కీలక రహదారికి ఎన్టీఆర్ పేరు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు రాజకీయాలకతీతంగా మంచిచేయాల న్నదే సీఎం జగన్ లక్ష్యమని నందిగామ శాసన సభ్యులు డాక్టర మొండితోక జగన్మోహనరావు, ఆయన తమ్ముడు శాసనమండలి సభ్యుడు మొం డితోక అరుణ్‌కుమార్ స్పష్టం చేసారు.నందిగామ పట్టణంలో 14,15 ఆర్థిక సంఘం నిధులు రూ.1.38కోట్లతో సీఎం రోడ్డులో చేపట్టిన బీటీ రోడ్డు.కాలువల నిర్మాణం పూర్తయింది.ఈ రోడ్డుకు ఎన్టీఆర్ రోడ్డు అనే పేరు పెడుతూ మున్సిపాలిటీ తీర్మానం చేసింది.వైకాంగ్రెస్ అధికారంలో ఉన్న నందిగామ నియోజకవర్గంలో ఇప్పటి వరకు సీఎం రోడ్డుగా వ్యవహారంలో దారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరు పెట్టారు.ఇది ఒక విశేషం.ఆదివారం ఈ రోడ్డుపైలాన్, రహదారి చివరిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంఎల్ఏ,ఎంఎల్‌సీ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిని అర్పిం చారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ డాక్టర్ జగన్ మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి పథకాలపై రాజకీయం పడకూడదని సీఎం జగన్ ఎప్పటిక ప్పుడు ప్రజాప్రతినిధులను ఆదేశిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓటు వేసినవారు,వేయవారికి గెలిచిన ప్రజాప్రతినిధులు అండగా ఉండాలన్నా సీఎం జగన్ మార్గదర్శనంతోను,తమ ఆలోచనా విధా నాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో 14,15 ఆర్థిక సంఘం నిధులు రూ.1.38కోట్లతో సీఎం రోడ్డులో చేపట్టిన బీటీ రోడ్డు.కాలువల నిర్మాణం పూర్త యింది.ఈ రోడ్డుకు ఎన్టీఆర్ రోడ్డు అనే పేరు పెడుతూ మున్సిపాలిటీ తీర్మానం చేసింది. ఆదివారం ఈ రోడ్డుపైలాన్, రహదారి చివరిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంఎల్ఏ, ఎంఎల్‌సీ ఆవిష్కరించారు.ఈ ప్రాంతంలో పుట్టిపెరిగి,చదువుకున్న తమకు చిన్నప్పటి నుంచి పట్టణాభివృద్ధి ఇలా జరిగితే బాగుండననుకునే వాళ్ళమన్నారు.ఇప్పుడు తమకు తమ ఆలోచనలు అమలు చేసే అవకాశం దక్కిందన్నారు.తమ ఆలోచనలకు,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపడతామన్నారు.నందిగామ జిల్లాల్లో విద్యావంతుల పట్టణమన్నారు.రాజకీయంగా చైతన్యం కలిగి రాష్ట్రీయ,జాతీయ స్థాయిలో గుర్తింపు చెందిదన్నారు.ఆ దిశలో పట్టణంలో రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన విగ్రహాల్లో ఒకటిగా నిలిచే జాతిపిత గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇప్పటికే ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అందుబాటులోకి వచ్చిందన్నారు.ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్ సహకారంతో నందిగామ ఖ్యాతికి తగినట్లుగానే నవ నందిగామగా నిర్వహిస్తామన్నారు.తాము అయిదేళ్ళు ప్రతిపక్షంలో ఉన్నప్పటికి ఏనాడు తెలుగుదేశం చేపట్టిన పనులపై కోర్టుకు వెళ్ళి ఆపలే దన్నారు.

నందిగామ ప్రధాన రహదారుల కూడలికి జరుగుతున్న అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కోర్టుకు వెళ్ళి అడ్డంకులు సృష్టించిందన్నారు. తెలుగుదేశం పార్టీ విమర్శలు అధికార పార్టీని మంచి పనులు చేసే దిశలో ప్రోత్సహించాల న్నారు. బురద చల్లే విధంగా మాట్లాడటం తెలుగుదేశం పార్టీ కుసంస్కారానికి నైజానికి నిదర్శనమన్నారు.తెలుగుదేశం పార్టీలో ఏ నాడు ఏన్టీఆర్‌కు ఇంత గౌరవం ఇవ్వలేదన్నారు.పట్టణంలో అభివృద్ధికి సహకరిస్తున్న కమీషనర్ డాక్టర్ జయరామ్‌ను అభినందించారు. అధికార, అనాధికార ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఆదివారం క్రిస్మస్ సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన గుంటూరు, విజయవాడల్లోని చర్చిలు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి,రోమన్ కాథ్యలిక్,ప్రోటస్టెంట్‌లకు చెందిన వివిధ ప్రార్ధనాలయాల్లో నిన్నటి రాత్రి నుంచే వేకువ జాము వరకు క్రిస్మస్ ప్రార్ధనలు జరిగాయి,రాష్ట్రంలోని చర్చిలన్నింటిని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసారు.పలు చర్చిల్లో క్రీస్తు జనన ఘట్టాన్ని ఆవిష్కరించే దృశ్యాలతో కూడిన బొమ్మలను ఏర్పాటు చేసారు.మరియతల్లి క్రీస్తును తన పొత్తిళ్ళలో ఎత్తుకుని ముద్దాడుతున్న శిల్పాలను ఏర్పాటు చేసారు.క్రైస్తవ భక్తులు అర్ధరాత్రి నుంచే క్రీస్తు ఆలయాల్లో ప్రార్ధనలో నిర్వహించారు,అనేక ఆర్సీఎం చర్చిల్లోను,ఇతర డినామినేషన్‌ల మందిరాల్లోను దేవదూతగా శాంతాక్లాజ్ బహుమతులు ఇచ్చి ఆశీర్వచనాలు అందచేస్తు న్నారు. పర్వదినం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రీస్తు జననాన్ని తెలియచేసేలా చర్చిల్లో బొమ్మలు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి పులివెందుల సీఎస్ఐ చర్చిలో ప్రార్ధనలను నిర్వహించారు.హోంమంత్రి తానేటి వనిత,సమాచార శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్,జోగిరమేష్ తదితర మంత్రులు తమ నియోజకవర్గాల్లోని వివిధ చర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ,టిడిపి కార్యాలయాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. విజయవాడలోని పలు డినామినేషనులకు చెందిన క్రీస్తు మందిరాల్లో గుణదల మేరిమాతా ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, క్రీస్తు గీతాలను ఆలపించారు. కృష్ణాజిల్లా నందిగామలో ప్రార్ధనల కోసం ప్రార్ధనా మందిరాల ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాఘవాపురంలోని పురాతనచర్చిలో ప్రార్ధనలు జరిగాయి. కోటగిరి లంకలో ఆర్సీఎంచర్చిలో ఏర్పాటు చేసిన భారీ క్రిస్మస్ స్టార్ ఆకర్షణగా నిలిచింది. అన్నివర్గాల ప్రజలు ఏసుక్రీస్తును ప్రార్ధించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల మందిరాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు ప్రకాశంజిల్లాలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి.చీరాల,వేటపాలెం, పరుచూరు ప్రాంతాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది.విజయవాడ పాత బస్తీలోని సిఎస్ఐ చర్చిలోను,ఆర్సీఎంచర్చిలోను,నగరంలోని బాపిస్టు,ఎల్ఈఎఫ్ చర్చిల్లోను ప్రత్యేకంగా క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతపురం, కడప, కర్నూలు, ఉభయగోదావరి జిల్లాల్లోను,విశాఖ,శ్రీకాకుళం, విజయనగరం,గుంటూరు జిల్లాల్లోని ప్రసిద్ధ క్రైస్తవ ఆరాధనాలయాలు, ప్రార్ధనాస్థలాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. రాష్ట్రంలోని దాదాపు క్రైస్తవ దేవాలయాన్నింటిలోను క్రిస్మస్ సందడి వాతావరణం కన్పించింది

# నేపాల్ నూతన ప్రధానిగా నేడు 'ప్రచండ' ప్రమాణస్వీకారం



**కాఠ్మండ్, డిసెంబరు 25:** నేపాల్ నూతన ప్రధానమంత్రిగా సిపిఎన్..మావోయిస్ట్ సెంటర్ చైర్మన్ పుష్పకమల్ దహల్(ప్రచండ) సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ రాజ్యాంగంలోని అధికరణం 76, క్లాజ్ 2 ప్రకారం ప్రచండను ప్రధానిగా నియమిస్తున్నట్లు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రమాణం చేస్తారని అందులో పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలలోగా ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రావాలని అధ్యక్షురాలు అంతకుముందు ఆదేశించారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఏర్పాటుకు తనకు తగినంత మద్దతు ఉన్నదని తెలుపుతూ ప్రధాని కార్యాలయానికి ప్రచండ ఓ లేఖను అందించారు. ప్రచండకు మద్దతుగా అధ్యక్షురాలి కార్యాలయానికి సిపిఎన్.. యుఎంఎల్ చైర్మన్ కెపి శర్మ ఓలీ, రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ప్రెసిడెంట్ రవి లమిచానే,రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ చీఫ్ రాజేంద్ర లింగ్దెన్ వెళ్లారు. ప్రచండను ప్రధానిగా నియ మించాలని వారు వినతి పత్రం అందించారు. మొత్తం 275మంది సభ్యులున్న నేపాల్ ప్రతినిధుల సభలో ప్రచండకు 165 మంది మద్దతు తెలిపారు. వీరిలో సిపిఎన్.. యుఎంఎల్‌కు చెందిన 78మంది, సిపిఎన్..ఎంసికి చెందిన 32మంది, ఆర్ఎస్‌పికి చెందిన 20మంది, ఆర్‌పిపికి చెందిన 14మంది, జెఎస్‌పికి చెందిన 12మంది, జనమత్‌కు చెందిన ఆరుగురు, నాగరిక్ ఉన్ముక్తి పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులున్నారు. మాజీ ప్రధాని ఓలీ నివాసంలో జరిగిన సమావేశంలో ఈ పార్టీల నేతలంతా పాల్గొన్నారు. ప్రచండ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

# పవర్‌గ్రిడ్‌కు సైబర్ ముప్పు!


- ట్రాన్స్‌మిషన్ సిస్టంపై డేగ కన్ను
- ఇప్పటికే పలుమార్లు హ్యాకర్ల యత్నం
- అప్రమత్తమైన విద్యుత్ శాఖ
- అనుక్షణం తనిఖీ, పర్యవేక్షణ
- లోడ్ డిస్పాచ్ సెంటర్లకు మరిన్ని అధికారాలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** సైబర్ ఎటాక్‌ల నుండి కీలకమైన జాతీయ విద్యుత్ గ్రిడ్ ముప్పు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రధానంగా సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని ఏడు రాష్ట్ర కేంద్రాలతో పాటు, దేశంలోని కీలకమైన వివిధ ప్రాంతాల్లో విద్యుత్ పంపిణీ, గ్రిడ్ నియంత్రణను పర్యవేక్షించే బాధ్యతలను నిర్వర్తిస్తున్న పవర్ సంస్థలను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకోవడంతో కేంద్రం అప్రమత్తమైంది. దేశం మొత్తం మీద ఒకే గ్రిడ్ విధానాన్ని అమలు చేస్తుండడంతో ఏ మూలలో ఏదైనా సమస్య ఉంటే మొత్తం గ్రిడ్ వ్యవస్థ కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌మిషన్ సిస్టంపై జరుగుతున్న ఈ సైబర్ దాడులను ఎదుర్కోవడం పెద్ద సమస్యగా తయారైంది. దీన్ని అధిగమించేందుకు అప్రమత్తంగా ఉంటూ క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రం బలంగా విశ్వసిస్తోంది.

ఈ నేపథ్యంలో ఈ సైబర్ దాడులను పరిష్కరించేందుకుగాను పవర్ ట్రాన్స్‌మిషన్ సిస్టంను పరిరక్షించే దిశగా సైబర్ ఎటాక్‌కు చెక్ పెట్టాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నెట్‌వర్క్‌లో సైబర్ భద్రతను నిర్వహించడానికి జాతీయ గ్రిడ్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేందుకుగాను విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా నిబంధనలు రూపొందించింది. ఇందులో భాగంగా జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్‌కు కొన్ని అధికారాలను కల్పించాలని నిర్ణయించినట్లు మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. తద్వారా జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్ జాతీయ గ్రిడ్‌ను తనిఖీలు చేయడమే కాకుండా ఆదేశాలు కూడా ఇచ్చే అధికారాన్ని కట్టబెడుతోంది. జాతీయ గ్రిడ్ యొక్క రక్షణ, భద్రతను నిర్ధారించడానికి, దేశంలో విద్యుత్ వ్యవస్థకు సంబంధించి ఆర్థిక, సమర్థవంతమైన నిర్వహణ కోసం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌ను మరింత పటిష్టం చేస్తోంది. కాగా చైనా ప్రభుత్వ హ్యాకర్లు దేశంలోని పవర్ గ్రిడ్‌లను లక్ష్యంగా చేసుకుని గూఢచర్యానికి పాల్పడుతున్నారు. ఇప్పటికే గత డిసెంబరు, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, ఏప్రిల్ నెలలో నేషనల్ పవర్ గ్రిడ్‌పై సైబర్ దాడులు జరిగినట్లు కేంద్రం గుర్తించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన చైనా ప్రభుత్వ ప్రాయోజిత కమాండ్ అండ్ కంట్రోల్ సర్వర్‌ల నుండి భారతీయ లోడ్ డెస్పాచ్ సెంటర్లలోకి వచ్చి వెళ్లే డేటాను గుర్తించింది. పవర్ గ్రిడ్‌లతో పాటుగా, జాతీయ అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ, అంతర్జాతీయ లాజిస్టిక్స్ కంపెనీకి చెందిన దేశ అనుబంధ సంస్థల్లోనే కూడా హ్యాకర్ల సైబర్ దాడులకు గురైనట్లు కనుగొంది. భారత్ పవర్ గ్రిడ్‌లోకి చొరబడిన హ్యాకర్లు కీలక సమాచారాన్ని అపహరించినట్లు అనుమానాలు సైతం వ్యక్తమయ్యాయి. ఈ సైబర్ దాడుల విజయవంతం కాకపోయినా ప్రస్తుత పరిస్థితిల్లో ఎదుర్కోవాల్సిన అత్యవసరాన్ని గుర్తించిన కేంద్రం ఆ దిశగా అప్రమత్తం అయింది.

# నటి తునీషా శర్మ ఆత్మహత్య వెనుక లవ్ జిహాద్

## ● బిజెపి ఎమ్మెల్యే రామ్‌కదమ్



**ముంబయి, డిసెం బరు 25:** మహారాష్ట్ర టీవీ సీరియల్ నటి తునీషా శర్మ ఆత్మహత్య వెనుక లవ్ జిహాద్ కోణంపైనా దర్యాప్తు జరుగుతుందని బిజెపి ఎమ్మెల్యే రామ్‌కదమ్ తెలిపారు. ఆమె కుటుంబానికి నూటికి నూరుపాళ్లు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మహారాష్ట్రలో బిజెపి, శివసేన షిండే వర్గం సంకీర్ణ కూటమి అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమె సహ నటుడు షీజన్ మహమ్మద్‌ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమెను ఆత్మహత్యకు పాల్పడేలా ఖాన్ ఒత్తిడి చేశాడని కేసు నమోదైంది. 'అలీబాబా: దాస్తాన్ ఇ కాబూల్' టీవీ షో సెట్స్‌లో తునీషాశర్మ శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. మహారాష్ట్రలోని పాల్‌ఘర్ జిల్లా వాసాయిలో ఈ ఘటన జరిగింది. ఆమెను ఆత్మహత్యకు పాల్పడేలా ఖాన్ ప్రేరేపించినట్లు ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తునీషా, ఖాన్ మధ్య కొంతకాలంగా రిలేషన్ ఉన్నదని, 15 రోజుల క్రితం వారు విడిపోయారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ముంబయిలోని వాసాయి కోర్టు షీజన్ మహమ్మద్‌కు నాలుగు రోజుల పోలీస్ కస్టడీ విధించింది.

# భారత్‌తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాం

## చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ

**బీజింగ్, డిసెంబరు 25:** భారత్‌తో కలిసి పని చేసేందుకు చైనా సిద్ధంగా ఉందని ఆ దేశ విదేశాంగమంత్రి వాంగ్ యీ అన్నారు. 2020 నుంచి సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయని, వాటిని స్థిరంగా పరిష్కరించుకునేందుకు తమ దేశం కట్టుబడి ఉన్నదని వాంగ్ యీ అన్నారు. దౌత్య, సైనిక మార్గాల ద్వారా చైనా, భారత్‌లు నిరంతరాయంగా చర్చలు కొనసాగిస్తున్నాయని ఆయన తెలిపారు. భారత్‌తో మరింత స్థిరమైన సంబంధాల దిశగా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో ఇటీవల భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న సందర్భంగా చైనా ప్రకటనకు ప్రాధాన్యత ఉంది. సరిహద్దుల వద్ద యథాతథ పరిస్థితిని చైనా ఏకపక్షంగా మార్చాలని చూసిందని, ఆ చర్యలను భారత బలగాలు అడ్డుకున్నాయని తవాంగ్ ఘర్షణపై భారత్ ఇప్పటికే వివరణ ఇచ్చింది. ఆ పరిణామం తర్వాత ఈ నెల 20న చుశుల్..మోల్డో సరిహద్దు ప్రాంతంలోని చైనా భూభాగంలో 17వ విడత ఇరు దేశాల కోర్ కమాండర్లస్థాయి సమావేశం జరిగింది. అయితే, ఆ సమావేశంలో ఎలాంటి నిర్దిష్ట నిర్ణయాలు జరగలేదు. మధ్యంతర పరిష్కారంగా పశ్చిమ సెక్టార్‌లో ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలనపి ఇరు దేశాల సైనికాధికారులు నిర్ణయించారు.

## పౌష్టికాహార లోపంతో 1,52,524 మంది బాలలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో పోషకాహార లోపంతో 1,52,524 మంది పిల్లలు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 33 లక్షల మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వీరిలో తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లలు 17,76,902 మంది ఉండగా, పోషకాహార లోపంతో 15.46 లక్షల మంది ఉన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న కేటగిరీలో మహారాష్ట్ర, బీహార్, గుజరాత్‌లు అగ్ర స్థానంలో ఉన్నాయి. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల సంఖ్య 6,16,772 మంది ఉండగా, వీరిలో పోషకాహార లోపంతో 1,57,984 మంది, తీవ్ర పోషకాహార లోపంతో 4,58,788 మంది ఉన్నారు.

అలాగే రెండో స్థానంలో ఉన్న బీహార్‌లో మొత్తం 4,75,824 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,52,083 మంది తీవ్ర పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. మూడో స్థానంలో ఉన్న గుజరాత్‌లో 3,20,465 మందిలో తీవ్ర పోషకాహార లోపంతో 1,65,324 మంది, 1,55,101 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

ఇక తెలంగాణలో 1,52,524 మంది బాలలు పోషకాహార లోపంతో బాధ పడుతుండగా, వీరిలో 57,491 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 95,033 మంది పోషకాహార లోపంతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2,67,228 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,97,954 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 69,274 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

# పట్టణాభివృద్ధిలో అగ్రగామి

## మౌలిక సదుపాయాల కల్పనలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పట్టణీకరణ అనేక ఆర్థికాభివృద్ధి నడిపించే ఇంజన్‌గా ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం అతివేగంగా ఆర్థిక రూపాంతరణ చెందుతూనే దేశంలో శరవేగంగా పట్టణ రూపం దాలుస్తూ ఉన్న రాష్ట్రాలలో ఒకటిగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ జనాభాలో అత్యధిక పెరుగుదల నమోదవుతుంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రగతి ప్రణాళికాబద్ధంగా జరగాల్సిన అవసరాన్ని సిఎం కెసిఆర్ ఆదేశంలో ప్రస్తుత అవసరాలే కాకుండా భవిష్యత్తు అవసరాలను సైతం దృష్టిలో పెట్టుకుని కొత్త మున్సిపల్ చట్టాన్ని తీసుకుని వచ్చారు. పట్టణాలలో అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టింది. మున్సిపాలిటీలు, కార్పోరేషన్ పరిధిలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయిస్తుంది. తెలంగాణ రాష్ట్రం పట్టణాభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించి తద్వారా మెరుగైన సేవలను అందిస్తుంది.

### సమీకృత వెజ్- నాన్‌వెజ్ మార్కెట్లు

పట్టణ స్థానిక సంస్థలలో నివసించే ప్రజలకు తాజా కూరగాయలు, పండ్లు, పూలు, మాంసం ఉత్పత్తులు ఒకే స్థలంలో పరిశుభ్రమైన వాతావరణంలో లభించేలా సమీకృత వెజ్-నాన్ వెజ్ మార్కెట్లను నిర్మించాలన్న సిఎం కెసిఆర్ విజన్ మేరకు రూ.500కోట్లతో నిర్మాణాలను తలపెట్టింది. ఈ మార్కెట్‌ల నిర్మాణాల ద్వారా స్థానికంగా అభివృద్ధి అవకాశాలతో పాటు ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి. సులభంగా యాక్సెస్ చేయగల సైట్లలలో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వం 144 పట్టణ స్థానిక సంస్థలతో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ల నిర్మాణాలకు టెండర్లు పిలిచింది. ఏడు ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాగా 125 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి.

### వైకుంఠదామం

మరణించిన వారి అంత్యక్రియలు గౌరవప్రదంగా జరగాలని ప్రస్తుతం ఉన్న శ్మశాన వాటికలను మెరుగుపరిచి అదనపు సౌకర్యాలు కల్పించి వైకుంఠదామాలుగా అభివృద్ధి పరచాలని నిర్ణయించి 200 కోట్ల ఖర్చుతో నిర్మాణాలను




చేపట్టాలని 453 గ్రపంతాలను గుర్తించింది. ప్రస్తుతం 296 పనులు పూర్తికాగా 145 పనులు పురోగతిలో ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా వైకుంఠదామాల నిర్మాణంతో మరణించిన వారి బంధువులకు విశ్రాంతి తీసుకోవడంలో ఇబ్బందులు తొలగిపోయి దహ సంస్కారాలకు మంచి సౌకార్యలు ఏర్పాటు చేసింది. చనిపోయిన వారిని తీసుకుని వెళ్లేందుకు 138 పట్టణ స్థానిక సంస్థలకు 174 వైకుంఠరథాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

### మురుగునీటి నిర్వహణ

రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలతో 430కోట్ల రూపాయలు 139 ఫెసికల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు నిర్మించాలని సంకల్పించి 22 పనులు పూర్తిచేయగా, మరో 18 అతి త్వరలో పూర్తిఅవుతాయి. మిగిలిన 101 పురోగతిలో ఉన్నాయని మార్చి 2023 నాటికి పూర్తిచేసేలా పనులు జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో పారిశుధ్య నిర్వహణలో తెలంగాణ రాష్ట్రం స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2022-23 సంవత్సరానికి గానూ 19 అవార్డులను ఇండియా స్వచ్ఛ్ లీగ్ విభాగంలో మూడు అవార్డులు సొంతం చేసుకుని యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. టిఎస్ బిపాస్ చట్టం అమలులోకి వచ్చిన తరువాత పట్టణాల్లో ఇండ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం అయింది. స్థల విస్తీర్ణం 75 చదరపు గజాల వరకు ఉంటే, ఆ ఇంటి నిర్మాణానికి అనుమతి అవసరం లేదు. 75 గజాల విస్తీర్ణం ఉన్న వారు స్వీయ ధృవీకరణతో సింగిల్ విండో ద్వారా ఆన్‌లైన్ అనుమతులు పొందవచ్చు.

### యుఎల్‌బిలో పారిశుధ్య వాహనాలు

పట్టణ స్థానిక సంస్థలలో ప్రస్తుతం 2548 పారిశ/ధ్య వాహనాలు ఉండగా, మరో 2254 కొత్త వాహనాల కొనుగోలు చేసారు. పట్టణ స్థానిక సంస్థలలో ప్రభుత్వం పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చి 1007 నర్సరీల ఏర్పాటుతో పాటు 2021-22లో 264 లక్షల మొక్కలు 2022-23లో ఇప్పటి వరకు 248లక్షల మొక్కలు నాటారు. 3456 పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి 33.82లక్షల మొక్కలను అందులో నాటారు. 1208 కిలోమీటర్ల మల్టీలెవల్ అవెన్యూ ప్లాంటేషన్‌ను చేపట్టడమైంది. 10శాతం గ్రీన్ బడ్జెట్ కింద మూడు సంవత్సరాలలో 775 కోట్లు కేటాయించినట్లుతెలిపారు. జిల్లా కేంద్రంలో 20 ఎనిమల్ కేర్ సెంటర్స్, మున్సిపాలిటీలలో 368 ఓపెన్ జిమ్‌లను, 772 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.

## రైలుపట్టాలపై ప్రేమజంట ఆత్మహత్య

### తెగిపడిన ఇద్దరి తలలు

**నారాయణపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** గుర్తుతెలియని ఓ ప్రేమజంట రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలోని చేగుంట రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం జరిగింది. ఈ సంఘటన రైల్వే ట్రాక్ గ్యాంగ్‌మెన్ పోలీసులకు చెప్పగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి యువతి, యువకుడి మృతదేహాలు, తెగిపడిన తలలు గుర్తించి మృతులు ప్రేమజంటగా అనుమానిస్తున్నారు. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం (తాలూకా), కందనాటి గ్రామానికి చెందిన అనిత (16) పార్లపల్లి గ్రామానికి చెందిన మునికుమార్ (25)వీరిద్దరు అప్పర్ ప్రైమరీ హైస్కూల్‌లో 6వ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. బతుకుదెరువు కోసం వీరి కుటుంబసభ్యులు ఇతర ప్రాంతాలకు వలసకూలీలుగా వెళ్తుంటారని అదే క్రమంలో ఇటీవల కృష్ణా మండలంలోని చేగుంట పరిసరాల్లో పత్తి తీయడానికి కూలీలుగా వచ్చి పెద్దలింగప్ప పొలంలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తూ ఉండే వారు. చుట్టుపక్కల ప్రాంతాల రైతులు వీరిని కూలీ పనికి తీసుకెళ్తుంటారని అదే క్రమంలో పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వీరిద్దరి ప్రేమ విషయం తెలిసిన తల్లిదండ్రులు నిరాకరించడంతో దీనితో ప్రేమ ఫలించదని తెలిసి ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారు. అనంతరం కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు

**షాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** అతివేగంగా వెళ్తూ ఓవర్‌టెక్ చేయబోయి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. షాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... హైతాబాద్ నుండి వెల్స్ పన్ కంపెనీవైపు యాక్టివా (టీఎస్07హెచ్9271) వాహనంపై వెళ్తూ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టెక్‌చేసి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. ఈ సంఘ టనలో ఇద్దరు వ్యక్తులు హిమాంశు చతుర్వేది, ఇలంజం చల్లన్ మృతి చెందగా మరొకరు కృష్ణమూర్తికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శంషాబాద్ తరలించారు. ఇద్దరు తమిళనాడుకు చెందిన వ్యకు_లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర సర్కారు ప్రజావ్యతిరేక చర్యలను ఎండగట్టాలి

### ఒబిసి మోర్చా ఐటి, సోషల్ మీడియా సెల్ కన్వీనర్ వెంకటేష్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్కార్ బిసి వర్గాలకు చేస్తున్న అన్యాయాలను సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని బిజెపి ఓబిసి మోర్చా నిర్ణయించింది. పార్టీ కార్యాలయంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర ఐటి, సోషల్ మీడియా సెల్ కన్వీనర్ ప్యారసాని వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్‌రాజ్, మోర్చా జాతీయ ఐటి, సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్, రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ వెంకటరమణలు పాల్గొన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానించారు. గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా పేదలకు నెలకు ప్రతి ఒక్కరికి అదనంగా ఐదు కిలోల బియ్యం అందిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. హైవేలు, రహదారులు నిర్మాణంలో కేంద్రం అందిస్తున్న సాయంపై అవగాహన కల్పించాలన్నారు. కెసిఆర్ సర్కార్ చేస్తున్న అన్యాలని సోషల్ మీడియా ద్వారా చర్చకు తీసుకురావాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సురేష్ కిరణ్, జిల్లాల మోర్చా, ఐటి, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకే ప్రాధాన్యం

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సింగరేణిలో తగ్గుతున్న కార్మికులకు అనుగుణంగా నియామకాలు చేపట్టడం లేదు. మరోపక్క రెగ్యులర్ నియామకాలు కాకుండా కాంట్రాక్టు పద్ధతికే సింగరేణి యాజ మా న్యం మొగ్గు చూపుతోందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. సింగరే ణిలో ఒకప్పుడు 61,800 మంది కార్మికులు పనిచేసేవారు. బొగ్గు ఉత్పత్తి అప్పట్లో తక్కువగా ఉన్నా ఇప్పుడు దాని లక్ష్యం సగానికి పెరిగింది. అయితే కార్మికుల సంఖ్య మాత్రం 42,200 మందికి తగ్గిపోయింది. అదే సమయంలో సింగరేణి సింగరేణిలో 15వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తే ఇప్పుడు వారి సంఖ్య రెట్టింపు చొప్పున 30వేల మందికి పెరిగింది. మెకా నికల్, బ్లాస్టింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, అండర్‌గ్రౌండ్ సపోర్ట్‌మెన్లు, రూఫ్‌బోల్డింగ్, బెల్ట్‌క్లీనింగ్ తదితర 54విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులను వినియోగిస్తోంది.

## తొలగించిన తూర్పుకాపులను బిసి జాబితాలో చేర్చాలి

### వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** బిసి జాబితా నుంచి తొలగించిన తూర్పు కాపులను ప్రభుత్వం బిసి జాబితాలో తక్షణమే చేర్చాలని డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న హేమసుందర్‌రావు తదితరులు

చేసిన తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జల్లు హేమసుందర్‌రావు మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రెండు మాసాలల్లోనే బిసి-డిలో ఉన్న తమ కులాన్ని బిసి జాబితా నుంచి తొలగించడం జరిగిందన్నారు. దీంతో విద్యా, ఉద్యోగ, అనేక రంగాల్లో అవకాశాలను కోల్పోయామన్నారు. ఏకులవృత్తి లేని తాము లేబర్‌ల లాగా పనిచేస్తూ కడుదయనీయమైన దుస్థితిలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షలమంది ఉన్న తమను బిసిడిలో చేర్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం తూర్పుకాపులు బిసిడిగా ఉన్నారన్నారు. కానీ స్వరాష్టంలో గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రభు త్వం స్పందించి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దేవాది హరినాథ్, పాతసారి వెంకటరావు, శ్రీనివాస్, అక్యా సుందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

### ● పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్

**మెదక్ అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మెదక్ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో గిరిజన అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్నిమతాలను గౌరవిస్తూ రాష్ట్ర శ్రేయస్సు ను కోరుకుంటున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏసుప్రభువు ఆశీస్సు లు ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతా లకు ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగా క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ సంద ర్భంగా గిఫ్ట్ ప్యాకెట్లు ఇస్తూ గొప్పగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనూ అభి వృద్ధి చెందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని, దానిపై ఏసుప్రభువు చల్లనిచూపు, నిండుమనసు ఉండాలని కోరారు. కుటుంబసభ్యులతో మెదక్ చర్చిని సంద ర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇంత గొప్ప మహా దేవా లయం మెదక్‌లో ఉండటం అదృష్టమని, పేదవారి కోసం కట్టిన ఈ మహా దేవాలయం ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద చర్చిగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఏసుప్రభువు చూపిన మార్గాలను అనుసరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అలాగే మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలకు చర్చి నిర్వాహకులు, గురువులు దీవెనలు అందించి శాలువాలతో సన్మానించారు. అంతకుముందు చర్చి ప్రాంగణంలో కేక్ కట్ చేశారు.



క్రిస్టమస్ కేక్‌ను కట్ చేసిన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# నూతన పిఆర్‌సి కమిటీని నియమించాలి

**బదలీలు, పదోన్నతులకు అవాంతరాలను తొలగించాలి**

**మెడికల్ బిల్లులను త్వరగా జారీ చేయాలి**

**వజ్రోత్సవ సభల్లో తీర్మానాలు చేసిన ఎస్‌టియు**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పాటు చేసిన పీఆర్‌సీ కాలపరిమితి త్వరలోనే ముగుస్తున్నందున వెంటనే నూతన పీఆర్‌సీ కమిటీని ఏర్పాటు చేయాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ తీర్మానం చేసింది. అలాగే బదలీలు, పదోన్నతులకు ఉన్న అవాంతరాలను తొలగించి వెంటనే షెడ్యూల్‌ను జారీ చేయాలని రెండు రోజులపాటు జరిగిన ఎస్‌టీయూ వజ్రోత్సవ సభల్లో జరిగిన 76వ కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి పర్వత రెడ్డి తెలిపారు. సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్‌టీయూ వజ్రోత్సవ సభలను శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లో నిర్వహించింది. సమావేశాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి సదానందం గౌడ్, పర్వతరెడ్డితోపాటు ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు, రాష్ట్ర నాయకులు బి రవి, ఎల్‌ఎం ప్రసాద్, అవంచ సుధాకర్, కరుణాకర్‌రెడ్డి, పోల్‌రెడ్డి, నరసింహారెడ్డి, దయానంద్, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. సభల్లో చివరి రోజైన ఆదివారం 76వ కౌన్సిల్ సమావేశంను నిర్వహించినట్టు వారు తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో మెడికల్ బిల్లుల మంజూరీలో జాప్యాన్ని నివారించాలని, వేతనేతర బిల్లులను కూడా త్వరగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో అమలుపరుస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని సరళతరం చేయాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు చెప్ప కుండా.. కేవలం బోధనకే పరిమితం చేయాలన్నారు. 317 జీవో అమలుతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, మిగిలిపోయిన 13 జిల్లాలకు స్పౌజ్‌ను అనుమతించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌టీయూ టీఎస్ తరపున హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉద్యమ నాయకుడు భుజంగరావును ఎమ్మెల్సీగా గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైనా ఉందని కౌన్సిల్ తీర్మానం చేస్తూ.. భుజంగరావును ఎమ్మెల్సీగా గెలిపించాలని తీర్మానం చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ చొరవ చూపాలని కౌన్సిల్ విజ్ఞప్తి చేసిందని నాయకులు తెలిపారు.

## అమ్మకానికి రాజీవ్ స్వగృహ టవర్లు


**ఈసారి ఏకంగా టవర్లనే అమ్మకానికి పెట్టిన హెచ్‌ఎండిఎ**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఎ ఇప్పటి వరకు అపార్ట్‌మెంట్‌లను అమ్మకాలకు ఉంది. అయితే ఈ సారి ఏకంగా రాజీవ్ స్వగృహ టవర్లను అమ్మకానికి ఉంచింది. పోచారం, గాజుల రామారంలో అసంపూర్తిగా మిగిలిన రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్‌లను గంపగుత్తగా అమ్మకాలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రజలకు కాకుండా డెవలపర్లు, రియల్టర్లు, నిర్మాణ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించింది. ఆసక్తి ఉన్న వారు జనవరి 30 వేతదిలో దరఖాస్తు చేసుకోవాలని నిర్ణయించింది.

గాజుల రామారంలో చదరపు అడుగును రూ.1350 నుంచి రూ.1650 మద్య ధరను నిర్ణయించగా, పోచారంలో రూ.1650 వరకు ధర నిర్ణయించింది. డోర్లు, కిటికీలు, ప్లంబింగ్, కరెంటు, ఫ్లోర్ నిర్మాణం, ప్లాస్టింగ్, లిఫ్ట్ నిర్మాణం ఇలా పనులు మిగిలిపోయాయి. పోచారంలో నిర్మాణం దాదాపు పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ప్లాట్లను ఆరు నెలలుగా సాధారణ ప్రజలకు హెచ్‌ఎండిఏ విక్రయిస్తుది. ఇంకా మిగిలిన, అసంపూర్తిగా ఉన్న నాలుగు అపార్ట్‌మెంట్ ఇప్పుడు అమ్మనుంది. వీటిలో తొమ్మిది అంతస్తులలో నిర్మించిన ఒక్కో అపార్ట్‌మెంట్‌లో 72 నుంచి 198 వరకు ప్లాట్లున్నాయి. ఈ విక్రయం ద్వారా రూ.237.92 కోట్ల ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

## బిజెపి ఆఫీస్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి జయంతిని గుడ్ గవర్నెన్స్ డేగా కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తుది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి



చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పార్టీ కార్యాలయంలో రక్తదాని శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతరాంచంద్రారెడ్డి, మాజీ ఎంపి వివేక్‌లు పాల్గొన్నారు.


## ఆర్టీసి బస్ జప్తు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయకపోవడంతో ఆర్టీసీ బస్‌ను జప్తు చేశారు. కర్నాటక రాష్ట్రంలోని సింధనూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ సంఘటన జరిగింది. 2016 లో జరిగిన కర్నాటక రోడ్డు రవాణా సంస్థ (కెఎస్‌ఆర్టీసీ)కు చెందిన బస్ ప్రమాదంలో హనమంతప్ప కబ్బేర్ (48) అనే వ్యక్తి మృతి చెందారు. దీనిపై ఆయన భార్య ఆర్టీసీ అధికారులకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనికి సంబంధించి ఈ ఏడాది జూన్ నెల 7వ తేదీన రాయచూరు సీనియర్ కోర్టు న్యాయమూర్తి బాధితురాలికి 10.74 లక్షల రూపాయలను పరిహారంగా ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించింది. అయితే ఇప్పటి వరకూ కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంతో బాధితురాలు తిరిగి కోర్టును ఆశ్రయించింది. దీంతో న్యాయమూర్తి ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచూర్ డివిజన్ పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్సును జప్తు చేయాల్సిం దిగా ఆదేశించారు. దీంతో కోర్టు అధికారులు బాధితురాలితో కలిసి సింధనూరు బస్టాండ్‌లో ఉన్న లింగసుగూరు డిపోకు చెందిన కేఏ 36 ఎన్ 1574 నెంబర్ కలిగిన ఆర్టీసీ బస్‌ను జప్తు చేశారు. బస్టాండ్‌లో ఉన్న బస్సు నుండి ప్రయాణికులను దింపి దాన్ని న్యాయస్థానానికి అప్పగించారు.

## గజ్వేల్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

### హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకావిష్కరణ

**గజ్వేల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** హరిహర పుత్రుడు అయ్యప్ప నామ స్మరణ గజ్వేల్‌లో మార్మో గింది. గురుస్వామి ఉప్పల మెట్టయ్య 35వ మహా పడి పూజ కార్యక్ర మాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో అది వారం ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా అలయ ప్రధాన అర్చకులు చాడనంద బాల శర్మ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గణపతి హావనం, మహా పడిపూజ కార్యక్రమా లను ఘనంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. మహా పడిపూజ కార్యక్రమం సందర్భంగా మాలధారణ స్వాములు అయ్యప్పస్వామి భజనలతో దేవాలయ ప్రాంగణ మంతా హోరెత్తింది. మహా పడిపూజ కార్య క్రమంలో భాగంగా హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకాన్ని కార్యక్రమ సమర్ప కులు రాయరావు విశ్వేశ్వరరావు సమక్షంలో ఉప్పల మెట్టయ్యతో కలిసి అవిష్క రించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్.సి. రాజమౌళితోపాటు అయ్యప్ప మాలధారణ గురుస్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

# బంగ్లాతో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్

## రెండోటెస్ట్‌ను కైవసం చేసుకున్న భారత్




**మీర్పూర్(బంగ్లాదేశ్):** భారత్ బంగ్లాదేశ్‌మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్‌మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్; రవిచంద్రన్ అశ్విన్‌లు చివరివరకూ క్రీజులో నిలిచి భారత్‌ను గెలుపుతీరాలకు చేర్చారు. దీనితో రెండు మ్యాచ్ల టెస్ట్‌సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 145పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్ ఆపసోపాలు పడింది. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై పరుగులు కూడగట్టడం సవాల్‌గా మారింది. మూడోరోజు చివరిసెషన్‌లో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్23 ఓవర్లు బ్యాటింగ్‌చేసి ఆటముగిసేసరికి 45/4తో నిలిచింది. నాలుగోరోజు ఆదిలోనే మూడు వికెట్లుకోల్పోయిభారత్ కష్టాల్లోపడింది. అదేసమయంలో బ్యాటర్లు శ్రేయస్ అయ్యర్29, అశ్విన్ 42 పరుగులతో నిలకడగా ఆడుతూ కీలకభాగస్వామ్యం తెచ్చారు. అయ్యర్ దూకుడుపెంచి షకీబ్‌వేసిన 41వ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు బాదాడు. ప్రస్తుతం 42 ఓవర్లు ముగిసేసరికి భారత్ ఏడు వికెట్లనష్టానికి 111 పరుగులతో ఆడుతోంది.

విజయానికి ఇంకా 34 పరుగులు కావాల్సి ఉంది. మెహిదీవేసిన 47 ఓవర్లలో అద్భుతమైన సిక్స్‌కొట్టిన అశ్విన్ అదే ఊపుతో మరో రెండుఫోర్లు కొట్టిభారత్ లక్ష్యాన్ని పూర్తిచేసాడు. ఒకదశలో బంగ్లా బౌలర్ల ధాటికి బ్యాటర్లు చేతులెత్తేశారు. నాలుగోరోజు తొలిసెషన్‌లోనే స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు నష్టపోయింది. మెహిదీవేసిన 30వ ఓవర్‌మూడో బంతికి నిలకడగా ఆడుతున్న అక్షర్‌పటేల్ 34వద్ద ఔట్ అయ్యాడు. బంగ్లా బౌలర్లలో మెహిదీ ఐదు వికెట్లుతీస్తే షకీబ్ రెండు వికెట్లుతీసాడు. బంతి గింగిరాలు తిరుగుతున్న పిచ్‌పై పరుగులు తీయడం సవాలుగా మారి డిఫెన్స్ ఆడటంలో నిపుణులైన పుజారా శుభమన్ గిల్ స్టంపౌట్ అయిపోయారు. కోహ్లీ 22 బంతులాడి ఒక్కపరుగేచేసి వెనుదిరిగాడు. బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగులుచేయగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 314 పరుగులుచేసి 87 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌట్‌కావడంతో భారత్‌కు 145పరుగుల లక్ష్యంనిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో అటుబౌలింగ్ ఇటు బ్యాటింగ్‌తోరాణించిన స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆల్‌రౌండర్‌ప్రదర్శనచేసారు. దీనితోఏ అశ్విన్‌కు మాన్‌ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది. అత్యధికపరుగులుచేసిన మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా ఛటేశ్వర్‌పుజారా ఎంపికయ్యారు. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి భారత్ మరింతచేరువ అయింది.




## బిష్త్ తిరిగి ఇచ్చేస్తే మెస్సీకి

# మిలియన్ డాలర్లు!

**బ్యూనస్ ఏరీస్:** ఖతార్‌వేదికగా ముగిసిన ఫిఫా వరల్డ్‌కప్‌ను అర్జంటీనా కైవసంచేసుకున్న సంగతి తెలిసిందే. జట్టులో అన్నీ తనై నడిపించిన మెస్సీ ట్రోఫీ గెలడంతోపాటు 17 ఏళ్లకలను సాకారంచేసుకున్నాడు. ఫిఫా వరల్డ్‌కప్‌లో మెస్సీ ఏడుగోల్స్‌చేసి బెస్ట్ ఫుట్‌బాలర్‌గా గోల్డెన్‌బాల్ అవార్డు అందుకున్నాడు. ఇక అవార్డు అందుకునే క్రమంలో అరబ్‌దేశాల్లో ధరించే బిష్త్ నల్లకోటును ధరించాడు. మెస్సీ ధరించిన బిష్త్‌ను ఖతార్‌రాజు షేక్‌తమిమ్ బిన్ హమద్ ఆల్‌థానీ స్వయంగా ధరింపచేసారు. ఆ నల్లకోటుధర పదిలక్షల డాల్లు.

అంత విలువైన కోటును మెస్సీకి ఒమన్‌కు చెందిన అహ్మద్ అల్‌బర్వాని అనే ఎంపి బహూకరించాడు. మెస్సీ ధరించిన బిస్త్ వెనక్కి ఇవ్వాలంటూ అహ్మద్ అల్‌బర్వానీ ట్వీట్‌చేసాడు. బిష్త్ ధరిస్తే శౌర్యానికి తెలివితేటలకు ప్రతీక. అయితే మెస్సీ దానిని తిరిగి స్తే ఆతడికి మిలియన్ డాలర్లు అంటే 8.2 కోట్లు ఆఫర్‌గా ఇస్తానని ట్వీట్‌చేసాడు. బిష్త్ మా అరబిక్‌సాంప్రదాయానికి ప్రతీక అని మెస్సీ సాధించిన గొప్పతనానికి గుర్తుగా బిష్త్‌ను తొడిగామని, మాదేశంలో ఉంటేనే బిష్త్‌కు గౌరవం అని అందుకే మెస్సీ బిష్త్ తిరిగి ఇస్తే పదిలక్షల డాలర్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చాడు.

# శ్రీలంకటూర్‌లో పాండ్యాకే కెప్టెన్సీ!

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌చేజార్చుకున్న భారత్ టెస్ట్‌సిరీస్‌ను మాత్రం క్లీన్‌స్వీప్‌చేసింది. వన్డేలో టీమిండియా సారథి రోహిత్‌శర్మకు గాయం అయి తప్పుకున్న సంగతి తెలిసిందే. టెస్ట్‌సిరీస్‌లోకూడా ఆడలేదు. వచ్చే శ్రీలంక సిరీస్‌కు ఆతడు అనుమానమేనని తెలుస్తోంది.

అలాగే కొత్త సెలక్షన్ కమిటీ వచ్చేవరకూ శ్రీలంకతో తలపడే జట్టును కూడా చేతన్‌శర్మ నేతృత్వంలోని పాత సెలక్షన్‌కమిటీయే ఎంపిక చేస్తుంది. వచ్చే జనవరి మూడునుంచి శ్రీలంకతో సిరీస్‌ప్రారంభం అవుతుంది. స్వదేశంలోజరిగే ఈ సిరీస్‌లో భారత్‌కోసం రెండు బృందాలను చేతన్‌శర్మ టీఎం ఎంపికచేస్తుందని సమాచారం. పరిమిత ఓవర్ల సిరీస్‌లో ముఖ్యంగా టి20 సిరీస్‌లో టీమిండియా పగ్గాలను హార్థిక్‌పాండ్యాకు అప్పగించాలని బిసిసిఐ డిసైడ్ అయిందని అంచనా.

రోహిత్‌శర్మ గాయంనుంచి కోలుకునే పరిస్థితి లేకపోవడం, నెమ్మదైన ఆటతీరుతో ఓపెనర్ కెఎల్‌రాహుల్ పట్ల అంత ఆసక్తి కనిపించకపోవడంతో పొట్టిఫార్మాట్‌కు కూడా రాహుల్ పనికిరాడని బిసిసిఐ భావిస్తోంది. టి20 ప్రపంచకప్ సెమిఫైనల్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో రాహుల్, రోహిత్ ఇద్దరూ నిదానంగా ఆడటం వల్లనే భారత్ భారీ స్కోరుచేయలేకపోయింది. ఈక్రమంలోనే ఈఫార్మాట్‌లో రాహుల్‌కెరీర్ దాదాపు ముగిసినట్లేనని బిసిసిఐ భావించింది.

# డోపింగ్‌టెస్టులో దీపా ఫెయిల్

## రెండేళ్లపాటు తప్పని నిషేధం

**న్యూఢిల్లీ:** భారత జిమ్నాస్టిక్స్ అథ్లెట్ దీపాకర్మాకర్ డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయింది. యాంటి డోపింగ్‌టెస్టులో ఫెయిల్‌కావడంతో రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొంటున్నది. ఇంటర్నేషనల్ జిమ్నాస్టిక్స్ సమాఖ్య జిమ్నాస్టిక్స్ భారత ఫెడరేషన్, నేషనల్ యాంటిడోపింగ్ ఏజెన్సీ నిర్దేశించిన మార్గదర్శకాలు దీపా కర్మాకర్ అనుసరించడంలో విఫలం అయిందని తేలింది. అయితే శాయ్‌కానీ భారత ఫెడరేషన్‌కాని దీపా నిషేధంపై అధికారిక ప్రకటన రాలేదు. జాతీయ అంతర్జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొనే అథ్లెట్లు రిజిస్టర్డ్ టెస్టింగ్‌పూల్ కింద రిజిష్టరుచేసుకోవాలి. ఇలా రిజిస్టరు అయిన ప్రతి అథ్లెట్‌ప్రతి ఏడాది యాంటిడోపింగ్ టెస్టుకోసం నమూనాలు సమర్పించాల్సి ఉంటుంది.

శాంపిల్స్ మర్పించకపోతే వారిపై ఏడాదినుంచి రెండేళ్లవరకూ నిషేధం విధిస్తారు. 2016 రియో ఒలింపిక్స్‌లో నాలుగోస్థానంలో నిలిచిన దీపా కర్మాకర్ తృటిలోపతకం మిస్‌చేసుకుంది. 2014 కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం, 2015 ఏసియన్ ఛాంపియన్‌షిప్స్‌లో దీపా కర్మాకర్ రజతం సాధించింది.

2018 ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ వరల్డ్‌కప్‌లో మెర్సిన్‌లో స్వర్ణం గెలిచిన ఆమె కొట్‌బస్‌లో రజం సాధించింది. 2015లతో అర్జున అవార్డుపొందిన దీపా 2016లో ప్రతిష్టాత్మక మేజర్‌ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుసాధించింది.




### ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్

# పాయింట్లపట్టికలో నంబర్ 2 భారత్

**ఢాకా:** బంగ్లాదేశ్‌తోజరిగిన రెండు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్‌చేయడంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో రెండో స్థానానికి దూసుకువచ్చింది. వచ్చే ఏడాదిజూన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌ను వరుసగా రెండోసారి ఆడేందుకు టీమిండియాకు మరోఛాన్స్ వచ్చింది. బంగ్లాతో టెస్ట్‌సిరీస్‌ద్వారా ఎనిమిది విజయాలు సాధించినభారత్ 58.93 పర్సంటేజి పాయింట్లతోరెండోస్థానంలో ఉంది. 13 విక్టరీలతో ఉన్న ఆస్ట్రేలియా 76.92 పాయింట్లతో తొలిస్థానంలో ఉంది. ఇకమూడోస్థానంలో 54.55 పర్సంటేజి పాయింట్లతో దక్షిణాఫ్రికా ఉంది. డిసెంబరు 26నుంచి ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికామధ్య మొదలవుతున్న బాక్సింగ్‌డే టెస్టులో వచ్చే ఫలితంతో ఇపుడున్న స్థానాలుకూడా మారే అవకాశం ఉంది. తర్వాత శ్రీలంక 53.33, ఇంగ్లండ్ 46.97 పర్సంటేజి పాయింట్లతో ఐదారుస్థానాల్లోనిలిచాయి. న్యూజిలాండ్ 25.93 పర్సంటేజి పాయింట్లతోఎనిమిదోస్థానంలో ఉంది. టీమిండియాతో క్లీన్‌స్వీప్ అయిన బంగ్లాదేశ్ 11.11 పర్సంటేజిపాయింట్లతో చివరిస్థానంలోనిలిచింది.

# ఈక్విటీ బుల్లిష్, బేరీష్‌లపై అవగాహన ముఖ్యం

**ముంబై, డిసెంబరు 25:** చాలా మంది మార్కెట్లు పడిపోతున్న సమయంలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మంచి లాభాలను సంపాదించవచ్చని ప్లాన్ చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో ఫిజికల్ షేర్లను కొనడంతో పాటు స్టాక్ ఆప్షన్ స్ట్రాటజీలను కూడా ఫాలో అవుతుంటారు. వీటిలో పెట్టుబడి తక్కువ అవసరం ఉండడంతో చాలా మంది ప్రస్తుతం వీటిపై ఎక్కువగా మక్కువ చూపుతుంటారు. ఈ రోజుల్లో చాలా మంది స్టాక్ మార్కెట్లలోకి అనుభవం లేని ఇన్వెస్టర్లు తెలుసుకోవాల్సిన విషయం స్టాక్ ధరలు- బుల్లిష్, బేరిష్, న్యూట్రల్‌అనే మూడు మూమెంట్ కలిగి ఉంటాయి. వార్తలతో సంబంధం లేకుండా ఫండమెంటల్స్ లేదా టెక్నికల్ మార్పుల కారణంగా స్టాక్స్ ధరలు బుల్లిష్, బేరిష్ లేదా న్యూట్రల్ ట్రెండ్‌ను అనుకరిస్తాయని తెలుసుకోవాలి. బుల్లిషన్ ట్రెండ్ అంటే మీరు ఒక స్టాక్ లేదా స్టాక్‌ల సెట్ ధరల్లో కదలికలు భారీగా పాజిటివ్‌గా ఉండాలని ఇన్వెస్టర్ ఆశించడం, ఇలాంటి సందర్భంలో ఇన్వెస్టర్లు షేర్లను ఎక్కువగా కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతున్నారని అర్థం. అంటే వారు లాంగ్ పొజిషన్‌లను కలిగి ఉన్నారని అర్థం చేసుకోవాలి. బేరిష్ ట్రెండ్ అనేది మనం పైన మాట్లాడుకున్న దానికి పూర్తిగా వ్యతిరేకంగా పని చేస్తుంది. ఇన్వెస్టర్ బేరిష్ మైండ్ సెట్‌తో ఉన్నట్లయితే, అతను సెల్లర్‌గా ఉన్నట్లు అర్థం. అలాంటి వారు షార్ట్ పొజిషన్‌తో షేర్లను విక్రయించడానికి సిద్ధంగా ఉంటారు. మీరు స్టాక్‌పై బుల్లిష్‌గా ఉన్నట్లయితే కాల్ ఆప్షన్లను కొనుగోలు చేస్తారు. మీరు కాల్‌ని కొనుగోలు చేసినప్పుడు భవిష్యత్తులో నిర్దిష్ట స్ట్రైక్ ధరకు స్టాక్‌ను కొనుగోలు చేసే హక్కు ఉంటుంది. కాంట్రాక్ట్ గడువు ముగిసే సమయానికి మీరు అంగీకరించిన స్ట్రైక్ ధర కంటే రేటు పెరిగితే, అది మరు చెల్లించిన ప్రీమియంను కూడా కవర్ చేస్తే మీరు లాభం పొందుతారు. మీరు పుట్ ఆప్షన్‌ను స్టాక్ స్ట్రైక్ ధర కంటే తక్కువగా ఉండదని మీరు ఊహిస్తూ పనిచేస్తారు. ఇది ప్రీమియానికి బదులుగా చేయబడుతుంది. స్టాక్ ధర స్ట్రైక్ కంటే ఎక్కువగా ఉంటే పుల్ వ్రాసే వ్యక్తి లాభం పొందుతాడు. వీరికి ప్రీమియం లభిస్తుంది.




# రెండు బ్యాంకులు వడ్డీరేట్లు పెంపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి 2022 సంవత్సరంలో మే నుంచి రిజర్వ్ బ్యాంకు రెపో రేటును పెంచుతూ వస్తుంది. ఆర్‌బిఐ ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 5 సార్లు రెపోరేటు పెంచింది. ఈ యేడాది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటు దాదాపు 2.25 శాతం పెరిగింది. చివరిసారిగా డిసెంబరు 7, 2022న రిజర్వ్ బ్యాంకు రెపోరేటును 0.35శాతం పెంచిన విషయం విదితమే. ఆర్‌బిఐ రెపో రేటు పెంచడంతో చాలా బ్యాంకులు రుణాలపై వడ్డీరేట్లు పెంచాయి. ఇప్పటికే ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు వడ్డీరేట్లు పెంచాయి. తాజాగా ఇండస్ ఇండ్ బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచాయి. ఈ రెండు బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్ ఆధారిత రుణ రేటును పెంచాయి. రెండు బ్యాంకుల కొత్త ఎంసిఎల్‌ఆర్ ఎంత పెరిగిందంటే, ఇండస్ ఇండ్ ఎంసిఎల్‌ఆర్‌ని 5 నుంచి 15 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రుణాలు తీసుకున్న వారిపై భారం పడే అవకాశం ఉంది. వడ్డీరేటు పెంపుతో ఇఎంఐ భారం పెరుగుతుంది. బ్యాంకు కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ బ్యాంకు రుణాలపై 8.80 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ బ్యాంకు 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల ఎంసిఎల్‌ఆర్ 10.15శాతానికి పెంచింది. ఆర్‌బిఎల్ బ్యాంకు కూడా వడ్డీ రేట్లు పెంచింది. ఎల్‌సిఎల్‌ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ఆర్‌బిఎల్ బ్యాంకు ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్ 8.70 శాతానికి చేరుకుంది. కాగా ఒక నెల ఎంసిఎల్‌ఆర్ 8.80 శాతానికి, 3 నెలల ఎంసిఎల్‌ఆర్ 9.10శాతానికి, 6 నెలల ఎంసిఎల్‌ఆర్ 9.50శాతానికి ఒక సంవత్సరం ఎంసిఎల్‌ఆర్ 9.90 శాతానికి తగ్గించింది.




# మిడ్ క్యాప్ స్టాక్స్‌ల్లో రిటర్నులు ఎక్కువే!

**ముంబై, డిసెంబరు 25:** 2022 సంవత్సరంలో స్టాక్ మార్కెట్ చాలా ఒడుదుడుకులు ఎదుర్కొంది. 2021లో 24 శాతం ర్యాలీ చేసిన తర్వాత, నిఫ్టీ 50 ఈ సంవత్సరం ఫ్లాట్‌గా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈ సంవత్సరం నష్టాల్లో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, కఠినతరమైన ద్రవ్య పరిస్థితులు, యుఎస్, ఐరోపాలో మాంద్యం భయం ఈక్విటీలను కుంగదీశాయి. అయినప్పటికీ, నిఫ్టీ దాని మునుపటి ఆల్-టైమ్ గరిష్ట స్థాయిని అధిగమించింది. మరోవైపు నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2021లో 33,243 గరిష్టస్థాయికి చేరి ఇంకా ఎనిమిది శాతానికి పైగా దూరంలో ఉంది. 2022 చాలా స్టాక్‌లు పడిపోయినప్పటికీ, మిడ్‌క్యాప్‌లు ఇప్పటికీ ఖరీదైనవిగా ఉన్నాయి. నిఫ్టీ 50, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100వాటి 10 సంవత్సరాల సగటు కంటే కొంచెం ఎక్కువగా వాల్యుయేషన్స్‌తో ట్రేడవుతుండగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 దాని దీర్ఘకాలిక సగటు కంటే 30శాతం ప్రీమియంతో ఉంది. 2023 ద్వితీయార్థంలో నిజమైన మిడ్ క్యాప్ మ్యాజిక్ ప్రారంభమవుతుందని షా అభిప్రాయపడ్డారు. అప్పటికీ అన్ని అధిక ధర జాబితా లిక్విడేట్ చేయబడి ఉంటుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది, కేంద్ర బ్యాంకులు వృద్ధిని ప్రోత్సహించ దానికి వడ్డీరేట్లను తగ్గించడం ప్రారంభిస్తాయి అని ఆయన చెప్పారు. గత 20 సంవత్సరాల డేటా ప్రకారం నిఫ్టీ మిడ్‌క్యాప్ నిఫ్టీ 50 కంటే మూడింట రెండు వంతుల సగటు అవుట్ పెర్ఫార్మెన్స్ 8శాతంగా ఉంది. గత 10 యేళ్లలో చూస్తే మిడ్‌క్యాప్ ఇండెక్స్ నిఫ్టీ 50 కంటే 25-30శాతం కంటే ఎక్కువగా ఉంది. మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఆదాయ వృద్ధి, 15శాతం వద్ద, ఈ సంవత్సరం నిఫ్టీ కంటే 7శాతానికి మించిపోయిందని గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ తెలిపింది. లార్జ్‌క్యాప్‌ల మాదిరిగానే, మిడ్‌క్యాప్‌లలో కూడా బ్యాంకులు హాట్ ఫేవరెట్‌గా ఉన్నాయి.




# వాణిజ్యం

## జనవరిలో బ్యాంకు హాలీడేస్..




**ముంబై, డిసెంబరు 25:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకు సెలవు దినాల జాబితాను విడుదల చేస్తుంది. ఈ క్రమంలో జనవరి నెలలో బ్యాంకులకు ఎన్ని రోజులు సెలవులో తెలుసుకుందా. జనవరి 1 న్యూ ఇయర్, ఆదివారం కనుక అన్ని చోట్ల సెలవే. జనవరి 2, మిజోరామ్‌లో బ్యాంకులకు సెలవు. జనవరి 3 ఇంఫాల్‌లో బ్యాంకులు క్లోజ్. జనవరి 5 గురు గోబింద్ సింగ్ జయంతి కారణంగా హర్యానా, రాజస్థాన్‌లో సెలవులు. జనవరి 8 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 14, మకర సంక్రాంతి, రెండవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 15 కనుమ, ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 22 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కారణంగా త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో బ్యాంకులు పనిచేయవు. జనవరి 25 రాష్ట్ర దినోత్సవం కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు క్లోజ్, జనవరి 26 గణతంత్ర దినోత్సవం కారణంగా అన్ని రాష్ట్రాలకు సెలవు. జనవరి 28 నాల్గోవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 29 ఆదివారం అన్ని చోట్ల సెలవే.

# బైజూస్ సేవలు నిలిపివేత !

**ముంబై, డిసెంబరు 25:** తక్కువ-ఆదాయ కుటుంబాలకు చెల్లించడం కష్టంగా భావించేవారికి ట్యూషన్‌లను విక్రయించడాన్ని నిలిపివేస్తామని బైజూస్ తెలిపింది. నెలవారీ ఆదాయం రూ.25వేల కంటే తక్కువ ఉన్న కుటుంబాలకు దాని కోర్సులను విక్రయించడాన్ని లేదా రుణాలను అందించడాన్ని నిరోధించడానికి, వ్యవస్థాపక భాగస్వామి ప్రవీణ్ ప్రకాష్ కంపెనీ స్థోమత తనిఖీలు చేయడం ప్రారంభిస్తుందని ప్రకటించారు. తల్లిదండ్రులను ప్రలోభపెట్టడానికి కంపెనీ అనైతిక వ్యాపార కార్యకలాపాలకు పాల్పడిందని బైజు కార్యాలయం, కస్టమర్ సేవా విధానాలపై పలు ఆరోపణలు రావడంతో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) సమన్లు జారీచేసింది. వినియోగదారులుకోర్సులను కొనుగోలుచేయడంలో మోసపోయామనిఆరోపించారు. విక్రయ పద్ధతుల కోసం భారతీయ ఎడ్‌టెక్ కంపెనీకి ఈ రకమైన నోటీసు పంపడం ఇదే మొదటిగా భావిస్తున్నారు. కంపెనీ దూకుడు విధానాల వల్ల పిల్లలు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి కొంత ఉపశమనం పొందారని ఎన్‌సిపిసిఆర్ చైర్‌పర్సన్ తెలిపారు.

# ముడి చమురు ధరలు పైపైకి

**ముంబై, డిసెంబరు 25:** భారతదేశంలో ద్రవ్యోల్బణం ఇప్పటికే అధిక స్థాయిలో కొనసాగుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కొత్త ఆందోళన తెరపైకి వస్తోంది. క్రూడాయిల్ ధరలు పెరిగిపోతున్నాయి. గత వారం రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధరలో 5డాలర్ల వరకు వ్యత్యాసం ఉంది. అంతర్జాతీయ ముడి చమురు ధరలో 2 శాతం పెరుగుదల కనిపించింది. రష్యా నుంచి ఎగుమతి అవుతున్న ముడి చమురు తగ్గడం వల్ల ఈ బూమ్ కనిపించింది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.4డాలర్లు పెరిగి 82.38 డాలర్లకు చేరుకుంది. నవంబరుతో పోలిస్తే డిసెంబర్‌లో రష్యా బాల్టిక్ చమురు ఎగుమతులు 20శాతం పడిపోయాయి. యూరోపియన్ యూనియన్, జి7 దేశాల తాజా ఆంక్షల తర్వాత రష్యా నుంచి వస్తున్న ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. మరోవైపు డిసెంబరు 5న రష్యా ముడిచమురు ధరలపై ధర పరిమితి విధించడం జరిగింది. ఇది దాని ఎగుమతులను కూడా ప్రభావితం చేసింది. ధర పరిమితికి ప్రతి స్పందనగా, రష్యా 2023 ప్రారంభంలో ముడి చమురు ఉత్పత్తిని 5 నుంచి 7శాతం తగ్గించవచ్చు. అదే సమయంలో చైనాలో పెరుగుతున్న కరోనా వ్యాప్తి దాని డిమాండ్‌ను తగ్గిస్తుంది. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధర మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే మాంద్యం వచ్చే అవకాశం ఉన్నందున పెట్రోల్, డీజిల్ వాడకంలో తగ్గుదల ఉండవచ్చు. గత వారం రోజులుగా పెరుగుతున్న క్రూడాయిల్ ధరల ట్రెండ్‌ను పరిశీలిస్తే, అందులో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. డిసెంబరు 19 వారంలో మొదటి రోజు, డబ్ల్యూటిఐ ముడి చమురు ధర బ్యారెల్‌కు 75.89 డాలర్లుగా ఉంది. డిసెంబరు 23న బ్యారెల్‌కు 80 డాలర్ల స్థాయిని దాటింది. అంటే దాని ధరలో 7.23శాతం మార్పు వచ్చింది. అదే సమయంలో దాని ధరలో దాదాపు 5 డాలర్ల వ్యత్యాసం కనిపించింది. మే 21 నుంచి భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps